ఆగస్టు '76 రు. 3/-



వివాహ బంధాలు
నవల
డి. కామేశ్వరి

"నవరసాల శ్రీశ్రీ"

# మీరు యింతవరకూ ఎదురుచూస్తున్న స్నేహబాల మొదటి సంచికలో...

(ఆగస్టు 1)

| | విజ్ఞానం/వినోదం | లోకజ్ఞానం | మనసులు మమతలు | క్రీడలు | కళ | హాస్యం | సాహసకృత్యాలు | భాష | పరిశ్రమ | సంస్కారం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 మిడి మిడి జ్ఞానం | ✓ | | | | | | | | | |
| 3 మీకు తెలిసిన తెలుగు | | | | | | | | ✓ | | |
| 5 వింత స్వభావాలు | ✓ | | | | | | | | | |
| 11 క్రీడా లోకనం | | | | | | | | | | |
| బ్లోచర్స్ బోర్డ్ | | ✓ | | ✓ | | | | | | |
| 12 గుండు | | | | | | ✓ | | | | |
| 14 ప్రసిద్ధవక్తులతో స్నేహబాల | | | | | | | | | | |
| నాటకబాబుతో పదేళ్ళ అబ్బాయి ఇంటర్వ్యూ | ✓ | ✓ | | | | | | | | |
| 18 ఏం చదవాలి ? | ✓ | | ✓ | | ✓ | | | | | ✓ |
| 24 పికాసో చిన్నారి లోకం | | ✓ | | | | | ✓ | | ✓ | |
| 26 సీరియల్ | ✓ | | | | ✓ | | | | | |
| 32 గేయం | | | ✓ | | ✓ | | | | | |
| 33 నజీరుద్దీన్ | | | | | | ✓ | | | | ✓ |
| 34 జాతక కథ | ✓ | | | | ✓ | ✓ | | | | ✓ |
| 39 హాస్యవల్లరి | | | | | | ✓ | | | | |
| 40 ప్రజ్ఞ | ✓ | ✓ | ✓ | | | | ✓ | | | |
| 43 మీరూ ప్రయత్నించండి | ✓ | ✓ | ✓ | | | | | | | |
| 44 కారు కథ | | ✓ | ✓ | | | | | | | |
| 48 మీరు మళ్ళీ రాయాల్సిన కథ | | | | | | | ✓ | | | ✓ |
| 49 వదలని జాడ్యం | ✓ | | | | | ✓ | | | | |
| 51 బొమ్మలు గియ్యడం ఎలా ? | | | | | | | | | ✓ | |

మొదటి సంచిక జూలై 25కు మార్కెట్టులో వుంటుంది. ఒక్కమారు తిరగేయండి

3, DORAISWAMI GRAMANI St, VADAPALANI, MADRAS-600026.

Editor: NAYUNI KRISHNAMURTHY, M.A. (Litt.)

Ram

ఆగస్టు 1976

సంపుటి 14
సంచిక 7

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు
**కీ.శే. వి. వి. రాఘవయ్య**

మేనేజింగ్ ఎడిటర్
**శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య**

సహకార సంపాదకుడు వేమూరి సత్యనారాయణ

# విషయసూచిక




పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్‌వారి 'రామరాజ్యంలో రక్తపాశం'లో కృష్ణ, విజయనిర్మల.

జ్యోతి, 40/1 మూసాసేట్ స్ట్రీట్, టి నగర్, మద్రాసు-600017.



కె.విశ్వనాథ్
దర్శకత్వంలో
నిర్మాత
నాచు శేషగిరిరావు
హేరంబ చిత్ర మందిర్
మాంగల్యానికి మరోముడి
శ్రీశివిజన్స్
EKAY


REGD:169505
ESTD:1948
త్రివేణి
వక్కపొడి
గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
త్రివేణి వక్కపొడి
TRIVE
PARI
NUT
త్రివేణి వక్కపొడి
మచిలీపట్నం
PHONE:270
TRIVENI NUT POWDER MFG.CO.
CIRCLEPET,
MACHILIPATNAM (A.P)
Mg. PARTNER: DESU VENKATA SUBBA RAO

# సాహసంతో దేశం తిరిగి ముందడుగు

# 1975-76

# వృత్తి పనివారికి, కార్మికులకు సహాయం

* పేరుకున్న చేనేత వస్త్రాల నిల్వల వినియోగానికి రు. 47.2 మిలియన్లు కేటాయించారు.
* చేనేత పరిశ్రమని పునరుజ్జీవింపజేసి, అభివృద్ధి పరిచేందుకు 13 సాంద్ర అభివృద్ధి పథకాలు, 20 ఎగుమతి ప్రోత్సాహక కేంద్రాలు రూపొందుతున్నాయి.
* సామాన్య ప్రజల వస్త్రం నాణ్యత, సరఫరా మెరుగుపడ్డాయి. జూలై 1975 తరువాత చిల్లర దుకాణాలు 46,469కు పెరిగాయి. వీటిలో 80 శాతం గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి.
* అత్యవసర వస్తువులు దేశమంతటా రోడ్డుద్వారా సులభంగా రవాణా అయ్యేటందుకు 1,181 పైగా జాతీయ పర్మిట్లు జారీ అయ్యాయి.
* పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులు పాల్గొనేటందుకు వీలుగా, 47 కేంద్ర పబ్లిక్ రంగ సంస్థలతో సహా 617కి పైగా పరిశ్రమలలో షాప్ కౌన్సిల్స్, సంయుక్త సమితులు ఏర్పడ్డాయి.

DAVP 76/92

## క్రీస్తు [illegible]

పదునారవ శతాబ్దములో ఒక సైనికుని నేరముల నిమిత్తము, క్రావర్ వెల్ అతనికి మరణశిక్ష విధించాడు. సంధ్యా సమయములో గంట మ్రోగగానే ఆ సైనికుని తుపాకితో కాల్చి చంపవలెనని ఆజ్ఞాపించాడు. ఆ రాత్రి ప్రాణాంతకమైన గంట మ్రోగనేలేదు. ఆ సైనికుని పెళ్ళాడబోతున్న బాలిక ఆ గంట వ్రేలాడదీసిన గోపురముపైనెక్కి ఆ గంట మ్రోగకుండ గట్టిగా దాని నాలికను, తన చేతులతో పట్టుకొంది. క్రావర్‌వెల్ ఆ అమ్మాయి చేసిన పనిని గూర్చి విచారణ చేయుటకు పిలువనంపగా ఆమె వెక్కి, వెక్కి ఏడుస్తూ తన చేతులను అతనికి చూపింది. క్రావర్‌వెల్ కరిగిపోయాడు. నీవు ఇంతగా సమర్పణ చేసియున్నావు కాబట్టి, నీ ప్రియునికి నేను విధించిన మరణ శిక్షను రద్దుచేసి యున్నానని ఆ బాలికతో ఆయన పలికాడు. మనలో ప్రతి ఒకరము దేవునికి విరుద్ధముగా తిరుగుబాటు చేసి, మరణ శిక్షకు లోనైన వారలమే. అయితే మరణశిక్ష విధింపబడిన ప్రియునికోసము ఆ బాలిక తాను కలుగజేసుకొని తన చేతులను నలుగగొట్టుకొని తనకు కాబోయే భర్తను రక్షించినట్లు యేసుక్రీస్తు మన కోసం మధ్యవర్తిత్వం, వహించి మనలను రక్షించాడు మనము జీవించు నిమిత్తము. యేసుక్రీస్తు మన కొఱకు మృతినొందియున్నాడు. దీనిని మీరు విశ్వసిస్తున్నారా!

—చదలవాడ చంద్రమతీదేవి



# ఉత్తరాలు

'నేరం నాదికాదు ఆకలిది' పైన శిఖర్ గారి కార్టూన్లు అద్భుతంగా ఉన్నాయి.

—ఏ. కృష్ణమూర్తి, నర్సంపేట్.

మీ పత్రికలో మినీ కథలు చాలా షార్పు'గా ఉంటున్నాయి. ఈనెల 'యజమాని' అన్వేషిగారి కథ మరీ బాగుంది. ట్టారెడ్డి కలంలో బలం పుంజుకొన్న కృష్ణప్రియ' నవల మమ్మల్ని మధురానుభూతుల్లో తేలించింది.

—నూగూరు విద్యాసాగర్, ధర్మపురి.

సర్వాంగ సుందరంగా రూపొందించిన ర్వమంగళాదేవి కథనం కుమారి శ్యామలారాణిగారి కలంనుండి పవిత్రంగా స్రవంతిలా పారుతూ గౌరి జీవితంలో అనేక సుడిగుండాలు సృష్టిస్తూ మువక పాఠకజనాన్ని నెల కొకసారి వ్విళ్ళూరిస్తూంది.

—కె హరయోగానంద ప్రసాద్,
విజయవాడ.

నవలానుబంధంలో ప్రచురించిన ార్యకుమారిగారి కృష్ణప్రియ (నవల) చదివి ఆనందపరవశుల మయ్యాము

సీరియల్స్ మూడూ ఉత్సాహజనకంగా సాగుతున్నాయి.

—వేదుల జగన్నాథస్వామి, జగదల్‌పూర్

ఈనెల 'జ్యోతి'లో మీరు ప్రచురించిన 'మినీకథ'లలో "యజమాని" చాలాచాలా బాగుంది.

—ఎ. కృష్ణారావు, పార్వతీపురం.

ఈనెల మినీ కథల్లో 'యజమాని' నాకెంతో నచ్చింది, ఇట్ ఈజ్ సింప్లీ మార్వలెస్! 'కృష్ణప్రియ' నవలలో 'ఆనంద్'ను చంపి, రచయిత్రి నవలను దెబ్బతీశారనిపించింది. లేకుంటే కృష్ణప్రియ పాత్ర ఇంకా బావుండేది. నవలల ముఖచిత్రాలు, గెటప్ బావున్నాయి. వచ్చే నెల నుండి శ్రీశ్రీ రచనలు అందిస్తున్నందుకు థాంక్స్!!

—పి. పార్థసారథిరెడ్డి, పేరేచెర్ల.

సీరియల్స్ 'జైమంగళా', "మిష్టర్ సంపత్, ఎం ఏ"లు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటున్నాయి

మినీ కథలు ప్రచురించుటలో మీకు మీరే సాటి. కథలు విషయం వర్ణించుట పరిపాటి కాదు.

సినిమా శీర్షిక విషయంలో మరింత శ్రద్ధచూపి, ఎక్కువ వార్తలను అందించేలా ప్రయత్నించండి.

—వరిగొండ రామకృష్ణ (శ్రీప్రియ),
విశాఖపట్నం-3.

చాలా నెలల తర్వాత జ్యోతి చక్కటి గెటప్‌లో చూశాం. కథలు అన్నింటికన్నా "సెక్షన్ జి" కథ బాగుంది

సామెతల కథలు, మినీ కథలు,

సినిమా, కార్టూన్స్ బాగున్నాయి గాని "జై మంగళా" సీరియల్ ముందు నడిచి నంత సాఫీగా నడవడంలేదు.

—జె. కృష్ణారావు, గుంటూరు.

"మన రచయిత్రులు" అనే పేరుతో ఆంధ్ర రచయిత్రుల సమగ్ర సమాచార కోశాన్ని సంకలనంచేసి 1977 జనవరిలో ప్రచురించ దలిచాను. ఉత్తర ప్రత్యుత్త రాల నిమిత్తం సోదర రచయిత్రులు వారి వారి ప్రస్తుత చిరునామాలు నాకు అంద చేయ ప్రార్థన.

—కె. రామలక్ష్మి, 1, శివప్రకాశ ముదలి వీధి, మద్రాసు-17.

జూలై జ్యోతిలో ప్రచురించిన కథలు ఒకదానికన్న మరొకటి మిన్నగాఉన్నాయి. ముఖ్యంగా "సెక్షన్‌జీ" "హెచ్చరిక" "చుట్టం దేవుళ్ళు" మాకు చాలచాల నచ్చి నవి.

—కందిగట్ల ప్రభాకర్, సావిత్రి, జనగామ.

నేను ఎన్నో "మినీకథ"లను చది వేను. వాటిలో ఈ నెల (జూలై) "జ్యోతి"లో మీరందించిన మినీ కథ "యజమాని" ఎంతగానో నాకు నచ్చింది. "మినీకథ" అంటే ఇలా ఉండాలి.

—యం. కృష్ణవేణి, విజయవాడ.

ఎన్ని రోజుల్నించో నేను కార్టూ నిస్ట్ "జయదేవ్"గారి ఫోటోను చూడా లనుకొనే నా మనసులోని కోరికను తీర్చి నందులకు మీకు నా కృతజ్ఞతలను తెలియ జేయుచున్నాను.

ఎన్. సాయికృష్ణప్రసాద్, హైదరాబాదు-34.

జూలై "జ్యోతి" చక్కని నవలతో కమ్మని కథలతోను వెలువడి మః ల్నెంతో ఆనందపరచింది. సత్యం శి సుందరం 'సీరియల్ కథ ఎంతో బా టున్నది. మినీ కథలు బాగుంటున్నాయి

—ఎస్. శేషగిరి భీమవ

జూలై నెల ముఖ చిత్రం బాగు 'సత్యం, శివం, సుందరం' పాత్ర సజీవాలులా చిత్రిస్తున్నారు ఆరికెప కౌసల్యాదేవి. కథ చిన్నదైనా నేరము శిక్ష పత్రికకే హైలెట్.

—గోపి-చంద్-శేఖ విజయవాడ

జూలై 'జ్యోతి'లో కథలు చెప్ప దగ్గవిగాలేవు. రావి—ఎన్—అవధాని శ్రీరాముడి మూర్ఛ అనే మినీ కథ ప పుస్తకంలో చదివాను. చిట్టారెడ్డి సూ కుమారి 'కృష్ణప్రియ'లో శైలి అవా కంగా ఉంది.

—ఆకెళ్ళ నరసింహాశ విజయనగర

## మినీకథల పోటీ

'సాహితీ కల్పన' సంస్థ మినీక పోటీ నిర్వహిస్తుంది రచనలు చేరవల ఆఖరు తేదీ ఆగష్టు 1. రు. 20 రు.100, రు.50 బహుమతులేగాక మ అయిదు ప్రత్యేక బహుమతులుంటాం కథలు పంపడానికి. ఇతర వివరా చిరునామా: కార్యదర్శి, సాహితీకల్ప పున్నమ్మతోట, విజయవాడ-520010.

## ాపావళి ప్రత్యేక సంచిక

## 976

ంగు పాఠకులు దీపావళి పండుగ దగ్గర పడుతున్న కొద్దీ -
పండుగ సందడితోపాటు జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక
మూ ఎదురు చూస్తారు.

కులకు 'వెరీ వెరీ స్పెషల్'గా అందించబడే దీపావళి
్యేక సంచిక—ఈ సంవత్సరమూ పండుగ రోజుకు ఒక
ం ముందుగానే వస్తుంది.

యితలకు :

ావళి ప్రత్యేక సంచికలో ప్రచురణార్థం పంపే మీ రచన
ం, కవరుపై 'దీపావళి ప్రత్యేక సంచికకు' అని రాసి పంప
ంచున్నాము. ప్రత్యేక సంచికలో ప్రచురణకు పంపే రచ
ం ఆగస్టు 31 లోపు మాకు చేరేలా పంపాలి.

రకులకు .

్తి దీపావళి ప్రత్యేక సంచికలో మీరు కోరే మార్పులేవైనా
ంటే — తప్పక రాయండి. పాఠకుల సలహాలకు ప్రత్యేకపు
ంవనిచ్చి గౌరవంతో స్వీకరిస్తాము.

—ఎడిటర్, జ్యోతి.

దేశ ప్రతినిధిగా ఒక తెలుగాయన ఉన్నాడు ఆయన ఢిల్లీతో నిమిషాలమీద సంప్రతించి హైదరాబాదులో ఇది జరిపించడానికి సమితి సభ్యులంతా అంగీకరించాలని విజ్ఞప్తి చేశాడు. లంచివిరామం కారణంగా తీర్మానంమీద ఓటింగు జరగలేదు. లాబీ వర్గాలలో ఇండియాకు అనుకూలంగాగట్టి ప్రచారమే జరిగింది. ఈ గౌరవం భారత దేశానికి దక్కడం ఇష్టంలేని కొన్ని రాజ్యాలకు ఆఫ్రికామీదఎక్కడలేని అభిమానమూ పుట్టుకొచ్చింది. ఆఖరికి, "అంగోలాలో స్వాగతం" అనే తీర్మానం నెగ్గింది.

అంగోలాలో పెద్దపెట్టున ప్రయత్నాలు జరిగిపోతున్న సమయానికి మాస్కోలోని వైజ్ఞానిక బృందం, ప్రస్తుతం భూలో కాన్ని ఇంకా అంటిపెట్టుకుని ఉన్న కలుషిత వాతావరణంలో, రోదసీ మండలంలో సజీవుడుగా ఉన్న లెనిన్‌ను భూమి మీద ఎక్కడ దించినా ఆయన జీవించడం కష్టమేమో అన్న సందేహాన్ని వెలిబుచ్చింది. దీన్ని ఆసరాగా తీసుకుని మన దైవభక్తులు మళ్ళీ విజృంభించారు. ప్రపంచాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకునే ఉద్దేశంతో రష్యన్లొక బూటకపు నాటకం ఆడుతున్నారే తప్ప, చచ్చిపోయిన మనిషేమిటి? మళ్ళీ బతకడమేమిటి? అనే తమ పాత పాటని మరోసారి లంకించుకున్నారు. అయితే, మన దేశంలోని ప్రధాన నగరాలలో పలుకుబడి గల సంస్థలుగా రూపొందిన పెక్కు నాస్తిక కేంద్రాలు ఈ దైవభక్తుల ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాయి. హేతువాదానికీ శాస్త్ర విజ్ఞానానికీ బద్ధ విరోధులైన ఈ మురాల వాళ్ళు తమకు దొరికిన ప్రతి చిన్న విషయాన్నీ వుపయోగించుకొని ప్రజలలో గందరగోళాన్ని సృష్టించడం ఇవాళేమీ కొత్త కాదని స్పష్టం చేశారు.

భారతీయ కాలమానం ప్రకారం జనవరి 5 వ తారీఖున 21 గంటల 35 నిమిషాలకు ప్రపంచ ప్రజలందరూ రోదసీ పరిశోధనాగారంలో పచార్లు చేస్తున్న లెనిన్‌ను టెలివిజన్‌లో చూశారు. ఇది సోవియట్ వైజ్ఞానికులు సాధించిన ఘన విజయంగా ప్రపంచ పత్రికలన్నీ ప్రస్తుతించాయి. కాని లెనిన్‌కు ఇంకా మాట్లాడే శక్తి రాలేదనీ, ఆయన కంఠంలోని శబ్దం పుట్టించే తంత్రులు సరిగా పని చెయ్యలేదనీ తెలుసుకున్న అభివృద్ధి నిరోధకులందరూ తమకే గొప్ప విజయం సిద్ధించినట్లుగా లోలోపలనే సంతోషించారు. మర్నాడు ప్రపంచ ప్రజలందరినీ ఉద్దేశించి అయిదు నిమిషాలు లెనిన్ చెయ్యడాని కుద్దిష్టమైన ప్రసంగం నిరవధికంగా వాయిదా పడిపోయినందుకు అపరిమితానందం, పైకి మాత్రం కాదు-పొందారు.

ఎన్నో శరీర భాగాలను మార్పిడిచేసే శస్త్రవైద్యం అప్పటికే చాలా అభివృద్ధి చెందినప్పటికీ లెనిన్ సొంత గొంతుతో మాట్లాడితేనే బాగుంటుందనే ఉద్దేశంతో సోవియట్ జీవశాస్త్రజ్ఞులు వేరే తంత్రులను ఉపయోగించకూడదని నిర్ధరించారు.

అంతరిక్షంలో పునర్జీవం పొందిన వ్యక్తి భూలోకంలో సజీవుడుగా ఉండడాని కనుకూలమైన వాతావరణం పరిస్థితులు ఇక్కడ పరిపక్వం కాలేదన్న సోవియట్ శాస్త్రజ్ఞుల అభిప్రాయం సరియైనదే

అని ప్రపంచంలోని ప్రముఖ వైజ్ఞానికు లందరూ అంగీకరించారు.

ఇది ఒక్క అంగోలా ప్రజలకేకాక యావత్ప్రపంచ ప్రజలకీ ఆశాభంగం కలిగించింది.

ఒక్క దైవభక్తులు మాత్రం చచ్చిన వాళ్ళు మళ్ళీ బతకడానికి వీలులేని విధంగా భూలోకంలో నానావిధాల కల్మషాన్ని సృష్టించిన భగవంతుని చాకచక్యానికి పరమాహ్లాదభరితులయారు.

అంతరిక్ష వైద్యశాలలోని పరికరాలు క్రమ క్రమంగా తమ శక్తిని కోలుపోతున్నాయి. లెనిన్‌ను అక్కడ ఉండనివ్వడం ప్రమాదకరమనే నిర్ణయానికి వచ్చారు సోవియట్ శాస్త్రజ్ఞులు. భూలోకంలో అయితే కనీసం ఆ మహానాయకుని శరీరాన్నయినా ద్రావకాలలో పదిలపరచవచ్చు. ముమ్ముందు వాతావరణ శాస్త్రం అభివృద్ధి చెందుతున్నకొద్దీ తమ ప్రయత్నాలను మళ్ళీ ప్రారంభించవచ్చు.

క్రెమ్లిన్‌లోని లెనిన్ సమాధి పునరుద్ధరించబడిందని జనవరి 8 వ తేదీని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఆ సాయంత్రం ఇవాన్ పూలదండతో లెనిన్ మాసోలియం ముందు క్యూలో నిలుచున్నాడు. [కల్పితం] ★

# ఎంతెంతదూరం
# చాలాచాలాదూరం

ఎంతెంత దూరం....చాలా చాలా దూరం. తప్పు....యిప్పుడు మన లక్ష్యాన్నీ చాలా దగ్గరకు వస్తున్నాయి. దూరాన్ని చూసి అమ్మో అని గుండె బాదుకునే రోజులు పోయాయి. దూరాన్ని కాలంతో నిక్కచ్చిగా కొలిచి లక్ష్యాలను సాధించుకొనే రోజులు వచ్చాయి.

వ్యాపారం చెయ్యాలన్నా, వ్యవహారాలు చక్కబెట్టుకోవాలన్నా సృజనాత్మక శక్తి, ఉత్పత్తి పెరిగితే చాలదు.

రవాణా, వార్తా సౌకర్యాలు అడుగడుగునా అవసరమౌతాయి. ఈ రంగానికి ప్రస్తుత సంవత్సరంలో రూ. 19.98 కోట్లు కేటాయించారు. గత యేడాది కేటాయించిన మొత్తంకంటే యిది సుమారు రెట్టింపు.

అల్లాగే రోడ్డు - రవాణా సంస్థను మరింత పటిష్టం చేసేందుకు యీ యేడాది రూ. 12.21 కోట్లు ఖర్చు చేస్తున్నారు. క్రిందటేడుకన్నా యీసంస్థకు రూ. 5.56 కోట్లు అధికంగా కేటాయించారు.

కేవలం అంకెల్లో ఖర్చు మొత్తాలను అధికం చేయడంతో సరిపెట్టకుండా మారుమూల ప్రాంతాలకుకూడా రవాణా సౌకర్యాలను విస్తరిస్తున్నారు.

రోడ్ల నిర్మాణం "మెరుగుదల" కోసం కేటాయించిన రూ. 4 కోట్ల నుండి 50 లక్షలు ఏ రహదారి సౌలభ్యానికి నోచుకోని గిరిజన ప్రాంతాలకు ప్రత్యేకించారు.

అదే విధంగా మత్స్య పారిశ్రామికుల వాడలను కలిపే రోడ్లు వేయడానికి రూ. 15 లక్షలు ప్రత్యేకించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రవాణా సౌకర్యాల అభివృద్ధికి శాయశక్తులా ప్రయత్నిస్తూంది.

---

సమాచార పౌరసంబంధశాఖ హైదరాబాదు

సీరియల్

# సప్తస్వర సంగమం



## ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి

# 11

"ఇవి ప్యాక్ చేయమన్నారా?"

సమాధానం చెప్పబోతూన్న సుందరి వులికిపడింది తన భుజంపై బలమైన చేయి పడి, చెవిలో సైరన్‌లా ఎవరిదో కంఠం విన్పించడంతో

"హల్లో సుందరీ, మీ అమ్మ ఎన్ని వేలిచ్చి పంపిందేమిటీ అన్ని చీరల కొంటున్నావ్?"

పళ్ళన్నీ బయట పెట్టి యికిలిస్తూ,నాలుగు వీధులు విన్పించేట్టుగా అరుస్తూ, తాను ఎందర్ని ఆకర్షించుతూన్నదో లెఖపెడ్తూన్నట్లుగా అన్ని వేపులకూ చూపులు విసుర్తూన్న ఆ ఆకారాన్ని వెగటుగా భయంగా చూచాడు సత్యమూర్తి

---

జరిగిన కథ

శివరావు సౌమ్యుడు. పై మెరుగులకు కాక వ్యక్తిత్వాలకు విలువనిచ్చే వ్యక్తి ఆయన భార్య మీనాక్షి అందుకు పూర్తిగా వ్యతిరేకం వారికున్న ఇద్దరాడ పిల్లలలో పెద్దది ఉమ గుణాలకు తల్లి పోలిక తండ్రి గుణాలకు వారసురాలు సుందరి ఆర్థిక చిక్కులలో ఉన్న గాయక కళాకారుడు సత్యమూర్తికి సాయం చేద్దామనుకున్న సుందరిని కసిరి కొట్టింది మీనాక్షి మీనాక్షి అభ్యంతరం పెట్టినా సత్యమూర్తికి తన పర్సనల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చాడు శివరావు సత్యమూర్తి తల్లికి ఆపరేషన్ కోసం పెద్ద మొత్తం సాయం చేశాడు శివరావు సత్యమూర్తికి చక్కని బంగళా, ఫోనూ ఏర్పాటు చేశాడు మీనాక్షికి ఇదేమీ నచ్చడం లేదు శివరావుతో కలసి సత్యమూర్తి ఇంటికి వెళ్ళినప్పుడు, సత్యమూర్తి తల్లి చూపిన ఆదరభావమూ, ఆ తల్లీ కొడుకుల మధ్యగల అనుబంధమూ చూసి ముచ్చటపడింది సుందరి సుందరి ఒంటరిగా స్కూటరుపై వెళుతుండగా అల్లరి చేయబోయిన రౌడీలను దండించి ఆమెను కాపాడుతాడు సత్యమూర్తి సత్యమూర్తి వైపు మరింత ఆకర్షితురాలవుతుంది సుందరి

---

చేతులులేని జాకెట్టు, జాకెట్టుకూ చీరకూ మధ్య కన్పించే రెండు బెత్తెలు వీపు, భుజంమీద నిలువనని మారాం చేస్తున్న పమిట, ముఖంపై ముడుతలతో సహా కొట్ట వచ్చినట్టు కన్పించుతూన్న రంగులు, అన్నిటినీ మించి అసహ్యంగా కన్పిస్తూన్న ఏదో క్రొత్తరకం హెయిర్ స్టైల్ చేతిలోని వానిటీ బాగ్‌ను అటూ యిటూ విలాసంగా త్రిప్పుతూన్నప్పుడల్లా అసహ్యంగా దర్శనమిస్తూన్న బాహుమూలలు —— ఇదీ ఆ అరవై ఏళ్ళ దగ్గరబడుతూన్న నారీమణి వేషం

'ఎందుకిలా ఆడతనాన్నే అవహేళన చేస్తూ బ్రతుకుతారు కొందరు స్త్రీలు?'

ఆలోచించుతూన్న సత్యమూర్తి ఆ స్త్రీ కంఠం మళలా మ్రోగడంతో అదరిపడి చూచాడు

"అన్నట్టు ఈ అబ్బాయెవరూ?" నఖశిఖ పర్యంతం చూచింది సత్యమూర్తిని

సుందరి సమాధానం చెప్పేలోగానే "స్మార్ట్‌బోయ్, నీ స్నేహితుడా? గుడ్‌లక్!" అని మఱలా పళ్ళు బయట పెట్టింది

ఈ అభినందన ఎందుకో, ఆశీర్వాదం ఎందులకో ఏమీ అర్థం కాలేదు సత్యమూర్తికి

వేషభాషాదులతో యించుమించు ఈ స్త్రీ వలెనే వుండే మీనాక్షి గుర్తుకు రావడమే కాదు, అతడి మెదడును తినివేస్తోంది

"అన్నట్లు సాయంత్రం పార్టీ వున్నదిగా? కలుసుకుంటానులే పార్టీలో వెళ్ళి రానా మరి?" సుందరి భుజంమీద మరో చరుపువేసి నిష్క్రమించబోతూ తన దెస చూడ్డంతో, సత్యమూర్తి రెండడుగులు వెనక్కు వేశాడు ఆ సత్కారం తనకూ జరగగలదనే భయంతో

"ఓ కే యంగ్ మాన్!" సత్యమూర్తిని ఉద్దేశించి కళ్ళు తమాషాగా చికిలిస్తూ బయటకు నడిచింది గాలి వానలాగా, అందరూ తనను చూస్తున్నారో లేదో నని మరో సారి చుట్టూ చూస్తూ

"యంగ్ మాన్ అట ఓల్డ్ డెవిల్!" కసిగా తిట్టుకుంటూన్న సుందరిని ఆశ్చర్యంగా చూచాడు సత్యమూర్తి

'అంతకు మించి హొయలు ఒలికించే తల్లికి పుత్రికే గదా సుందరి! ఆమెకూ ఈ ధోరణి హేయకరంగానే వున్నదా'

"ఆవిడ కైలాసం అని ఒక చిత్ర నిర్మాత భార్య, మా అమ్మగారికి చాలా కావలసి నావిడే కానీ నా కెందుకో చేయెత్తి నమస్కరించను కూడా బుద్ధి పుట్టదు ఆమెను చూస్తే" సత్యమూర్తికి వివరించింది సుందరి

అతడు విని వూరుకున్నాడు

చీరలు కొనడం యింకా ముగియలేదు సుందరికి రోజూ కట్టుకొనే చీరలు చూపమన్నది దుకాణదారుని

అవి కూడా ఒక డజను తీసింది

తీరా ప్యాక్ చేస్తూండగా ఆమెకు బాగ్‌లో డబ్బు సంగతి గుర్తు వచ్చింది

'ఛ, ఇంత ఆర్భాటంగా అన్నీ సెలెక్ట్ చేసుకుని ప్యాక్ కూడా చేయించాక ఇప్పుడు మానడం ఎలా? అయితే అరువు తీసుకోవాలి ఛి, అరువు పట్టుకెళ్ళడానికి తానెవరు? అటువంటి పని ఎప్పుడూ చేయలేదే?'

"ఒకసారి నేను యింటికి ఫోన్ చేసుకోవాలి" మానేజర్‌తో అన్నది

"ఎందుకండీ అమ్మగారి పర్మిషన్‌కోసమా?" వర్తకులు ఆవులించితే పేగులు లెక్కపెడతారు

"మీకు నచ్చినవి అన్నీ తీసుకు వెళ్ళండి, అమ్మగారు ఏమైనా నచ్చలేదంటే



రిటర్న్ చేసేద్దురుగానీ, బిల్లు అమ్మగారు వచ్చినప్పుడు తీసుకుంటాను లెండి  తమరు కావలసినవన్నీ తీసుకువెళ్ళండి" ఏకధాటిగా చెప్పేశాడు

సుందరికి ప్రాణం కుదుటపడింది

సత్యమూర్తి ప్రాణం ఇంకా సంకటస్థితినుండి తేరుకోలేదు

ఇంటికి కూడా తనతో రమ్మని సుందరి అనకుండా ముందే జాగ్రత్తపడ్డాడు

"ఈ పాకెట్స్ స్కూటర్ వెనుక సీటుకు కట్టించండి" అన్నాడు మేనేజర్‌ను

వెంటనే ఓ కుర్రవాడిని పిలిచి ఆ పనిని అమలు జరిపించాడు షాపు మేనేజర్

"నేను ఇంటికి వెళ్ళి మా అమ్మగారికి పనివున్నదని చెప్పివస్తాను  లేకుంటే ఖంగారుపడ్తారు  మీరు ఇంటికి వెళ్ళిపోండి  ఆ దారిన వెళ్ళకండి  మరో దారిన వెళ్ళండి"

"అలాగే ఒంటిగంటా-రెండు అయ్యేసరికల్లా వచ్చేయాలి  లేకుంటే అమ్మగారికి కోపం వస్తుంది" అతడికొక హెచ్చరిక విసరి వెళ్ళిపోయింది సుందరి

ఈనాడు తల్లికి యిష్టంలేని పనులు చాలా చేశాననే భయమూ, దడాకంటె సత్యమూర్తితో ఇంతసేపు గడపగలిగాననీ అతడి గుణవిశేషాదులు కొన్ని గ్రహించగలిగాననీ తృప్తీ, సంతోషమూ ఆమె మనసును నింపివేశాయి

## 12

అతిథులు ఒక్కొక్కరే వస్తున్నారు  ఆహ్వాన వచనాలు పలుకుతున్నారు మీనాక్షీ శివరావులు

అత్యాధునిక దుస్తులలో, అతినూతనమైన హెయిర్ స్టైల్‌తో, చెవులకు వజ్రాల లోలకులతో, మెడలో వజ్రాలూ, కెంపులూ ముత్యాలూ వున్న లాకెట్‌తో మెరసిపోతూ, తెలిసున్నవారిని "హల్లో" అనీ "హాయ్" అనీ అతి స్టయిల్‌గా ముక్తసరిగా పలుకరిస్తూ విద్యుల్లతవలె తిరుగుతూన్న ఉమపైనుండి అతిథులలో అసంఖ్యాకులు—ముఖ్యంగా యువకులు కన్ను త్రిప్పుకోలేకుండా వుండటం గమనించిన మీనాక్షి గర్వంగా అతిశయంగా తనలో తాను చిరునవ్వులు చిందించుకొన సాగింది 'నా కూతురు మరి' అన్నట్లుగా.

అప్పుడు ఆమెకు సుందరి గురించిన ఆరా అజా ఉత్పన్నమైనాయి

'ఈ హడావుడిలో వుండి నేను మరిచేపోయాను సుందరి డ్రెస్సింగూ, మేకప్ లా వున్నవో చూడనేలేదు ' అనుకుంటూ సుందరిని పిలువమని ఉమకు పుర్మా ఇంచింది

అతిధులంతా వచ్చేశారు

ఒకరిద్దరు మీ రెండో అమ్మాయి ఏదని అడిగారు కూడా

మీనాక్షికి కాలుకదిపే తీరికలేదు

"సుందరి ఇంకా రాదేం? ఏమిటింత ఆలస్యం?" అసహనంగా అడుగుతూన్న ఆమె "వచ్చేశాను మమ్మీ" అంటూన్న సుందరి మాటలు విని అటు తిరిగింది

మేడమెట్ల మొదట నిలబడిన సుందరి మెట్లు దిగడానికి చాపిన పాదం భయంతో బిగుసుకుపోయినట్లుగా ఆగిపోయింది. అగ్నిసంకాశమైన మీనాక్షి నేత్రాలను చూచి

ఊపిరి తీసుకోవడం కూడా విస్మరించి నిలబడిన సుందరి బొమ్మలాగా కన్పట్టు తూన్నది చూపరులకు

లేత గోధుమరంగు పట్టుచీర కెంపు వర్ణపు జరీ అంచుతో అక్కడక్కడా జరీ చుక్కలతో వున్నది ధరించి వున్నది సుందరి

ఎప్పుడూ బంధింపబడకుండా విచ్చలవిడిగా వదలివేయబడే శిరోజాలు నేడు జడ అల్లబడ్డాయి అంతేకాదు— ఆ కేశాలంకరణకు మల్లెలమాల నిండు దనాన్ని కల్పించింది


వజ్రాల కంఠాభరణం, గుండ్రని వదన సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తూన్న కర్ణాభరణాలు, కాటుక రేఖలు తీర్చిదిద్దబడిన విశాల నేత్రాలు, సింధూర వర్ణపు తిలకం గుండ్రంగా దిద్దబడిన ఫాలభాగం, ముత్యాలూ, రత్నాలూ పొదగబడిన కంకణాలతో నిండుగా కన్పిస్తూన్న హస్తద్వయం క్షీరసాగర తనయవలె వొప్పారుతూన్న ఆ మూర్తిని కొలది క్షణాలు కన్నార్పకుండా చూచిన వారిలో ప్రధముడు సత్యమూర్తి. మరొకరు శివరావు

ఆ ఇంట ఈ తరపు స్త్రీ లెవరూ అటువంటి వేషంలో ఈనాటివరకూ కన్పట్ట లేదు

ఇంటి యజమాని శివరావుకే క్రొత్తగా వున్నది సంతోషంగానూ వున్నదని అతడి ప్రసన్నవదనమూ, దరహాసమే చెబుతున్నాయి

మీనాక్షికి తేళ్ళూ, జెర్రులూ శరీరమంతా ప్రాకుతున్నట్లే వున్నది

"ఏమిటే ఆ అమ్మవారి వేషం?" అని కూతుర్ని కసరడానికి వీలులేదు. అదంతా సభ్య సమాజపు ప్రముఖ ధనవంతుల సమావేశమాయె! తన ఆగ్రహాన్ని కనులలో కప్పిపుచ్చలేకున్నా అతి ప్రయత్నంమీద నోటిని మాత్రం మౌనంగా వుంచ గలిగింది మీనాక్షి



"రామ్మా అలా నిలబడిపోయావేం?" శివరావు కుమార్తెను అంటూ "చా; బిడియంలెండి చదువుకుంటూన్న దన్నమాటేకాని!" అన్నాడు ప్రక్కనున్న వారితో

తండ్రి ప్రసన్న వచనాలతో, బిగిసిపోయిన సుందరి మామూలుగా అయి ఆమెలో ప్రాణం చేరుకున్నది

ప్రథమంగా చీర కట్టుకున్న క్రొత్తా బిడియాలతో, వేరొకవంక మనసు, భయంతో సుందరి మెల్లగా ఒక్కొక్క మెట్టే దిగి వస్తూంటే, పట్టుచీర కుచ్చెళ్ళు పాదాలపై హుందాగా కదులుతూంటే దివి నుండి భువికి దిగివస్తూన్న అచ్చర కన్యయ అన్పించింది సత్యమూర్తికి

"ఎంత చక్కనిది సుందరి' ఎంత లలిత లలితంగా వున్నాయి ఆ కదలికలు' అనుకున్నాడు

"దామ్మా, లక్ష్మీదేవిలాగున్నావ్ తల్లీ" శివరావు స్నేహితుడైన వృద్ధుడెవరో సుందరిని మెచ్చుకుంటూంటే మీనాక్షికి పుండుపై కారం జల్లినట్లే అనుభవమైంది

సుందరీ ఉమల ఈడు యువతులేకాదు, ఆ పార్టీలో జేరిన వృద్ధ నారీమణులు గానీ, నడి వయసువారునీ ఎవరూ అంత సులక్షణమైన వేషంలోలేరు చీరలు ధరించిన వారు కొంతమంది వున్నప్పటికీ వారి శరీరాలమీద ఆ ఉడుపులు సహజత్వాన్ని కోల్పోయి వికృతంగా కానవస్తున్నాయి కారణం ఈనాడు చీర కట్టులో వచ్చిన విలక్షణతే

బుజం దిగని పమిటలతో ఎక్కడి కక్కడ బిగదీసి కట్టి లుంగీ రూపం తేవడంలో తామేదో క్రొత్త ఫ్యాషన్‌లో వున్నామనుకొంటూ విర్రవీగుతూన్న అక్కడి వనితలలో ఒక్కరు కూడా వాలు జడా పూవులూ ధరించినవారు లేరు సుందరి వలె

అతి సాధారణమైన సుందరి వస్త్రాధారణా, శిరోజాలంకరణాదులు అధిక సంఖ్యాకులైన పురుషులకు కనువిందుగా కన్పడి మనసులో మెచ్చుకోలుతో కూడిన గౌరవం ఏర్పడగా, అక్కడున్న స్త్రీ జాతికంతకీ కోప కారణమైంది

"వ్వాట్ మిసెస్ మీనాక్షిదేవీ? షీ యీజ్ యువర్ సెకెండ్ డాటర్!" అని

ర్యమూ అసహ్యతా మిళాయించిన చూపులతో వెటకార స్వరంతో అడిగింది ఒక లి లాయర్ మూడవ భార్య. ఆమె బర్మాదేశస్థుల వేషంలో వున్నది

"అరె! అక్కా చెల్లెళ్ళిద్దరికీ ఎంత తేడా? ఉమా ఈజెస్ట్వార్ట్‌గాళ్" యువతిలా ంచాలనే తాపత్రయంతో అలంకరించుకున్న ఒక ప్రౌఢ వ్యాఖ్యానించింది

మీనాక్షి తనకు సుందరివల్ల ఏదో అవమానం జరిగినట్లే చూచింది

"హల్లో మిసెస్ 'వరావ్' ఎక్స్‌క్యూజ్ మీ అయామ్ టూ వేట్" అని దర్నీ ఆకర్షించేంత బిగ్గరగా అరుస్తూ, ఏదో కొంపలంటుకుపోతూన్నంత హడావుడి ఠర్శిస్తూ పరుగెత్తినట్టే నడిచివస్తూన్న స్థూలకాయురాలిని చూచి అటు సత్యమూర్తీ ం సుందరీ కూడ అదరిపడి ముఖముఖాలు చూచుకున్నారు

"హల్లో మిసెస్ కైలాసం' పరమానందంతో పలుకరించి ఆదరించింది నాక్షి "మీ గురించే అనుకుంటున్నాను యింకా రాలేదేమా అని?"

స్లీవ్‌లెస్ బ్లౌజుపై పమిట తొలిగిన వైనం కూడ గమనించకుండా, రెండు కులూ ఎత్తి ఓసారి తలా క్రొత్తరకం సిగా సవరించుకుని తర్వాత చీరకుచ్చెళ్ళ స్నవున్న పిన్ను సరిగావున్నదో లేదో చూచుకుని, ముడుతల ముఖాన్ని అతి నాజూ గా ఖరీదైన చేరుమాలుతో అద్దుకుంటూ సోది ప్రారంభించింది శ్రీమతి కైలాసం ఎదీ—మార్నింగ్ షాపింగ్‌కు వెళ్ళాను, సరే, మధ్యాహ్నం ఓ గంట రెస్టు కూడా రకలేదు ఏమంటావా—అమెరికాలో వున్న మా అబ్బాయి స్నేహితుడు ఈ దేశం చ్చాడట అబ్బాయి యేమేమో పంపించాడు సామాన్లు అవన్నీ యివ్వటాని ిచ్చాడు ఏదో కబుర్లతో గడిచిపోయి యీ టైము అయింది స్నేహితుడిని చూచినా, ామెరికాలో వున్నవాడిదే చూచినంత సంతోషమైందనుకో ఈ దేశం రావాలనిలేదూ —అక్కడే వుండాలనుందీ—అంటున్నాడట"


ఇప్పటికి మాటలు ఆపి ఊపిరి పీల్చుకుని తన మాటలు అందరూ వింటున్నారో ేదో నన్నట్లు ఓసారి చుట్టూ చూచిన మిసెస్ కైలాసం సుందరిమీద చూపులు నిలిపి వేసింది, ప్రపంచంలోని ఏడు అద్భుతాలకూ తోడుగా ఎనిమిదో వింత ఏదో అక్కడ కళ్ళెదుట ప్రత్యక్షమైనట్లుగా

అతిగా ఎర్రరంగు పూయబడిన పెదవులు వికృతంగా తెరచుకు వుండిపోయాయి కొంతసేపు,

ఎవరితోనో మాట్లాడే మిషతో అటనుండి పారిపోబోతూన్న సుందరిని మిసెస్ కైలాసం పలుకరింపు పట్టి నిలవేసింది

"ఓ! సుందరీ!" తమాషాగా ఎగరేసింది కనుబొమలు, అప్పుడే బేరర్ తెచ్చిన హాట్ డ్రింక్ ఒకటి అందుకుంటూ

"అయితే, చీరలు నీకే కొనుక్కున్నావా? మీ అమ్మకోసమేమో ననుకున్నాను" అన్నది పళ్ళన్నీ బయటపెట్టి అంతలోనే మీనాక్షి దెస తిరిగాయి మరలా ఆమె





నాజూకు చెమ్కీ పనివున్న బోర్డర్‌లేని దేవతావస్త్రం వంటిదొకటి కట్టుకొ వున్నది మీనాక్షి సహజ సౌందర్యవతి అయిన మీనాక్షి తన అలంకరణపట్ల ఎన్నడ అజాగ్రత్త చూపదు

మిసెస్ కైలాసంవంటి స్థూలకాయురాండ్ర కిది అసూయగా వున్నా పైపై మాత్రం మెచ్చుకోలునే ప్రదర్శిస్తారు

మీనాక్షిని నఖశిఖ పర్యంతం చూస్తూ "వెరీ వెరీ బ్యూటిఫుల్, నిజంగా, అందం దేవతల అందం మీనాక్షి, ఏం అమృతం త్రాగావో కానీ—మీ అమ్మాయ నీకు అమ్మలా వున్నది " అన్నది

తన సౌందర్య శ్లాఘత ఆనందమే కలిగించినప్పటికీ, సుందరిని గురించిన ఎత్తి పొడుపు మీనాక్షికి బాధ కలిగించి సుందరిపై కోపాన్ని యినుమడింపజేసింది

"అబ్బే ఈ వయస్సుకే పిల్లల్నిలా అమ్మమ్మల్లా తయారు చేయకూడదు ి ట్వెంటీ ఫైవ్—థర్టీవరకూ చీరలు అనవసరం మనవి మోడర్న్ ఫామిలీస " వ్యాఖ్యా నించుతూన్న మిసెస్ కైలాసం కనులు అతి ఆనందంగా మెరిశాయి—ఆ విశాలమైన హాలులో ఒక కోణంలో డ్రింక్స్ సరఫరా సరిగా జరిగే అజమాయిషీ చేస్తూన్న సత్య మూర్తిని చూచి

ఇంత వలకూ ఈ సైరన్ కూతలు వింటూ గుండె గుబగుబ లాడుతూన్న సత్యమూర్తి ఈసారి ఆమె నేరుగా తన వెనగానే విలాసంగా నడచి రావడం చూచి దడదడ లాడిపోయాడు

ఖాళీ గ్లాసు వదలి మరో నిండు గ్లాసు తీసుకుంటూ "నాకు సోడా కొంచం తక్కువ కలుపు అబ్బాయి " అన్నది సత్యమూర్తిని ఉద్దేశించి

"అలాగేనండి " తనను తిని వేసేట్లు చూస్తూన్న ఆ చూపులను తట్టుకోలేనట్లుగా తల వాల్చుకున్నాడు సత్యమూర్తి

"ఎవరబ్బాయివి?" మాటలలోకి దించుతూ ఆమె వచ్చి తనకు అతి సామీప్యంలో నిలబడేసరికి సత్యమూర్తి సిగ్గుతో చితికిపోయాడు

వెంట్రుక వాసి ఎడమకూడా లేనట్లున్నది యిద్దరికీ

“నీ పెర్సనాలిటీ సువ్వూ—సినిమా హీరోలాగే వున్నావే! ఫారిన్ ఏమైనా వా దేశీ చదువేనా?”

బలవంతంగా తలెత్తి చూచిన సత్యమూర్తికి ఆమె చూపులలోని లాలస యాన్నీ, అసహ్యాన్నీ కలిగించింది

వయోవృద్ధులౌతూన్న కొలదీ కొందరు స్త్రీలు యువకులను వేటాడే వింత తలూ ప్రవర్తనలూ కలిగివుంటారని ఎక్కడో చదివాడు

మిసెస్ కైలాసం పులుముకొన్న విదేశీ సెంటు వాసనలు అతడి నాసికా ాలను బ్రద్దలు చేస్తూన్నట్లే భయపడ్డాడు

అంతలో దైవం రక్షించినట్లుగా అతడిని ఎందుకో శివరావు పిలవడంతో సంకట పరిస్థితినుండీ ప్రశ్నా పరంపరనుండీ తప్పించుకొన గలిగాడు

ఇటు మిసెస్ కైలాసాన్నీ, అటు మిసెస్ వెంకటేష్‌నూ ఆమె కుమారుడు ార్‌నూ అతి మర్యాదలతో ముంచెత్తుతూ హైరాన పడిపోతూన్నది మీనాక్షి

మధ్యమధ్య శివరావును హెచ్చరిస్తోంది “వాళ్ళతో ఏమైనా మాట్లాడండీ” ంటూ

“అలాగే” ముక్తసరిగా అంగీకరించాడు శివరావు తనలో తాను భార్య మాయకత్వానికి నవ్వుకుంటూ ‘ఒకరికి అమెరికా వెళ్ళబోతూన్న కొడుకున్నాడు రొకరికి అమెరికాలో వున్న కొడుకు వున్నాడు ఫలితంగా వాళ్ళు దేవతల్లా ప్పిస్తూన్నారు మీనాక్షికి! వారిముందు తన అహంభావుకతనూ, ఆధిక్యాన్నీ ప్రయత్న ర్వకంగా విస్మరిస్తూన్నది వాళ్ళ కాళ్ళు ఒత్తటానికి కూడా తయారౌతూన్నది!”


మిసెస్ కైలాసం ఏం కావాలో అడుగుతూన్న మీనాక్షిని ఎదురుప్రశ్న వేసింది మె “బై ది బై మిసెస్ రావ్! ఆ అబ్బాయెవరూ?” సత్యమూర్తిని చూపి డిగింది

మీనాక్షికి విసుగన్పించినా, అడిగిన వ్యక్తి సాక్షాత్తూ మిసెస్ కైలాసం గనుక వ్వుముఖంతోనే సమాధానం యిచ్చింది “ఎవరో చాలా బీదవాడు, అడుక్కుం ూంటే చూడలేక మా వారు చేరదీశారు”

“ఐసీ!” మిసెస్ కైలాసం ముఖం ఆముదం త్రాగిన చందమైంది “బీదవాడా? పూర్ బోయ్!” అన్నది అతి నీచమైన స్వరంతో, అంతలో ఏదో గుర్తుకొచ్చినట్లు ముఖంపెట్టి ‘‘మరి మీ సుందరితో కలసి తిరుగుతున్నాడు ఏమిటి కథా?” అన్నది ఆరాగా కళ్ళు త్రిప్పుతూ

“ఏమిటీ?” మీనాక్షి రుద్రకాళిలా కన్పట్టింది

స్వరం స్థాయి తగ్గించి అతి రహస్యంగా చెప్పింది మిసెస్ కైలాసం “స్కూటర్‌మీద ఒకళ్ళ నొకళ్ళు కౌగలించు కూర్చుని ఏం హాయిగా తిరుగుతున్నారనీ



చాలా రోజులుగా చూస్తున్నా నీతో చెప్పలేదనుకో, ఇవ్వాళ వాడే చీరలు యెం కొంటున్నాడు సుందరికి బట్టలషాపులో చూచాను."

"హా, మిసెస్ రావ్, ఆ రూపం అదీ చూచి ఎవరో బాగా వున్నవాడేమో అనుకున్నానుగానీ ఇలా నీ కళ్ళు కప్పి తిరుగుతున్నారని నాకేం తెల్సు? ఏ ఫారిరిటర్న్ పుత్రుడో, ఏ బిజినెస్ మాగ్నెట్ కొడుకో వుండాలికానీ సుందరికి బొత్తి, బీదవాడు బాయ్‌ఫ్రండ్ ఏమిటీ? మన స్టేటస్‌కే ఇన్సల్ట్!"

తన కెప్పుడూ గౌరవంగా నమస్కారాలవీ చెప్పదని సుందరిపై గొం. వరకూగల కక్షను ఈ విధంగా తీర్చుకున్నది మిసెస్ కైలాసం

మీనాక్షిలో ఆటంబాబులు ఉత్పన్నమౌతున్నాయి

ఒక్కసారి సుందరి దెస చూచింది

సుందరి ఏకాంతంగా ఒక్కతావున కూర్చుని దూరానవున్న సత్యమూర్తి దె. చూస్తూన్నది

సత్యమూర్తి కూడ తదేకంగా కాకపోయినా, అప్పుడప్పుడూ సుందరి దెస చూస్తున్నాడు

పళ్ళు నూరుకొన్నది మీనాక్షి

"ఉమ ఏదీ?" అప్రయత్నంగా వెదికాయి ఆ తల్లి కనులు

అందరికీ కొంచం దూరంగా ఒక కార్నర్‌లో నిలబడి ఉమా కుమార్‌లు ప్రపంచాన్ని మరచి మాట్లాడుకుంటున్నారు నవ్వుతూ, త్రుళ్ళుతూ

ఆమె గర్వంగా తలపోసింది "ఉమవన్నీ నా పోలికలు, ఛీప్ టేస్ట్స లేవు"

"అమ్మగారూ!" గుమాస్తా పిలుపు విని మీనాక్షి విసుగ్గా చూచింది "ఈ రోజు డాన్సు ప్రోగ్రాంకు అనుకున్నట్టుగా రాలేననీ, ఏదో డాన్సు రిహార్సల్‌లో కాలు బెణికిం దనీ కబురంపిందండి మిస్ "

"వ్వాట్ నాన్సెన్స్!" బిగ్గరగా తన ఆగ్రహాన్ని వ్యక్తీకరించింది మీనాక్షి "పేరైన డాన్సర్లయితేనే ఇలాంటి వెర్రి వేషాలేస్తారని దీన్ని పిలుస్తే దీనికి కళ్ళునెత్తికెక్కాయా? ఏం, ఏమైనా ఒకటి రెండు సినిమా ఛాన్సులుగానీ వచ్చాయా యేమిటి?"

"తెలియదండి "

"కాలు బెణికిందా, కుంటిసాకు గాకుంటే? వేలుమీద గోరు మొలవలేదూ?"

ఆ దూకుడు అలవాటైన గుమాస్తా కిమ్మనకుండా వింటూ నిలబడ్డాడు

"ఇప్పుడు గెస్ట్స్ అందరికీ నేనేం సమాధానం చెప్పుకోవాలి? ఆఫ్టరాల్ దో ఒకటి రెండు సినిమాల్లో చిన్న డాన్సులు చేసిన యిది నన్ను యిన్సల్ట్ ఘడమా? ఎలాగైనాసరే రావాలని చెప్పండి వెళ్ళి."

శివరావు వచ్చాడటు ఒక్కో సందర్భంలో మీనాక్షి ధాటికి ఎలా ఆనకట్ట యాలో అతడికి తెలుసు

"ఆఫ్టరాల్ —చిన్నతరహా నాట్యగత్తె అని నీవే అంటూ మరలా మరలా కబు ంపడందేనికి? లీవ్ హర్ "

"మరి ఇప్పుడెలాగ!"

"అతిధులు ఎన్నడూ మర్చిపోనటువంటి గొప్ప గానాన్ని విన్పించుదాం రేనా?"

"ఎలాగ?"

"నేను యేర్పాటు చేస్తాగా?" అంటూనే చకచకా సత్యమూర్తి వున్నతావుకు శ్ళి నిలబడ్డాడు

"లేడిస్ అండ్ జెంట్స్! ఇప్పుడు మీ అందరికీ తన మధురగానాన్ని విన్పింప తూన్న ఈ యువకుని పేరు శ్రీ సత్యమూర్తి!" అన్నాడు సత్యమూర్తి భుజంమీద యి వేస్తూ

అనుకోని ఈ ఆకస్మిక ప్రకటన సుందరికి ఆనందపరవశం కల్గించింది

మీనాక్షిని కోప వివశను చేసింది

సత్యమూర్తిని స్థాణువునుగా నిలబెట్టింది

"సార్ " ఏదో అభ్యంతరం వెలిబుచ్చబోయిన అతడి మాటను శివరావు ంన్పించుకోలేదు

"నో అబ్జెక్షన్ మిస్టర్ సత్యం కమాన్ ప్రొసీడ్!" ప్రేమపూర్వకమైన ఆ జ్ఞను సత్యమూర్తి సంతోషంగా స్వీకరించి అమలుపరిచాడు


నాల్గు నిముషాలు!

నాల్గు నిముషాలు సాగిన ఆ గానం అచ్చటి వారందరి కనులూ ఆ గాయకుని పైననే నిలిచేట్లు చేసింది

కరతాళ ధ్వనులతో, "ఓహో!" "శభాష్!" వంటి "వండర్ ఫుల్" వంటి పదా లతో ఆ హాలు అంతా మార్మోగింది

సుందరి ఆరాధనా భావంతో చూచింది సత్యమూర్తిని

కుమార్ అప్రసన్నవదనం చూచి ముఖం చిట్లించింది ఉమ



మీనాక్షి స్థితి 'మింగలేకా' 'కక్కలేకా' అన్నట్లున్నది

'ప్రోగ్రాం' ప్రకారం వినోద కార్యక్రమం ఏదో ఒకటి సమర్పించిన మం
అయితే దక్కింది

'కానీ కానీ నేను యింతగా యిన్నివేలు ఖర్చుపెట్టి పార్టీ యిస్తే మధ
ఈ అనామకుడికి యింత ప్రాముఖ్యం ఏమిటి?'

ఇదే మీనాక్షి బాధ

'ఛీ! ఈరోజు అన్నీ నాకు యిష్టంలేని పనులే జరుగుతున్నాయి' చిర
లాడింది

అందరూ నిష్క్రమించేవరకూ ఎలాగో తనను తాను నిగ్రహించుకున్న ఆ
సందడి తగ్గగానే ఒక్కసారి ఆటంబాంబులా ప్రేలింది

"సుందరీ!..."

తన గదివైపు నడుస్తూన్న సుందరి గుండె కొట్టుకుంటూన్నా లోలోన త
ధైర్యం చెప్పుకోసాగింది

"ఇలా రావేం? విన్పించలేదా?"

ఇల్లంతా దద్దరిల్లజేసిన ఈ గర్జన లాన్‌లో వున్న శివరావు చెవిని కూ
సోకింది

'నేటి ముద్దాయి సుందరి అన్నమాట కారణం ఏమిటో?' అనుకుంటూ లో
నడిచాడు శివరావు

"ఏమైంది మీనా?" అనడుగుతూన్న అతడిని శివంగిలా చూచింది మీనాక్షి

"ఏం, ముద్దుల కుమార్తెకు మద్దత్తుగా వచ్చేశారా?"

"అసలు సంగతేమిటి?" ఒణికిపోతూ పులి ముందు మేకలా నిలబడి
సుందరిని జాలిగా చూస్తూ, భార్యను అడిగాడు

"ఏమిటా?" హుంకరించింది "ఈ పిల్లశత్రువెవరో నా కడుపున పుట్టినట్లుం
చూడగా చూడగా," రొప్పుతోంది

శివరావు అలాగే చూడసాగాడు ఆమె యింకా చెప్పే వృత్తాంతంకోసం

"ఆ పెద్దమ్మవారి వేషం చూశారా?" విసురుగా రెక్కపట్టి సుందరిని శివరా

మకు ఈడ్చింది "పద్దెనిమిదేళ్ళైనా పూర్తికాలేదు నలభై ఏళ్ళ నాపసానిలా
ాలైంది ఈ చీరలకు డబ్బెక్కడిదసలు? నాకు చెప్పకుండా షాపింగ్ ఎప్పుడు
వు?"

"డబ్బు నీ దగ్గర తీసుకుంటా నన్నాడు షాపు అతను"

"ఏమిటీ?" శివరావు కనుబొమలు కూడా ముడి వడ్డాయి

"ఎవరితో వెళ్ళావ్ షాపింగ్‌కు?" మీనాక్షి మరో ప్రశ్న

" "

"మాట్లాడవేం?" సుందరి చెంప ఛెళ్ళుమన్పించింది మీనాక్షి "ఎన్నాళ్ళ నుండి
భాగోతం?"

"మీనా!" కోపంగా అదిలించాడు శివరావు

"సుందరి చిన్నపిల్లకాదు ఏమిటి నీ తీరు?"

మీనాక్షి తీక్షణంగా చూచింది భర్తను మింగేసినట్లు "చిన్నపిల్ల కాదు గనుకే
ాగా బుద్ధి చెప్పండి ఆ గతిమాలిన వెధవను రేపే ఉద్యోగంలోంచి తీసి పారేయండి
ు చేయకపోతే ఆ పనిని నేనే చేయాల్సి వస్తుంది, ఇడియట్ తిన్నయింటి వాసాలే
ర పెడతాడా?"

గాలి వాన మరో వైపుకూడా తిరగడం ఏమిటో శివరావుకు అర్థం కావడం
ు

"నాకు వివరంగా చెప్పు మీనా!" గొంతు తగ్గించి అన్నాడు

"అడగండి మీ ముద్దుల కుమార్తెను దాని నోటినుంచే వినండి అది ఎవడితో
్నేహం చేస్తోందో?"

ఫోన్ కాల్ రావడంతో మీనాక్షి అటు వెళ్ళింది

"ఇలా రా సుందరీ"

అంటూ శివరావు తన గదిలోనికి దారి తీశాడు

అపరాధినిలా వచ్చి తల వాల్చి నిలబడింది సుందరి!

చాలసేపు శివరావు ఏమీ మాట్లాడలేనట్లుగా నిస్పృహగా తల వాల్చుకు కూర్చు
న్నాడు సోఫాలో!

తర్వాత అనలేనట్లుగా అన్నాడు! "సుందరీ! నీకు నేనెప్పుడూ హద్దులు నేర్ప
వలసి వస్తుందని ఆఖరికి నువ్వుకూడా " అతడు మాటలు పూరించలేక పోతు
న్నాడు

"డాడీ!" బాణపుదెబ్బ తిన్న పక్షిలా గిలగిల లాడుతూ సంబోధించిన సుందరి
నేత్రాలలో నీరు

"మమ్మీ చెంపపెట్టుకంటె కఠినంగా మాట్లాడుతున్నారు డాడీ మీరు" వెక్కిళ్ళతో
అన్నది

"సుందరీ" శివరావు కంఠంలో మృదుత్వం లేదు "పిల్లలు తప్పుదారిననడి తలిదండ్రులు కఠినులవ్వక తప్పదు ఏదైనా వస్తువు డబ్బు యివ్వకుండా కొనట తప్పనే నా పద్ధతిని నువ్వుకూడా ఈ నాటికి అతిక్రమించావా? చీరలు ఎందుకు అరు తెచ్చావ్?"

ఏదో చెప్పబోయిన సుందరి చెప్పలేనట్లుగా బెదురుతూ ఆమె పెదవులు కంపిం సాగాయి మీనాక్షి చేతి దెబ్బకు ఆ సున్నితమైన చెంపపై వ్రేళ్ళు తట్టుతేలి కన్ప తున్నాయి

శివరావు లేచి వచ్చి సుందరి తలను అక్కున జేర్చుకున్నాడు. ఆ కన్నీట తుడుస్తూ

కొన్ని క్షణాలు గడిచాయి

"ఈ దుస్తులలో ఈ రూపంలా నువ్వు లక్ష్మివే నా యింట అవతరిం నట్లున్నావ్ తల్లీ నిజంగా చాలా లక్షణంగా వున్నావ్! కానీ నీకు డబ్బు కా లంటే నేనివ్వనా చెప్పు?"

మేఘం వర్షించింది

సుందరి ఆ రోజు ఉదయం జరిగిన సంఘటన అంతా తండ్రికి వివరం? చెప్పింది దాచకుండా

"నా వేషం చూచే ఆ రౌడీలు అలా ప్రవర్తించారని దారినపోయే వాళ్ళు కూడ అంటూంటే నేను తలెత్తుకోలేక పోయాను డాడీ." అంటూన్న సుందరి సిగ్గుతో బా పడ్తూ చెప్పలేక చెప్తూన్నట్లు గ్రహించాడు శివరావు

"అక్కడి నుండి సత్యమూర్తిగారి సాయం తీసుకోక తప్పలేదు డాడీ షాపులో మిసెస్ కైలాసం కన్పించినప్పుడే ఆమె మమ్మీకి చాడీలు చెప్తుందని నాకు తెలుసు"

మౌనంగా వింటున్నాడు శివరావు

"మీకు తెలుసు డాడీ సత్యమూర్తిగారు మంచి మనిషి" అతి నెమ్మదిగ అన్నది బెదురుతూనే

"  "

"నేను రమ్మంటేనే ఆయన నాతో వచ్చారు అది తప్పనిసరి"

"నిజమే కావచ్చమ్మా! కానీ ఎటువంటి అపార్థాలూ వుండకుండా వుండాలంటే యిటువంటివి ముందుగానే దాపరికం లేకుండా యింట్లో చెప్పివేయాలి"

"కానీ కానీ నేను యింటికి వచ్చేసరికి మీరూ మమ్మీకూడ తీరికగా లేరు నెమ్మదిమీద చెప్పవచ్చనుకున్నాను నేను రోజూ చీరలే కట్టుకుంటాను. మమ్మీకి మీరు చెప్పండి డాడీ!"

"అది మా ఖర్మ. ఇక ఈ యిల్లు యింతే సుందరీ ఆడపిల్లలు తల్లికి చెప్పుకో వలసిన విషయాలు తండ్రి వినవలసి వచ్చింది" నిర్వేదంతో అన్నాడు

(సశేషం)

## సాహసంతో దేశం తిరిగి ముందడుగు

# 1975-76

# మరింతగా
# క్రమశిక్షణ
# సాధన

* క్రమశిక్షణ, సకాలంలో పనుల నిర్వహణలో చెప్పుకోదగినంత అభివృద్ధి.

* ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో పనులు సకాలంలో, త్వరితంగా నిర్వహణ.

* విధి నిర్వహణలో మరింతగా శ్రద్ధ, దీక్ష బావము.

* మరింతగా సహకార బావం, ఏకీ బావం

DAVP 76/153

మినీ కథ :

# ఉద్యోగ విజయాలు

రామారావు లక్ష్మణరావు ఇద్దరూ అన్నదమ్ములు. ఇద్దరూ వేర్వేరు ఉద్యోగాల్లో స్థిరపడిపోయారు. ఇద్దరూ తమ ఉద్యోగ లక్షణాలను బాగా ఆకళించుకొన్నారనటానికి సాక్ష్యం—వాళ్ళిద్దరూ సాధించిన ఘనవిజయాలే! వాళ్ళిద్దరూ చేస్తున్న ఉద్యోగాల్లో వాళ్ళు సంపాదిస్తున్నంతగా ఇంకెవరూ సంపాదించ లేక పోతున్నారు కూడానూ!

రామారావు, లక్ష్మణరావుల ఉద్యోగ విజయాలను పురస్కరించుకొని ఆ వూళ్లో వాళ్ళు-వాళ్లు ఇద్దరికీ సన్మానం చేయాలనుకొన్నారు. ఆ రోజున ఊర్లో చాలామంది ప్రముఖులు, దుర్ముఖులు, పురజనులు, హరిజనులు, ఇంకా వగైరా వగైరా వాళ్ళందరూ ఆ సన్మాన సభకు వచ్చారు.

ముందు మంత్రిగారు, ఆ తర్వాత చైర్మన్‌గారు, ఆ తర్వాత ప్రెసిడెంట్‌గారు తర్వాత వాళ్ళూ వీళ్ళూ అందరూ మాట్లాడటం ప్రారంభించిన అరగంటకు ఉపన్యాసం ఆపేసారు—అందరూ ఇంత సేపు మాట్లాడినా సారాంశం మాత్రం ఒకటే—అన్నదమ్ములిద్దరూ అద్భుతమైన విజయం సాధించటం ఆశ్చర్యం అని!

తమకు జరిగిన సన్మానానికి సమాధానం ఇస్తూ రామారావు తనకు తన వృత్తిపట్ల ఉన్న దీక్ష, గౌరవం ఇవే తన విజయానికి కారణమన్నారు. పైపెచ్చు తన అందరూ ఎన్నో రకాల సహాయం చేనందుకు కృతజ్ఞతలూ చెప్పారు.

లక్ష్మణరావు సమాధానం ఇవ్వటమొదలుపెట్టాడు — "ఏ ఉద్యోగంలో అయినా విజయం పొందాలంటే దాని చిట్కా— ఒకటే—కష్టపడి పనిచేయటం ఇది మా అన్నగారు రామారావుగారు చెప్పనే చెప్పారు. ఇంకోటి నేను చెబుతాను—ఉద్యోగం వెతుక్కోవటంలో మెలుకువ చూపిస్తే మరీ విజయవంతం అవడానికి అవకాశం వుంది!—ఈ రెండూ నేను చేశాను!!"

సభలోంచి ఎవరో అడిగారు. "విశదీకరించండి!" అంటూ—

లక్ష్మణరావు తడుముకోకుండా చెప్పాడు. "మా అన్నగారు డాక్టరు. పదిమందికీ రోగాలు వస్తే కుదర్చటానికి డిస్పెన్సరీ పెట్టారు. పదిమందికీ మా అన్నగారంటే నమ్మకం ఉంది!—నాకు మా అన్నగారంటే నమ్మకం ఉంది— అందుకే మా అన్నగారి డిస్పెన్సరీ పక్కనే కట్టెల అడితీ పెట్టాను!—ఇదే నా వ్యాపార విజయానికి రహస్యం!"

—సభలోని వారంతా ఇంకా తెల్లబోతూనే ఉన్నారు ఆ సమాధానానికి!!

—పాలకోడేటి సత్యనారాయణరావు.

# జ్ఞాపకాల క్రీనీడలు

్రబ్బ! ఉదయం తొమ్మిది గంటలకే ఎండ చంపేస్తున్నది. ఇక మధ్యాహ్నంమాట ఘుదెరుగు! .... ఊహించగానే వొళ్ళు ెక్కినట్లయి రూములోంచి లేచి, బయ కి వచ్చింది పావనా.

వేసవి సెలవులు. అలారాన్ని తిట్టు ంటూ తెల్లవారుజామున నాలుగ్గంటలకే ేవాల్సిన అవసరం లేదు. ఏ బాదరబందీ లేకుండా పగలంతా హాయిగా నిద్ర పోవచ్చు. అంతకుముందే ఆమె నిద్ర లేచింది. టీ త్రాగిన వెంటనే స్నానం చెయ్యటానికి మనసొప్పక గ్రేస్ మెటాలి యస్ వ్రాసిన నవల పేజీలు తిరగేస్తూ కూర్చుండిపోయింది.

'అది మంచి నవలకాదు, చదవొద్దు' అని మూర్తి ఆమెతో కిందటేడే అన్నాడు. నవల ఎలాంటిదయితే ఏం? తీరిక సమయాన్ని వెళ్ళబుచ్చటానికి చదివితే తప్పేం లేదుగా? 'మూర్తి అదోరకమైన మనిషి' అనుకొని ఆమె మనసులోనే నవ్వుకొన్నది.

మూర్తి జ్ఞప్తికి రాగానే ఆమె క్షణ కాలం ధార్వాడ ఎండవేడిమిని మరచి పోయింది. జూన్ రావాలంటే ఇంకా ఒక నెల పూర్తిగా గడవాలి. అంతవరకూ తాను మూర్తిని చూడకుండా వుండగలదా? అయినా పరవాలేదు, ఈ నెల ఎలాగో గడపగలిగితే జీవితమంతా మూర్తితో సుఖంగా గడపొచ్చు.

పెళ్ళిసంగతి జ్ఞాపకం రాగానే పావనా మనస్సు ఒక క్షణం ఆనందంతో వురక లేసినా ఎండవేడిమి ఎక్కువయ్యేకొద్దీ ఆమెలో విసుగు కూడా అధికం కాసా గింది.

అవ్యక్తమయిన మనోవ్యాకులతవలన ఆమె మనసు అటూ ఇటూ పరుగిడ సాగింది.

'లోపలికి రండి'—బయటినుండి గోపి మాటలు వినవచ్చాయి. ఎవరో వచ్చినట్లు న్నది. పావనా తలెత్తి చూడగానే లోపలికి వచ్చిన గోపి అన్నాడు. "అక్కా, ఎవరో మిస్టర్ పింటో అట. కార్వారునుంచి వచ్చారు."

హృదయంలో కలుక్కుమన్నట్లయి ఆమె దిగ్గున లేచి నిలబడింది. ఎలిసన్ పింటో ఇప్పుడెందుకు వచ్చాడు? ఎక్కడి నుండి వచ్చాడు? ఎలా వచ్చాడు?

మెట్లెక్కి వచ్చి గుమ్మం దగ్గర నిల

---

కన్నడ మూలం:
'వీణా'

తెలుగు:
ఘట్టమరాజు అశ్వత్థనారాయణ

బిడ్డ ఎలిసన్ తన ఎదురుగా నిలబడ్డ ఆమె వైపు ఆశ్చర్యంగా చూశాడు.

"లోపలికి రండి" అంటూనే పావనా ఇంట్లోకి దౌడుతీసింది. హాల్లో గోడకున్న నిలువుటద్దాన్ని దాటిపొయ్యేముందు, అందులో ఆమె ఒక్కసారి తన రూపం చూసుకున్నది. పొద్దున లేవగానే తాను మొహం కూడా సరిగ్గా కడుక్కోలేదు. చెదరిన తలతో, అసహ్యంగా వున్న తన్ను ఎలిసన్ గుర్తుపట్టగలిగాడా?

పావనా తల్లి సీతమ్మ నవ్వు ముఖంతో బయటికి వచ్చి ఎలిసన్‌ను పలకరించింది: "ఏం బాబూ! ఇన్నాళ్ళకు మేము జ్ఞాపకం వచ్చామా?" అని.


"మిమ్మల్ని మరచిపోగలమా! రావటానికి వీలుకాలేదు. అంతే కాని, అమ్మకూ వయసయి, విశ్రాంతి తక్కువైనందు వల్ల నేను కార్వారుకే వచ్చేశాను. డాక్టరుగారు ఇంట్లో లేరా?" కుర్చీలో కూర్చుంటూ ఎలిసన్ అడిగాడు.

లోపలి తలుపు దగ్గర నిలబడి లప్పగించి అతని మాటలు విం పావనా తాను ఎలిసన్‌కు జ్ఞాపకముః లేదో తెలియక అల్లాడిపోతున్నది.

"పెద్దబ్బాయిని చూసొద్దామని బెల్గాం వెళ్ళి ఎనిమిది రోజులయ్యి మీ యింట్లో అందరూ బాగున్నారా? పెళ్ళయిందా?" అంది పావనా తల్లి.

అమ్మ చివరి ప్రశ్నకు అతను జవాబు చెబుత అని ఒళ్ళంతా చెః చేసుకుని విన్న ప నాకు అతని జవ తృప్తి నిచ్చి గ యింది.

"నాకింకా పె కాలేదు. నేను పూ లో నాలుగేళ్ళ ర్న మెం డాక్టరుగా ప చేశాను. అవ



వుందని నేను కార్వారుకు రెండేళ్ళయింది. గోపి ఎంత పెద్ద ్యాడు! అప్పటికి నాలుగేళ్ళ ు కదా! ఇప్పుడేమో నా కంటే గుణాలు ఎత్తు పెరిగాడు. నేను ట్టలేక పోయాను."

న్నెండేళ్ళ క్రిందట గోపి నాలు అబ్బాయి అన్నమాట నిజమే. కాని ంటే మూడేళ్ళు పెద్దదాన్నయిన ఎలిసన్‌కు ఎందుకు జ్ఞాపకం రాలేదు? కా, నా గురించి అడగటానికి అతను 'చపడుతున్నాడేమో?' పావనా చనలు.

ీతమ్మగారే కూతురి గురించి ప్రస్తా రారు. "మా పావనా ఈ యేడే స్‌పి. ముగించింది."

'అలాగా?' అని ఎలిసన్ ఊరకుండి య్యాడు.

'అమ్మయ్యా! నా పెళ్ళి గురించి అమ్మ కనితో పురాణం చెప్పలేదు.' అను న్నది పావనా. ఎలిసన్‌కోసం టీ చేసి ట్టుకురమ్మని వంటవానికి చెప్పడానికని మె వంటింట్లోకి వెళ్ళింది.

ఎలిసన్ పింటో ..పన్నెండేళ్ళ కితం ...

ఎలిసన్ వాళ్ళ అమ్మ మిసెస్ పింటో పావనా తండ్రి రామచంద్రరావుగారి స్నేహి తురాలు. పన్నెండేళ్ళ క్రితం మిసెస్ పింటో తన కొడుకు ఎలిసన్‌ను ధార్వాడలోని కాలేజిలో ఫస్టియర్‌లో చేర్చింది. ఎలిసన్ అప్పుడు పదిహేడు లేక పదునెనిమిదేళ్ళ కుర్రాడు.

పావనాకు బాగా జ్ఞాపకం.

ఆమె ప్రైమరీ స్కూల్లో చదివేటప్పుడు ఓ సుప్రభాతంలో లేత నీలిరంగు ఫోర్డు కారు వచ్చి ఇంటిముందు నిలిచింది.

అందులోంచి మొదట ఓ స్థూలమైన స్త్రీ దిగింది. ఆమె వెనుకనే చక్కగా ముస్తాబయి, చిరునవ్వు చిందిస్తూ, కన్నుల్లో చిలిపితనం తొణికిస్తూ ఓ కుర్రాడు దిగాడు.

"నీవు డాక్టర్ రామచంద్రగారి అమ్మా యివా పాపా?" ఆమె ఇంగ్లీషులో అడి గింది. ఆటాడుతున్న పావనా తలెత్తి, నిటారుగా నిలబడి, స్టైలిష్‌గా 'యస్' అని బదులిచ్చిన తీరు ఆ అబ్బాయికి ఎంతో నచ్చింది. అతడు ముందుకు వచ్చి ఆపాప నెత్తుకుని ముద్దిడుకొని "స్వీట్ బేబి" అని మందహాసం చేశాడు.

అంతలో బయటికి వచ్చిన రామ చంద్రను చూసి 'హలో డాక్టర్' అంటూ చెయి చాచింది.

"హలో మిసెస్ పింటో" అంటూ డాక్టరుగారు ఆమెతో కరచాలనం చేసి ఇద్దర్నీ లోనికి ఆహ్వానించాడు.

తమ ఇంట్లో ఆమె, ఎలిసన్ నాలుగు రోజులు మాత్రమే ఉన్నారు. అయినా ఆ స్వల్పకాలంలోనే ఎలిసన్ పావనాకు బాగా దగ్గరయ్యాడు. తర్వాత మిసెస్ పింటో తన కొడుకును హాస్టలులో చేర్చి కార్వారుకు వెళ్ళిపోయింది. తానప్పటికి ఏడేళ్ళ పిల్ల! అప్పటికి తానెందుకు ఇంకా పెద్దదాన్నయి వుండలేదు? ఎలిసన్‌కు తనకు మధ్య వయస్సులో పదేళ్ళ తేడా ఎందుకుంది? . ఎందుకుంది?

ఎలిసన్ ధార్వాడలో రెండేళ్ళున్నాడు.



సంచలన చిత్రం 'ఓ సీత కథ' నిర్మించిన శ్రీ సావరిన్ సినీ ప్రైజెస్ సంస్థ నిర్మిస్తున్న నూత, 'శీలానికి శిక్ష'లో శారద. ఇం ఏ నిర్మాత ఉపయోగించని (నిడ (ప్రాంతపు) ఔట్ డోర్ లొకేష చిత్రీకరించబడింది చిత్రంలో భాగం. నిర్మాత ఎ. ఆర్. ఎస్

ప్రతి ఆదివారం అతడు తప్పకుండా తమ ఇంటికి వచ్చేవాడు. ఆదివారం ఎప్పుడు వస్తుందా అని ఆమె ఆశతో ఎదురుచూసేది. వారానికోసారి ఎలిసన్ తోడు లభించే ఆ మూడు నాలుగు గంటల కాలాన్ని తల్చుకుంటే ఒళ్ళు జుమ్మం టుంది. దాగుడుమూతలు, గాలిపటాలు, బ్యాడ్మింటన్ తామిద్దరూ కలిసి ఆడని ఆటే వుండేది కాదు.

ఎడమచేత్తో తన వీపును పట్టుకొని, కుడిచేత్తో ముఖాన్ని పైకెత్తి, ఎలిసన్ ఎంచక్కా తన నుదుటిపై ముద్దు ముద్రించేవాడు.

"ఎలిసన్, నీవు మా పావనాను పెళ్ళి చేసుకో బాబూ" ఒకమారు సీతమ్మగారు నవ్వులాట కన్నారు.

అతడు నవ్వి వూరుకుండిపోయాడ

అయితే పావనా వెంటనే ఆ చేతుల్నించి విడిపించుకొని దూర పోయి నిలబడి కోపంతో అన్నది "
....నీవు క్రిస్టియన్‌వి.... నేను నిన్ను పె చేసుకోను పో...."

ఎలిసన్ గట్టిగా నవ్వినట్లు జ్ఞాపకం. నవ్వులో బాధ దాగివుందేమో? అప్ప కింకా ఆ బాధను అర్థం చేసుకోలేని లే బుర్ర తనది.

*　　　*　　　*

ఇంటర్‌సైన్స్ ముగించి పూనాల మెడిసిన్‌లో చేరిన ఎలిసన్ మరెప్పుడూ ధార్వాడ రాలేదు.

పావనా అతన్ని మరచిపోయిందా?

'అవును' అని నమ్మడానికి ఆమె వ్యర్థ

ప్నం చేసింది.

సన్ తన బాల్యస్నేహితుడు. అప్ప సకున్న ఆడ మగ స్నేహితులందరి నాగా పెద్దవాడు. సైకిల్పై ముందు కూర్చుండబెట్టుకొని, సైకిల్ను గా పోనిచ్చి, అతడు తన్ను ఎన్ని భయపెట్టలేదు? వెనుకనించి పరు కొనివచ్చి రెండు చేతుల్తో తన్ను గోకి ఎత్తి క్రిందకు పడవేస్తానని ఎన్నిసార్లు భయపెట్టాడు. స్నేహం మాధుర్యాన్ని చవిచూసిన ఆ ళ్ళ దీర్ఘకాలంలో ఒకమారు తా రూ ఒకసారి గట్టిగా పోట్లాడు న్నారు. పదిహేను రోజుల వరకూ ట్లాడితే వొట్టు. ఎంత బాధాకరమైన ఏకమిది!

నిన్ననే జరిగినట్లున్న ఆ ఘటన వనాస్మృతిపథంలో ఇంకా మెదుల్తూ న్నవి. పావనా కవిత లల్లడం మొదలు ట్టిన రోజులవి. ఆమె తన కవితలను వ్వరికీ చూపించేది కాదు. ఎనిమిదేళ్ళ మ్మాయి దేన్ని గురించి కవిత్వం వ్రాస్తుం బ్బా? ఆ గుట్టు రట్టు చేశాడొకమారు లిసన్.

పావనా తాను కవిత వ్రాసిన పలకను గులాబి పాదులో వుంచి పైన మన్ను కప్పి ఇంటిలోపలికి వెళ్ళిన తర్వాత ఎలి సన్ ఆ పలకను పైకి తీసి తాను చదవ టమే కాకుండా డాక్టరుగారికీ, సీతమ్మ గారికీ చదివి విన్పించాడు. అందరూ ఆ బాల కవితల్ని విని పెంకు లదిరిపోయేలా నవ్వారు. పావనా ముఖం చిన్నబోయింది. ఆమె ఎలిసన్తో మాట్లాడ్డం మానేసింది. అయినా ఎలిసన్ ఇంటికి వస్తూ వుండే వాడు. గోపీతో ఆటలాడి, సీతమ్మగారితో మాటలాడి, అలానే హాస్టలుకు వెళ్ళిపోయే వాడు. అతనే వచ్చి తనను మాట్లాడిస్తా డని పావనా ఎదురుచూసేది. కాని అతడు తన్ను మాట్లాడించనేలేదు. అతడు వెళ్ళి పోగానే తను దుఃఖం ఆపుకోలేకపోయేది.

అతని పరీక్షలు ముగిశాయి. మొదటి సంవత్సరం వేసవి సెలవులకని కార్వా రుకు వెళ్ళేముందు డాక్టరుగారి దగ్గర సెలవు తీసుకొందామని అతడు వాళ్ళ యింటికి వచ్చాడు. పదిహేను రోజుల వరకూ తన చిన్నారి స్నేహితురాలితో మాటామంతీ లేకుండా వున్నందుకు అతని కేమీ బాధ అనిపించలేదా?

"ఎలిసన్ వూరికి పోతున్నాడు. ఇంక రెండు నెలల వరకు రాడు. అతనితో మాట్లాడవా పావనా? — డాక్టరుగారు కూతురి భుజాలపై చేతులువేసి ప్రేమతో అడిగారు. పావనా కళ్ళు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి. పాపతో పంత మెందుకనిపించిందో ఏమో, ఎలిసన్ నవ్వుతూ ముందుకు వచ్చి "కోపం చాలించు తల్లీ, నేనే ఓడిపోయాను. సరేనా?" అంటూ తన ఎడమచెయ్యిని పావనా వీపుమీదుగా పోనిచ్చి, కుడిచేత్తో ముఖాన్ని పైకెత్తి, ఆమె నొసటిమీద మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు.

ఎలిసన్ తన్ను ముద్దు పెట్టుకొనడం అదే చివరిసారి తర్వాతి సంవత్సరం అతను వచ్చినప్పుడు పావనా అతనితో చనువుగా తిరిగేందుకు సిగ్గుపడేది.

"మూడునెల్లకే ఎంతగా, ఎదిగి పోయ్యావ్" అని ఎలిసన్ అన్నప్పుడు ఆమె సిగ్గుపడి లేడిపిల్లలా చెంగున లోప

లికి పరుగెత్తింది.

ఇప్పుడు కూడా ఆమె ఆదివారం కోసం ఎదురుచూసేది. అయితే ఈ నిరీక్షణలో కొత్తగా ఆమె గుండెల్లో గుబులు గూడు కట్టుకొనింది. ఎలిసిన్ వీపు తట్టినప్పుడు మునుపటిలా అతనికి హత్తుకొనిపోవాలనిపించక, దూరంగా పారిపోవాలనిపించేది. ఈ ఏడు ఎక్కువగా చదవాల్సినందున అతడు కూడ పావనా గురించి అంతగా పట్టించుకోలేకపోయాడు.

పరీక్షలు ముగిసిన తర్వాత ఎలిసన్ వెళ్ళిపొయ్యాడు. చివరిసారిగా అతన్ని ఎప్పుడు కలిసిందో ఆమెకు కొంచెం కూడ జ్ఞాపకం లేదు. ఆ ఘటన జ్ఞాపకం వస్తే ఓ మంచి కవిత అల్లవొచ్చు అయితే, జ్ఞాపకమే రావడంలేదు.

మిసెస్ పింటో అప్పుడప్పుడు డా. రామచంద్రగారికి ఉత్తరాలు వ్రాస్తూ వుండేది. కొన్నేళ్ళ తర్వా
మెడిసన్ ముగించి, డాక్టరై
ఆమె ద్వారానే తెలిసింది.
చెప్పుకోతగ్గ సంగతులు ఏమీ
లేదు. అయినా అప్పుడప్పుడ
తనకు జ్ఞాపకం వచ్చేవాడు.

వెనుక, తనకెన్నో కోరి
శాంతినికేతన్‌లో వుండి కవిత
ప్రకృతి నారాధిస్తూ జీవితం గడ
ఇంకా ఎన్నో. అయితే ఇప్ప
రుచించవు. చాట భారతం లాం
కాల సహవాసం ఇక చాలు. హ
లోని కోరికల్ని అణచుకొని, పు
వుండే పాడు విషయాల్ని బలవ
తల కెక్కించుకోవలసిన ఖర్మ
కలలు కంటూ హాయిగా నిద్రపోవ
కాశంలేక, అలారం పెట్టుకొని తె
జామునసే లేవడం. కళ్ళు మూత
తున్నా, చన్నీళ్ళు చల్లుకొని పు



ఓ మనిషీ తిరిగి చూడు'లో
ఈశ్వరరావు.

---

ేసుకొని కూర్చొనడం — ఎందు ్న పీడ? ఇక పరీక్ష లప్పటి తో? బాబోయ్, దేవుడే కాపాడాలి!

పనుల వొత్తిడివల్ల మూర్తి ఉత్తరం మడం ఒకటి, రెండు రోజులు స్యం చేశాడో, తన అవస్థ పగవాళ్ళకు డా వొద్దు. ఎవడు చెప్పాడీ ఖర్మ ుభవించమని? ఇంతవరకు చదివింది ు. నా కింకేమీ అక్కర్లేదు. ఇక ను మెచ్చిన 'స్వీట్‌హార్ట్' మూర్తిని ళ్ళాడి, సుఖంగా వుండాలనే నిర్ణయాని ిచ్చింది ఆమె.

వచ్చేనెల్లోనే ఆమె పెళ్ళి. జూన్‌కోసం ుదురుచూస్తూ ఆమె హాయిగా కాలం గడుపుతున్నది. మొన్న వచ్చిన ఉత్తరంలో మూర్తి ఇలా వ్రాశాడు—

"హృదయేశ్వరీ! సంవత్సరం నుంచీ మనం కంటున్న కలలు పండే ముహూర్తం సమీపిస్తున్నది. ఈ సంవత్సరమంతా మనం భవిష్యత్తు గురించి ఎన్నో ఆశా సౌధాలను కట్టుకొన్నాం. ఆ కోరిక లన్నింటిని నిజ జీవితంలో అనుభవంలోకి తెచ్చుకోవటం, ఊహించినంత సులభం కాదనే సంగతి నాకు తెలుసు. ఆ విషయం నీకూ తెలుసు. అయితే మనం మనోబలం వల్ల జీవితాన్ని సుందరంగా తీర్చిదిద్దుకొందాం."

నిజంగా మూర్తి మనస్సు గొప్పది.

*　　*　　*

అయినా.... అయినా పన్నెండేళ్ళ తర్వాత ఈరోజు ఉదయం ఎలిసన్ ఇలా వస్తాడని తానేమైనా కలగన్నదా?

బాల్యస్నేహితుడిని చాలా కాలం తర్వాత చూసినందువల్ల ఆనందించడానికి బదులుగా తానెందుకు కంగారుపడుతున్నదో తనకే ఆశ్చర్యం కలిగింది.

"వెళ్ళి మాట్లాడు పావనా" అన్నారు సీతమ్మగారు. కాని పావనా వెళ్ళలేదు.

"పావనా కనపడ్డం లేదే?" అని ఎలిసన్ అడిగాడా ఏమిటి? తానెందుకెళ్ళాలి?

టీ త్రాగిన తర్వాత లేచి నిలబడి సెలవు తీసుకొంటూ ఎలిసన్ ఇలా అన్నాడు. "నేను సాయంకాలం ఊరికెళ్ళాలి. నేను వచ్చి వెళ్ళినట్లు డాక్టరుగారికి చెప్పండి."

"అలాగే బాబూ" అన్నారు సీతమ్మగారు.

పావనా కంగారుగా లేచి నిలబడింది. ఎలిసన్ వెళుతున్నాడు. వెళ్ళిపోతున్నాడు.




తానింకా అతని ఎదుట కెళ్ళలేదు.

తనకు తెలియకుండానే ఆమె గబగబా వెనుక తలుపుగుండా బయటికి వచ్చి తల వాకిలి వద్దకు వచ్చింది. ఎలిసన్ గోపీతో పాటు వెళ్ళిపోతూ, గేటు తెరుస్తూ వెనుకకు తిరిగి చూశాడు. అతనివైపు చూస్తూ సాహసించి పావనా చిరునవ్వు నవ్వింది.

"ఏం పావనా, క్షేమమే కదా?" చిరునవ్వు ఒలికిస్తూ అతనడిగాడు.

"ఆఁ" అంటూ ఏం మాట్లాడాలో తోచక ఆమె "మీరు పూనాలోనే ఉన్నారా" అని అడిగింది.

"అవును. కాని నేను కార్వారుకువచ్చి చాలా కాలమయ్యింది. నీ వొకమారు కార్వారు రాకూడదూ?"

"ఊఁ"

"ఇక వస్తామరి."

"ఊఁ"

ఎలిసన్ కనుమరుగు కాగానే పావనా అర్థం పర్థం లేకుండా ప్రతిదాః కొట్టినందుకు తన్ను తానే తిట్టుకొ సర్కిల్ వరకు ఎలిసన్‌ను వదిలి ః గోపీని చూడగానే ఆమెకు అకారః అతనిపై కోపం ముంచుకొచ్చింది.

"వెర్రినాగన్నవి. నీకు మ్యాః ఎప్పుడు తెలుస్తాయో ఆ దేవునికే యాలి. వారిని ఈ పూట ఇక్కడికే ః నానికి రమ్మని ఎందుకు చెప్పలేదు?"

గోపీ కన్ను లింతగా చేసి అన్నాః "అలా చెప్పమని నీవు నాకు చెప్పావేంః నీ మనస్సులో వున్న భావాలను నీ చెప్పకుండానే తెలిసికొనడానికి నీలాః నేను సైకాలజీ చదువుకోలేదు."

—పావనా అక్కడ ఇంకో క్షణః కూడా నిలవకుండా రూములోకి వెళ్ళి పోయింది.

* * *

తనకేమైంది? ఎలిసన్‌కు తనకు ఏని

ప్రయాణంలో ఎప్పుడో ఒక
కు తారసిల్లిన వ్యక్తులందరూ
జతగా వుండటం సాధ్యమా?
పదేళ్ళు పెద్దవాడైన ఎలిసన్
యైన స్నేహితుడు కాలేడు.
సన్నంత వయస్సుంది అతనికి.
ఇలాంటిదని ఖచ్చితంగా చెప్ప
దో ఒకవిధమైన బాధ హృద
దాగి వుంది. ఏమిటది? ఎందు
న్న పీడిస్తున్నది? ... గవాన్?
సన్‌లో చెప్పుకోతగ్గ మార్పేమీ
కన్నుల్లోని ఆ చిలిపితనం, నడక
ఆ గాంభీర్యం, నుదుటిపై నాట్య
రింగురింగుల ఆ ముంగురులు,
వ్వులోని మత్తు .అన్నీ ఇంకా
వే వున్నాయి. అయినా ఇప్పుడతడు
లివాడు. ముప్పై ఏళ్ళు దాటిన
త ముసలివాడుగాక పడుచువాడవు
? అతన్ని ముసలివాడనలేం అయితే
చువాడనీ పిలువలేం,

ఎలిసన్ ఇంక తనకు జీవితంలో
ప్పుడూ తారసిల్లక పోవచ్చును. తన
ళ్ళికి అతన్ని ఆహ్వానించినా, అప్పుడు
తనితో మాట్లాడే అవకాశం దొరక్క
పోవచ్చును.

ఎలిసన్ స్నేహం తన చిన్నతనంలోని
మధురానుభూతుల్లో ఒకటై కలకాలం తన
హృదయంలో నిలిచిపోతుంది.

సాయంకాలం పావనా లేచి ముఖం కడుక్కొన్నది. ఈ మధ్యాహ్నం మూర్తి జ్ఞాపకమే రాలేదే! నిజమా? అబద్ధమా? ఎలిసన్ స్మృతి అట్టడుగు పొరల్లో మూర్తి స్మృతి దాగివున్నట్లూ, రెండు జ్ఞాపకాలూ చేరి హృదయంలో అదోవిధమైన విచిత్రమైన బాధ కల్గిస్తున్నట్లు తోస్తున్నది .

కేవలం తోస్తున్నదా? లేక ?

లేదు. మూర్తికి ఎలిసన్‌కు సంబంధమేమిటి? మూర్తిని తాను మనసారా ప్రేమిస్తున్నది. అతని అర్ధాంగియై, జీవితాన్ని స్వర్గంగా మార్చుకొనేందుకు ఎదురయ్యే కష్టాలన్నింటినీ అతని సాహచర్యంలో తాను మరచిపోగలదు.

పావనా తానే కారు నడుపుకొంటూ ఊరు తిరిగొద్దామని బయలుదేరింది.

చిన్నతనంలో ఆమె సైకిల్ నేర్చుకొందామని ఎంతో ఉబలాటపడింది. ఎలిసన్ తనకు రెండు రోజులు సైకిల్ త్రొక్కడం నేర్పాడు కూడా.కాని మూడో రోజు అతను రావటానికి ముందే తాను సైకిల్ త్రొక్కబోయి మీద పడేసుకొంది. తలకు బాగా దెబ్బ తగిలింది. ఎనిమిది రోజులు అతడే ఆమె మంచం ప్రక్క నుండి ఆమెకు సపర్యలు చేశాడు. తర్వాత ఆమె సైకిల్ తాకితే వొట్టు.

తనకు డ్రైవింగ్ వచ్చనే విషయం ఎలిసన్‌కు తెలియదు. అతడు ఈ రోజు ఇక్కడే భోజనానికి వుండివుంటే తానతనికి ఈ విషయం తెలియజేసేది.

* * *

పావనా తిరిగి వచ్చేటప్పటికి బాగా చీకటిపడింది. కారును షెడ్డులో వుంచి బయటికి వస్తూండగా "అక్కా ఎలిసన్ గార్కి ఆక్సిడెంటయింది" అని గోపీ చెప్పాడు.

"ఎలిసన్‌కా? ఎక్కడ? ఎలా?

ఎప్పుడు?—" పావనా స్వరం కంపించింది.

గోపి వెనుక నుంచి వచ్చిన ఎలిసన్ నవ్వుతూ అన్నాడు "ఇంత చిన్న విషయానికి ఎందుకింతగా కంగారు పడుతున్నారు పావనా? నేను కూర్చున్న టాంగా గుర్రం మార్కెట్టు వద్ద బెదరి క్రిందపడింది. రోడ్డుపైనున్న రాయి తగిలి చేతికి చిన్న గాయమయింది అంతే."

"ఓహ్!" పావనా గాఢంగా నిట్టూర్పు విడిచి చిరునవ్వు నవ్వింది.

"నేనీ రాత్రి బస్సులో కార్వారు వెళుతున్నాను పావనా. నమస్కారం."

"యాక్సిడెంటయి దెబ్బతగిలినమనిషి. కొంచెం విశ్రాంతి తీసుకొని రేపు వెళ్ళొచ్చుగా?" పావనా నేరుగా అడిగింది.

"అః ఇంత చిన్న యాక్సిడెంట్‌కే బాధపడితే ఎలా? నేనిక సెలవు తీసుకుంటా—"

పావనా 'నమస్కారం' అన్నదేకాని చేతులు జోడించాలన్న సంగతే మరచిపోయింది.

ఎలిసన్ వెళ్ళిపొయ్యాడు చీకట్లో పావనాకు కనిపించనంత దూరంగా వెళ్ళిపొయ్యాడు

"ఇంత చిన్న యాక్సిడెంట్‌కే " ఎలిసన్ అన్న యీ చివరి మాటలో ఏమైనా విశేషార్థం ఇమిడివుందా? నిజమే. జీవితంలో ఎన్నో యాక్సిడెంట్స్ సంభవిస్తుంటాయి. ఆ టాంగాలో ఎలిసన్‌తో పాటు మరో వ్యక్తి కూడా వుండొచ్చుగా ఎలిసన్ లాగానే అతనూ క్రిందపడి వుండొచ్చు. అతనికీ దెబ్బలు తగిలుండొచ్చు .ఎలిసన్ ఎప్పుడైనా : వ్యక్తితోనే ఆ టాంగాలోనే : పోవటం సంభవిస్తుందా? నో, స్నేహం క్షణికమే.

—తనకూ ఎలిసన్ స్నేహం క ఓ క్షణం మాత్రమే, కాని ఇ కం మాత్రం శాశ్వతమైనది.

*　*　*

రాత్రి భోజనమైన తర్వాత మనస్సు కొంచెం నెమ్మదించింది.

—విరామం లేకుండా వెం తున్న ఎలిసన్ జ్ఞాపకాన్ని ఒక క ఎందుకు రూపొందించకూడదు?

ధార్వాడ వేడిమి ఇంకా తగ్గ ఉదయం లాగానే చెమటలు గ్రక్కి తన ప్రతాపం చూపిస్తోంది.

పావనా వ్రాస్తూనే వుంది చిట చిటపట పడే వాన చినుకుల్లాగా జ్ఞాప ..ఒకటా, రెండా? వేనవేలు.

కవిత వ్రాయడం ముగించిన పా మనసు తేలికపడింది. కవితను తి చదివే శ్రమ కూడా పడక దాన్ని అల్మై లోని పెద్ద పుస్తకాల క్రిందవుంచి పె బరువు దించిన అనుభూతి పొందిం రూము తలుపు బిగించి, మంచం మీ పరుపుపై వ్రాలి, ప్రక్కనే వున్న స్విచ్ ఆఫ్ చేద్దామని ప్రక్కకు పొర్లినప్పుడు ఆమె దృష్టి టేబిల్‌వైపు ప్రసరించింది. అక్క డున్న మూర్తి ఫోటోను చేతుల్లో తీసుకొని మృదువుగా ముద్దు పెట్టుకొని ఆమె బెడ్‌లైట్ ఆర్పేసింది.

ఆ రాత్రి పావనాకు మాంచి నిద్ర పట్టింది. ★

సీరియల్

# జై మంగళా

ఎ. శ్యామలారాణి

జరిగిన కథ: చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న మంగళకు అండగా నిలిచి ఆమె ఆస్తిపాస్తుల్ని సంరక్షించి ఆదరించాడు చౌదరి. రామం కుటుంబంలో దాదాపు ఒక మనిషిగా మసలేది మంగళ. రామం భార్య గౌరి అంటే ఎంతో అభిమానం. రామం తమ్ముడు రాజంటే ఎంతో అనురాగం ఆమెకు. రాజు చదువుకు డబ్బు సాయం చెయ్యాడానికి తనకున్న ఒక్క ఆధారమూ అయిన యిల్లు అమ్మేసింది మంగళ. పట్నంలో పెరిగి చదువుకున్న గౌరి, మురళీబాబును ప్రేమించీ అతన్ని పొందలేక పోయిందన్న విషయం ఒక సందర్భంలో గౌరే చెప్పింది మంగళకు. ఇల్లు అమ్మిన మంగళని తన యింట్లోనే వుండమన్నాడు రామం. మురళీబాబు వచ్చి గౌరిని కలుసుకొన్నాడు. గౌరి పిన్ని ఆడిన దుర్మార్గపు నాటకం కారణంగా మురళీబాబు తనను చేసుకోలేక పోయాడని తెలిసిన గౌరి కలత చెందింది. తన స్నేహితురాలు కృష్ణవేణిని పడుపువృత్తిలోకి దింప ప్రయత్నిస్తున్న ఆమె తల్లికి నచ్చచెప్పి కాపాడింది మంగళ. కృష్ణవేణిని పొందాలని చూసిన రంగనాధానికి బుద్ధి చెప్పింది మంగళ. హఠాత్తుగా రామం మరణించాడు. ఆ బాధ తట్టుకోలేని రాజు మనశ్శాంతికోసమని చెప్పి గమ్యంలేని యాత్రకు బయల్దేరాడు. రంగనాధం మంగళపై పగబట్టాడు. డబ్బు చిక్కులు ఎక్కువై సతమత మవసాగారు మంగళ, గౌరి. కన్నకు ప్రమాదకరమైన జబ్బు చేస్తే మురళీబాబు వైద్యంచేసి ఆదుకొన్నాడు. మురళీబాబు, గౌరిల మధ్య అక్రమ సంబంధాన్నారోపించి గ్రామస్థుల మధ్య నిందితులుగా నిలబెట్టాడు రంగనాధం. మంగళ ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని మురళీబాబు, గౌరిల వివాహం జరిపించింది. మురళీబాబు గౌరినీ, కన్ననూ తీసికెళ్ళిపోయాడు. రాజు తిరిగొచ్చాడు. చెప్పుడు మాటలు విని గౌరిని అపార్థం చేసుకున్నాడు.

"అరె, అంతలోనే విసిగిపోతే ఎలా మావయ్యా? నన్నెలాగా పెళ్ళిళ్ళ పేరమ్మ అననే అన్నావుగదా, ఆ బాధేదో నేపడతాలే! నీకు పెళ్ళికావాలి, నాకు అత్త రావాలి అని నేనెంత మురిసిపోతున్నానో నీకేం తెలుసు? వీల్లేదు మావయ్యా! నీకు పెళ్ళి జరిగి తీరాలి!" కసిగా లోపల పళ్ళు కొరుక్కుంటూ, పైకి గారం కురుస్తూ అంది.

"అవును బాబో! మంగమ్మ సెప్పిందీ కరక్టే! మీకేటూాయిసు మించి పోనాద నింతకీ?" వెనక నుంచి వంతపాడేడు అప్పిగాడు సంబరంగా.

"ఛీ నోర్మూయ్, వెధవా!" మంగళ ఏ ఉద్దేశంతో అలా అందో గ్రహించిన రంగనాథం కసినంతటినీ వాడి మీద కుమ్మ రించి కదిలాడక్కడినుండి.

నీలాటిరేవున జనం సందడి బాగా తగ్గిపోయింది. పక్షులు గూళ్ళకు చేరుకుం టున్నాయి. 'వాటికి గూళ్లున్నాయిగా— అందుకే అంత ధీమాగా వెళిపోతున్నాయి' అనుకుంటూ మంగళ బాధగా లేచి, ఆ చీకట్లో నడక ప్రారంభించింది. ఎటువైపు పోతూందో తనకే తెలియటం లేదు.

"మంగళా!" దూరాన రాజు కంఠం. చెవుల్లో అమృతం పోసినట్టయింది. భరిం లేని ఆనందంతో మనసు ఉబ్బి తబ్బిబ్బవు తూంటే, కళ్ళు మిలమిలాడేయి.

రాజు పరుగున మంగళను చేరు కున్నాడు. ఆ వెలుగు చీకట్లలో కాసేపు ఒకరినొకరు చూస్తూ నిల్చుండిపోయారు. అప్పటివారిద్దరి భావాలూ వర్ణనాతీతమై నవి. ఇద్దరి చెవుల్లోనూ కల్యాణరాగం మార్మోగుతూంది. కాని వారి నోట మాటలు మాత్రం అందుకు భిన్న ఉన్నాయి.

"ఇంత పొద్దు పోయేదాకా చేస్తున్నావిక్కడ? పద ఇంటికి!" పని చేసి భయపడి పారిపోయిన వా అదలించినట్టు జబర్దస్తీగా అన్నాడు.

"ఇంటికా? ఏ ఇంటికి?" ఖా లేకుండా అడిగింది మంగళ.

"మ మ మనింటికి!"

"ఓయబ్బో! ఏం పొత్తు మనిల్ల మనిల్లు! నే రానుపో."

"ఏయ్ మంగళా! చెప్తూంటే క్కాదూ? నడూ ముందు!"

"రానని చెప్తూంటే - నీక్కాదూ?"

"ఏమిటా మొండి తనం?"

"ఏమిటీ చలాయింపు?"

తికమక పడ్డాడు రాజు.

"రమ్మన్నప్పుడల్లా రావడానికి పొమ్మ న్నప్పుడల్లా పోవడానికి నే నెవరన కున్నావు?" 'పొమ్మనే హక్కు లేద రాజూ నీకు!' అంటే 'అవును నిజమే' అనేసే వాడేమో కూడా.

"కోపంలో ఏదో అన్నానే అనుకో! అంత మాత్రానికే ఇంత దురుసుతనమా?"

"కోపంలో అనవలసిన మాట, అన రాని మాట లేవేమిటి? అక్కడికి కోపం తెచ్చుకునే హక్కు నీ ఒక్కడికే ఉందే మిటి?"

"నిన్ను మాత్రం ఎవడు తెచ్చుకో వద్దన్నాడు? ఇంత మొండి శిఖండివి, 'గౌరీ రామంబావా ఇది నీయిల్లే అనుకో మన్నారూ!' అని సాగదియ్యకపోతే. 'ఇది



నా యిల్లు నేను కదలను. ఏం చేస్తావో చేసుకో!' అనలేదేమిటి పాపం నీకు మాటలాడటం మరొకరు చెప్పాలా?" అంటూ నే మంగళ ఏమి అని ఉండవలసిందో చెప్పేడు.

క్కడ అఘోరించావురా రంగ ? రాజేమిటంటున్నాడో వింటే ఉరే చద్దువేమో నువ్వు! పీడవదిలిపోను!' ళ మనసు ఆనందంగా కేరింతలు తూంది.

'పోయిన పొద్దు చాల్లేదనేమిటింకా మేషాల్లెక్కపెడతున్నావు నడు. !" అంటూ మెదలకుండా నిల్చున్న గళ చెయ్యి పుచ్చుకుని బరబర క్కపోయాడు రాజు.

ఉద్ధరిస్తున్నట్టుగా కదిలి వచ్చింది ంగళ.

ప్రొద్దుట వేసిన కంచాలూ, పీటలూ లాగే ఉన్నాయి. 'అంటే రాజు కూడా నలేదన్నమాట . ఛీ .. ఛీ .. ఎంత పిష్టిది తను___రాజు చెప్పినట్టు అనే ండవలసింది - వెధవ మట్టిబుర్రకి తోచి స్తుందా? ఏమన్నానా?' బాధగా అటే మాస్తూ నిలబడింది మంగళ.

"ఓ పక్క కడుపులో కాలిపోతూంటే ఇంకా ఏమిటాలోచిస్తున్నావు? పెట్టు ముందు!" అంటూ పీట మీద చతికిలపడి చొరవగా తనూ వడ్డించడం ప్రారంభించాడు రాజు. చల్లారిపోయిన పదార్థాలన్నీ ఎంతో కమ్మగా ఉన్నాయనిపించి ప్రీతిగా తినేశారిద్దరూ.

"ఆఁ చెప్పడం మరచిపోయాను. రేపు చౌదరిగారి గోవిందొస్తున్నాట్ట. వసుమతి సాయంకాలం వచ్చి చెప్పింది. నిన్ను చాలా తొందరగా రమ్మందిప్పుడే. రేపు మనిద్దరికీ భోజనాలు కూడా అక్కడే. ఆఁ, అన్నట్టు ఈవేళకి వెళ్తే వెళ్ళేవుగాని రేపట్నుంచి రాత్రిపూట వాళ్ళింటికి వెళ్ళొద్దు. పంట ఏపుగా ఎదిగొచ్చింది. పొలంలో ఎవరైనా కాపుండడం మంచిది. నేనెలాగా అక్కడే ఉండాలనుకుంటున్నాను రాత్రిళ్ళు!" ఏదో హడావిడి పడుతున్నట్లు గబగబా చెయ్యి కడిగేసుకుంటూ అన్నాడు రాజు.

'అంటే రాజుకి అన్నీ తెలిసిపోయాయన్నమాట! ఉదయం అలా కసిరి పొమ్మన్నందుకు పాపం ఎంత బాధపడ్డాడో ఏమో!' మంగళకు ఆనందంతో ఉక్కిరిబిక్కిరై పొలబారింది.

రాజు పీట మీదనుంచి లేవబోతూ, ఒక్క క్షణం మంగళ ముఖంలోకి దీర్ఘంగా చూసి, అదేదో చాలా రహస్య విషయంలా అన్నాడు.

"చూడు మంగళా! నువ్వు నన్నేమన్నా, ఎన్ని కొంటె పనులు చేసినా నేనేమనుకోను. కాని, నలుగురూ నీ గురించి చెడుగా చెప్పుకుంటే వినిమాత్రం సహించలేను. అది జ్ఞాపకం పెట్టుకో చాలు."

రాజు అన్న మాట ఏదో సగం సగమే బోధపడినట్లనిపించింది మంగళకి. ఆ బోధపడని సగభాగం పెద్ద ప్రశ్నగుర్తులా తలలో నిల్చిపోయింది.

## 16

ఆ రోజు చౌదరిగారిల్లు పెళ్ళివారిల్లులా కలకలలాడుతూంది. గుమ్మాలన్నింటికీ మామిడి తోరణాలు కట్టి, పసుపు కుంకాల బొట్లు తీర్చిదిద్దేరు. ఎటు చూసినా, ఎవరి ముఖాల్లో చూసినా ఆనందం తాండవ మాడుతూంది. చౌదరయితే పాతికేళ్ళు వెనక్కిపోయి, పరువంలో వున్నవాడిలా అతి చలాకీగా వీళ్ళకీ వాళ్ళకీ పనులు పురమాయించుకొంటూ, ఇల్లంతా కలయ దిరుగుతున్నాడు. కొడుకు పెద్ద డాక్టరయి అమెరికానుండి వచ్చాడు. ఆ పాలెం మొత్తాన అంత చదువుకున్నవాడూ, విదేశాలు తిరిగొచ్చినవాడూ లేడు మరి!

రాజు కూడా చౌదరి వెంటే తిరుగు తున్నాడు. అతనికి చౌదరి వ్యక్తిత్వం మీద ఎనలేని గౌరవం. దిక్కు, మొక్కు లేక దిబ్బకొట్టుకు పడుండవలసిన బాలం అతని ఔదార్యంవల్లనే ఈ రోజు పచ్చని పైరుతో కలకల్లాడుతూంది. ఏదో చేశా నన్న భేషజం కూడా అతనిలో మచ్చు కయినా కనిపించదు. 'ఇన్నాళ్ళూ ఎక్క డున్నావు? ఏం చేస్తున్నావు?' అంటూ సకల చీవాట్లూ పెట్టగల చనువుందతనికి. అయినా కిమ్మనలేదు. ఊరంతా ఉడికుడికి చస్తున్నా గౌరి గురించి అతను పల్లెత్తు మాట అనలేదు. తనకు తానుగా ఆ విష యం కదిపితే ఏమనేవాడో తెలియదుకాని, ప్రస్తుతానికి మాత్రం అసలేమీ జరగ నట్టే మాట్లాడుతున్నాడతను కూడా గౌరి. ప్రసక్తివస్తే చౌదరిముందు ఎలా నిల్చో వాలని భయపడిన రాజుకి అతనా విషయాలే తీసుకురాకపోవటం మరింత ఆనందంగా ఉంది.

"ఇంటికప్పుడే పెళ్ళికళ వచ్చే నట్టుంది కదోయ్ రాజూ!" లోపల పొంగ దాచుకోలేక పైకే అనేశాడు చౌదరి.

"ఎందుకు రాదండీ? గోవిందు వసుమతికీ ఎలాగా తొందర్లోనే పెళ్ళిళ్ళవ తాయిగా!" తానూ అతని సరదాను పంచు కుంటూ అన్నాడు రాజు.

"మరి మంగళ సంగతి వదిలేసావేం?" గుట్టుగా అడిగేడు చౌదరి.

రాజేమంటాడోనని మంగళ కిటికీ వెనక పొంచి నిల్చుంది.

"ఆ పిల్లకి పెళ్ళిళ్లు చేయించడమేతప్ప చేసుకోవటం చేతకాదులెండి!" అలా అంటున్నప్పుడు రాజు ముఖం ఎలా ఉందో చూడాలనిపించింది మంగళకి. కాని రాజు వెనుతిరిగి కూర్చునున్నాడు. కాని, చౌదరి ఫకాలున నవ్వేడు.

"ఇది చేసుకొనేదేమిటోయ్! గట్టిగా పట్టుకొని మెడలు వంచి మూడుముళ్లూ వేసెయ్యడమే!" చౌదరి మాటకు రాజు కూడా నవ్వుతున్నాడు.

మంగళ మనసు నెమ్మదించింది.

"రాజూ! మూడు పెళ్ళిళ్ళూ ఒకే పందిరికింద జరగాలి. ఊరు ఊరంతా మార్మోగిపోవాలి. గోవిందు కప్పుడే సంబంధం సిద్ధంగా వుంది " ఇంకా ఏదో అంటూ పొంగిపోతూ చౌదరి చెప్పుకు పోతూంటే, పొంచి వింటూన్న మంగళని చెవి పట్టుకుని వెనక్కి లాగేడు గోవిందు, చెప్పు మనబోతే 'ఇష్' అని నోరు మూస్తూ.

"ఇప్పుడు చెప్పు కృష్ణ ఎలా ఉంది?"



అన్నాడు చెవివదలి. అంత వరకూ రహస్యంగా మాట్లాడడానికతనికి సందు దొరకలేదు.

ఓ ప్రక్క భోజనాలు సిద్ధమౌతూంటే అమెరికా నుండి వచ్చిన అన్నగారికి 'అయ్యో మళ్ళీ ఇండి ూలో పడ్డామే!' అన్న బాధ కలగ ండా ఉండటంకోసం భోజనం దగ్గర లాంటి ఏర్పాట్లు చెయ్యాలా అని చూస్తూంది వసుమతి.

"ఎలాంటి అవాంతరాలొచ్చినా, ఇంత వరకూ నీ మది ఆశతోటే పాపం బతుక్కొస్తూంది. ఇకపై ఏమిటవుతుందో తెలియదు మరి!"

"అంటే?" ఆశ్చర్యంగా అడిగాడు గోవిందు.

"ఇప్పుడు నాన్న చెప్పిన మాటలు వింటే నాకు భయంగా వుంది. పొన్నవలస జమీందారు నీకు పిల్లనిస్తామని వచ్చారట. చూడబోతే 'నాన్నకి నచ్చినట్టే కనిపిస్తూంది. ఏం జరుగుతుందోమరి—"

"మంగళా! ఎక్కడికి పోయావే?" డైనింగ్ టేబిల్ దగ్గర్నుంచి గోల పెడుతూంది వసుమతి.

అంతా భోజనానికి కూచున్నారు. వంటవాడు పాపయ్య, గోవిందు వస్తున్నాడని, వసుమతి కుట్టింపించిన బట్లరు డ్రెస్‌లో ఇమడలేక నానా అవస్థాపడుతూ వడ్డిస్తున్నాడు.

"ఇదేమిటిరా ఈ వేషం?" చౌదరి ఆశ్చర్యపోయాడు.

"మన గోవిందు బాబు కోసమని వసుమతమ్మ కుట్టించింది బాబూ!" సంతోషంగా చెప్పేడు పాపయ్య.

"ఏమిటీ? నా కోసమా?" హడలిపోయినట్టు ముఖం పెట్టేడు గోవిందు.

"ఛీ, వూరుకోరా! వాడికి తిన్నగా చెప్పడం రానంత మాత్రాన నువ్వేం వేషాలెయ్యక్కర్లేదు!" నవ్వింది వసుమతి.

"అసలింతకీ ఇన్నాళ్ళుగా అమెరికాలో ఉన్నది నువ్వా, వసుమతా అని అనుమానమొస్తూంది నాకు!" అని రాజు జోక్ చేస్తే ఉబ్బి తబ్బిబ్బయింది వసు.


"ఏరా! యిక నీ సంగతేమిటి? పొన్నవలస జమీందారు నీకు పిల్లనివ్వాలని మహా మోజుగా వున్నాడు. పిల్ల చదువుకున్నది, తెలివైనది, అందమైనదీనూ. ఫోటో కూడా పంపించారు. సాక్షాత్తు పార్వతీదేవిలా వుంది. ఎల్లుండి ఉదయానే, ఎనిమిదిగంటలకు వస్తామని, వీలయితే పెద్దల మధ్య ఓ మంచి మాటాడేసుకుందామని నిన్ననే మనిషిని కబురుపెట్టేరు. నీక్కూడా ఏమీ అభ్యంతరం వుండదన్న నమ్మకంతో సరేనన్నాను. అంచేత "

"నాన్నా! నా పెళ్ళికేంతొందరిప్పుడు?" నోట్లోపెట్టుకున్న ముద్ద మింగలేక, నమ్మలేక అవస్థపడుతూ అడిగాడు గోవిందు.

"ఏమన్నావ్? ఇన్నేళ్ళొచ్చి, ఇంకా తొందర్లేదూ?" గదిమాడు చౌదరి.

"అది కాదు నాన్నా ముందు వసూ పెళ్ళి కాకుండా ..!" గడుసుగా తప్పించుకున్నాననుకున్నాడు.

"అది మాత్రం కాదనెవరన్నారోయ్? నేను 'ఊఁ' అనాలేకాని, దాన్ని చేసు




కుంటామని కోరి అడుగుతున్నారు." నోటినిండుగా నవ్వేడు చౌదరి.

హడలిపోయి చేతిలోని చెమ్చా చటుక్కున జారవిడిచింది వసుమతి.

"అదేమిటి నాన్నా? ఎమ్మే అయితే గాని పెళ్ళి చేసుకోనని చెప్పలా నేనిదివరకే?" గారం కురుస్తూ అంది.

"వూరుకోమ్మా పెళ్ళికి ఎమ్మేకి సంబంధమేమిటీ? అయినా ఈ కాలం వాళ్ళందరికీ ఇదో ఫేషననుకుంటాను. 'పెళ్ళి' అనేసరికల్లా పెద్ద సన్యాసిపోజులు కొట్టి, గుట్టుచప్పుడు కాకుండా ఎవర్నో పెళ్లాడేయటం, కొండొకచో, అది కూడా లేకుండా పిల్లల్ని కనేయటం. నా దగ్గర లాంటి వేషాలు పనికిరావు. నేను చెప్పినట్లు మీరు వినవలసిందే తెలిసిందా?"

చౌదరి ధోరణికి గోవిందుకి, వసుమతి కంఠంలో నీళ్ళు కూడా దిగటం మానేసాయి.

"ఆఁ చూడు రాజూ! ఎల్లుండి తెల్లారితే వాళ్ళంతా వస్తున్నారు. మంచి జమీందారీ కుటుంబం వాళ్ళది. ఏర్పాట్లవీ బ్రహ్మాండగా చేసి, బాగా మర్యాద చెయ్యాలి. ఈ రెండు రోజులూ నువ్వు కూడా ఇక్కడేవుండాలి" అన్నాడు చౌదరి.

భోజనాలు ముగిసాయి. చౌదరి, రాజు చాలా ఆనందంగా వున్నారు. తాంబూల సేవనం చేస్తూ చదరంగంలో పడ్డారు.

* * *

గబగబా నాలుగు పంక్తులు రాసేసి



కవరులోపెట్టేడుగోవిందు. "మంగళా! చిన్న ఉపకారం. ఇదెలాగైనా కృష్ణకిచ్చి వస్తావా!" నెమ్మదిగా ప్రాధేయపడ్డాడు.

"ఓ హో! - రాయబారమా -గోవిందూ నాకిక చాలా భయంగా వుంది.ఎవచెప్పనని నీకు మాటిచ్చాను కదా, అని న్నిమ్మా నోర్మూసుకుని వున్నాను. కాని, స మోసం చేస్తున్నట్టే తోస్తుందిదంతా. ఈ ముసుగులో గుద్దులాట మంచిదని చడంలేదు." స్థిరంగా అంది మంగళ.

"ఏం చెయ్యమంటావు. మరో మార్గం ను. నాన్న మాటలు విన్నావుగా?"

"నువ్వు విదేశాలు కూడా వెళ్ళొస్తున్నవు. ధైర్య సాహసాలు ఎక్కువవుతాంమో ననుకున్నాను. నా అంచనా ప్పన్నమాట!"

"అంత మాత్రాన నేను పిరికివాడినను కు మంగళా! ముందుగా తెలిస్తే చాలా సాభాసవుతుందిప్పుడు. పెళ్ళయిపోయాక ాన్నేమీ చెయ్యలేరు. లేకపోతే, నాలుగు కేకలు వేస్తారంతే. అందుకే రేపు రాత్రి ల్లా కృష్ణని సిద్ధంగా వుండమను. ఎల్లుండి రిజిష్ట్రారాఫీసులో పెళ్ళి చేసుకొని వెంటనే తిరిగి ఇక్కడికే వస్తాం. ఈలోగా వచ్చిన వాళ్ళు వాళ్ళ మానాన పోయారా సరేసరి, లేదా మమ్మల్ని చూడగానే పోతారు. ఇంకేమీ గొడవ ఉండదు."

"ఒద్దొద్దు అలావద్దు ఇంకేమైనా ఆలోచించు!"

"ఇక ఆలోచించేదేమీ లేదు. ఇదొక్కటే సరైన పద్ధతి. ఈ పెళ్ళి జరగాలంటే మరో గత్యంతరం లేదు. ఏ కారణం చేతనయినా రసాభాసయిందా కృష్ణ ఉరేసుకు చస్తుందని నువ్వే చెప్పేవు. వెళ్ళిరాముందు. ప్లీజ్!" అంటూ గెడ్డం పట్టుకు బ్రతిమాలేడు గోవిందు.

కృష్ణవేణి పరిస్థితి జ్ఞాపకం వచ్చేసరికి మంగళ నోరు మూతబడింది.

విధిలేనట్టుగా ఉత్తరం అందుకుని, నెమ్మదిగా ఎవరికీ తెలీకుండా బయట పడింది. వెళ్ళినంత ఆత్రంగానూ తిరిగి వచ్చింది కూడా.

"ఏం .ఏమయింది? ఏమంది కృష్ణ?" అంటూ ప్రశ్నలు కురిపించాడు గోవిందు.

"ఏమనాలో అదే అంది. గోవిందూ! కృష్ణకి నీ మీద కావలసినంత నమ్మకముంది, గౌరవముంది. కాని, నీ భార్యగా తప్ప మరొకలా ఈ పాలెం పొలిమేరలు దాటలేనంది. అసలే హీనంగా చూడబడుతూన్న వాతావరణంలో పెరిగి, అలా లేచి రావడానికి మహాపరాధం చేసినట్టుగా ఉందట. అంచేత తన మనస్సంతృప్తికోసమైనా సరే, తను తల్లిగా చూసుకునే సర్వమంగళాదేవి సన్నిధిలో మెడలో పసుపుతాడువేసి, భార్యగా నీ వెంట తీసుకు వెళ్ళమని బతిమాలుకున్నానని చెప్పమంది. అటుపై నీ యిష్టం!"

గోవిందు కాసేపు దీర్ఘంగా యోచించాడు. ఓ నిశ్చయానికొచ్చి బింకంగా తలాడించి, మంగళ చెవులో ఏదో చెప్పేడు.

* * *

మర్నాడు అర్ధరాత్రి సమయంలో సర్వ

మంగళాదేవి గుడిముందు—

"నాకు బయమేఁస్తంది. సావీఁ!" భయం నటిస్తూ దూరంగా జరిగిందిపాలేరు అప్పిగాడి పెళ్లాం నూకాలు.

"పిచ్చి నూకాలూ! నేనుండగా భయమెందుకే?" అంటూ మత్తుగా దాని చెయ్యి పట్టుకు లాగుతున్నాడు రంగనాధం.

"రెండు కళ్లిప్పదీసుకుని మంగమ్మ నన్నే చూస్తన్నట్టుంది."

"ఎవరా? మంగళా!" అదిరిపడ్డాడు.

"ఆ మంగమ్మకాదు సావీఁ— అమ్మోరు— మంగమ్మతల్లి" అంది మరింత భయంగా గుడ్లు తిప్పుతూ.

"అంతేకదా! ఈ మంగమ్మ వట్టి బొమ్మనే నూకాలూ! మరేం పరవాలేదు. చూస్తే చూడనీ, అవి రాతి కళ్ళు. రాతి చెవులు. చూడలేవు వినలేవు. ఒకవేళ చూసినా, విన్నా కూడా నోట్లో నాలిక లేదుగా రా, మరీ!" అని మళ్ళీలాగేడు.

"మావోడు లేచి చూసిండంటే నా పేనం పోతాది!" అని మళ్ళీ దూరం జరిగిందది.

'దెయ్యంముండా! నీ నసుగుడుకి విరుగుడు నాకు తెలుసులే!' అనుకుంటూ జిగజిగ మెరుస్తూన్న ఓ పొళ్ళ నెక్లేసు జేబులోంచి తీసి చూపించాడు రంగనాధం.

నూకాలు కళ్ళు మెరిసాయి.

"నీ మనసు ఎన్నముద్ద సావీఁ!" అంటూ మెల్లగా దగ్గరికి చేరింది. నెక్లేసు మెడలో పడింది ఎంత వేగం ఇంటికి పోయి అద్దంలో చూసుకుంటానా! అని తహతహలాడుతూంది నూకాలు మనసు.

ఎక్కడ పండాకురాలినా, ఎండాకు చప్పుడయినా, హడిలిపోయి నాఁ వేపులా చూస్తున్నాడు రంగనాధం.

కనుచూపు మేరలో చిన్న వెఁ కనిపిస్తూంది. తెల్లవారు ఝామున బ కెళ్ళవలసిన వాళ్ళు ఒంటెద్దుబళ్ళలో ఁ ళప్పుడు, ఆ దావంట వెళ్ళటం మామూ

"నానెల్తాసావీఁ!" అని దిగ్గున లేచి నూకాలు.

"ఉండుండు!" అంటూ జాగ్రత్త రెండు చేతులూ దాని మెడమీద వే నెక్లేసు కొొక్కెం తప్పించేశా రంగనాధం.

"పెద్దోరికిది నాయవేఁనా?" నీరుక పోయి ఏడుపు ముఖం పెట్టేసిందది

"ఛ ఛ వూరుకోవే. ఇది నీ మెళ ఎప్పుడు పడిందో అప్పుడే నీదం పోయింది. నా దగ్గరుంటేనేమిటి? నీ ద రుంటేనేమిటి? కాని నీ దగ్గరుంటే చూసి వాళ్లు నలుగురూ అనుమానిస్తారు ఇంఁ విలువైన నగ నీ దగ్గరకెలా వచ్చిందానని అప్పిగాడికి తెలిసిందంటే సున్నంలో కెముకలు లేకుండా విరగదంతాడు. ! మంచికే చెప్తున్నా—ఇదుగో వెంటనే ! ఖర్చుకి పనుకొస్తాయి. ఈ రెండు రూపా యలూ దగ్గరుంచుకో వెళ్ళిరా మరి!" జేబు లోంచి ఇన్ని చిల్లరడబ్బులుతీసి గుప్పెట్లో పోసి "ఊఁ ఊఁ పో పో మరి ఎవరో వస్తున్నారు!" అని తొందరపెట్టి తగిలేసాడు.

అలా ఆ నెక్లేసు ఎందరి మెడల్లో అమిరి, మళ్ళీ రంగనాధం జేబులోకి పోతూందో తెలియని నూకాలు అమాయకంగా 'అదీనిజవేఁ' ననుకుంటూ తన గుడిసెవైపు జారుకుంది. రంగనాధం



నెక్లేసు జేబులో పెట్టేసుకుని తృప్తిగా వూపిరి తీసుకున్నాడు.

ఈసారి ఆ వెల్తురు బాగా దగ్గరవుతూంది. అది లాంతరని తెలుస్తూంది. ఎండాకులు గలగలలాడుతున్నాయి. కాని ఎద్దు ండి మాత్రం కాదు. ఎవరో ునుషులే వస్తున్నారు. చెట్టు చాటుకి రి కళ్ళు చికిలించి పరీక్షగా చూసేడు. కటి రెండు మూడు నాలుగు ఆకారాలు! ఎవరు చెప్మా? అరే మంగళ!' మంగళని ుందు సులువుగా గుర్తుపట్టేడు. రెండో కారం 'మనకోవిలపంతుల్లా ఉన్నాడు!' ునుకున్నాడు

ఇంకొంచెం దగ్గరయారు వాళ్లు. 'వాడు ొదరిగారి గోవిందు. మరి ఆ పక్కనెవరు ెప్మా! మాణిక్యం కూతురు కృష్ణవేణిలా ంది! అదన్నమాట కథ ఇప్పుడర్థమైంది!' ల తాటించాడు

కోవిల పంతులు 'గుడితలుపులు తెరి ాడు. మిగిలిన ముగ్గురూ మౌనంగా ఇటూ ఆటూ నిల్చున్నారు పూజారి ప్లాస్టిక్ బుట్టలోంచి ఏవేవో వస్తువులు తీసి పళ్లెంలో పెడుతున్నాడు. బొడ్లోంచి ఏదో ఊడదీసి 'శుక్లాంబరధరం విష్ణుం''—అని ప్రారం ంచాడు తన సహజకంఠతో.

"ష్! పంతులుగారూ! మెల్లగా!" అని నోరు నొక్కాడు గోవిందు గాభరాగా టైము చూసుకుంటూ. మంగళ మాటిమాటికీ బయటకొచ్చి భయం భయంగా ఇటూ అటూ చూసి వెళ్తూంది.

"ఓహో! మరేం? దీల్లోకూడా దీని ఆధ్వర్యమేనన్న మాట! రాజు లేకుండా ఇది ఒక్కర్తె రావటంలోనే తెలుస్తూంది ఇదెంత లోపాయికారి వ్యవహారమో—నాకు పెళ్ళి చేస్తుందట! కానీ, కానీ, దీనికి నేపెళ్ళి చేయలేనూ?" ఉల్లాసంగా మీసం మెలేసుకున్నాడు రంగనాథం.

"పంతులుగారూ! మీకు వచ్చును కదాని ఇప్పుడా మంత్రాలన్నీ ఏకరువు పెడుతూ కూచుంటే ఎక్కడవుతుందండీ? మేమింకా నడిచి స్టేషనుకి వెళ్లాలి కూడానూ—మంగళసూత్రం కట్టేప్పుడు చదవ్వలసినదేదో వేగం కానివ్వండీ!'' అంటూ పంతులు చేతుల్లోంచి మంగళ సూత్రాలు లాక్కున్నంత పని చేశాడు గోవిందు.

"మాంగల్యం తంతునా నేన " చకచకఅందుకున్నాడు పంతులు కృష్ణవేణి మెడలో మూడు ముళ్లూ పడ్డాయి. ఇంకే ఆర్భాటాలూ లేకపోయినా కొత్త బట్టలూ, పూలదండలే వధూవరులకు కావలసిన కళ తీసుకొచ్చాయి. హారతి తీసుకుని సాష్టాంగ నమస్కారం చేశారిద్దరూ—పంతులు అక్షతలు జల్లాడు

ఆనందంతో తల మునకలౌతున్న కృష్ణవేణి కన్నీళ్ళతో మంగళ వద్ద వీడ్కోలు తీసుకుంటూంది.

"పంతులుగారూ! నే చెప్పిందంతా అర్థమైందిగా—నేను తిరిగి వచ్చేవరకూ మూడోకంటి వాడికి తెలియకూడదీ సంగతి. జాగ్రత్త!" అని మెత్తగానే హెచ్చరిస్తూ, మంగళకేసి తిరిగాడు

"వెళ్ళొస్తాం మంగళా! నీ సహాయం



దాసరి నారాయణరావు దర్శకత్వంలో కె. రాఘవ నిర్మించిన 'తూర్పు-పడమర'లో శ్రీవిద్య, నరసింహరాజు.

జన్మలో మరిచిపోము. నాన్న మళ్ళీ గుమ్మం తొక్కనిస్తే, నీ పెళ్ళికి పెత్తన మంతా నాదేలే—పద కృష్ణా!" అంటూ కృష్ణవేణి భుజం చుట్టూ చేయివేసి నడిపించుకు వస్తున్నాడు గోవిందు.

పంతులు యథాప్రకారం తాళం బిగించి వెళిపోయాడు.

"నీసాహసం ఇంతవరకూ చేయించిన పని బాగానేవుంది కాని ఇందులో నా ప్రమేయమున్నట్టు ఏమాత్రం బయట పడినా నా జీవితమే వర్థమైపోతుంది. ఆసంగతి గుర్తుంచుకుని, వీలయినంత త్వరగా రా!" అని సాగనంపింది మంగళ.

"అరె, నాకింతగా చెప్పాలా మంగళా? నువ్వు తొందరగా ఇంటికి వెళిపో— జాగ్రత్త! నాగురించి నీకే మాత్రం తెలిసినట్టుండకు" అనేసి కృష్ణవేణిని తోడ్చుకుని, చకచకా అడుగులేస్తూ, స్టేషను దారిపట్టేడు గోవిందు.

మంగళ కనులు మూసుకుని, రెండు చేతులూ జోడించి అమ్మవారికి నమస్కారంచేసి, వెనుతిరిగి చీకట్లో కలిసిపోయింది.

రంగనాథం ఒక రసవత్తరమైన నాటక ప్రదర్శన చూసినవాడిలా



సంతృప్తిగా, సంబరంగా చెట్టుచాటునుంచికదిలాడు.

ఈ లీలా నాటకాన్నంత టినీ ఆడిస్తూ, వినోదిస్తూన్న సర్వమంగళాదేవి, ఏమీ ఎరగనట్టు ఎప్పటిలా చిరుదరహాస వదనంతో చూస్తూనే వుంది.

*  *  *

తెల్లవారింది. వసుమతి బొమ్మలా లంకరించుకుని పెళ్ళి సందడంతా తెచ్చేకుని చెడ తిరుగుతూంది. రాబోయే య్యంకుడు జమీందారు అందుకు తగ్గ కోదాలో ఏర్పాట్లన్ని చేయించి హుం గా కూచుని చుట్టముట్టించి, ప్రక్కనే గాచ్చున్న రాజుతో లోకాభిరామాయణం పారంభించాడు చౌదరి

"మంగళా, ఏఁవిటా మొద్దునిద్దర? ‌త్రల్లా ఏంపాటు పడుతున్నావ్? లే, లే, ళ్ళివారొచ్చే వేళకూడా దగ్గరవుతూంది. ఒగిలిన కలలు రాత్రికందుగానిలే. లేచిరా ేగం!" అని కుదుపుతూంది వసుమతి.

తెలివి రాగానే మళ్ళీ గుండెల్లోంచీ ఒణుకు ప్రారంభమైంది మంగళకు. నిద్ర లేమికి కళ్లు కరకరలాడిపోతున్నాయి. ఏమీ ఎరగనట్టుండడానికి వీలయినంత ఎద్ధకం పులుముకుంటూ లేచి చూడబోయే సరికి, గోంచు రాత్రి పడుకున్న గదివేపే వెళ్తూంది వసుమతి.

'వీడింకా నిద్ర పోతున్నాడన్నా అర్థముంది మరి అమెరికా వాళ్ళకి మనరాత్రి పగలుగా! అలవాటు ప్రకారం వీడికి రాత్రి నిద్ర పట్టివుండదు. అయినా, ఓమూల పెళ్ళి వారొస్తూంటే నిద్రపోతే ఎలా?' అనుకుంటూ, గది తలుపులు తోసింది.

ఇవతల మంగళ గుండెలో రైళ్లు పరుగుత్త నారంభించాయి. "అరె, ఫారిన్ వెళ్ళొచ్చినా పాలెం బుద్ధులు పోలేనట్టుందే వీడిలోంచి. ఎవరికీ తెలియకుండా, ఏ తెల్లవారుఝామున లేచిపోయాడో ఏమిటో."

అని నవ్వుకుంటూ బయటకు వచ్చి కేశవులు తాత నడిగింది. నేను చూడలేదన్నాడుతాత. ఎవర్నడిగినా అదేమాట.

"రాజూ, వాళ్ళొచ్చే వేళయిపోతూంది. వీడెక్కడికి పోయాడో ఏమో, కాస్త అలా చూసొస్తావూ?" కంగారు పడుతూ అన్నాడు చౌదరి

"అవును రాజూ! అనుకున్న వేళకి వాళ్లు కాస్తవచ్చేసి, మనవాడు కనిపించక పోతే, అమెరికా వెళ్ళొచ్చిన వీడికి పంక్చుయాలిటీ, మానర్స్ లేవనుకోరూ వాళ్లు. ప్లీజ్, తొందరగా వెళ్ళిరద్దూ!" అని మరింత తొందరపెట్టింది వసుమతి.

వసుమతి హడావిడికి, మాటల ధోరణికి, నవ్వుకుంటూ చెప్పులేసుకుని బయల్దేరాడు రాజు.

మరో అయిదు నిమిషాల్లో పడవంత కారొచ్చి గేటుముందరాగింది కంగారు నణుచుకుంటూ భుజంమీద జరీకండువా నేలపారాడుతుంటే హుందాగా ఎదురు వెళ్తున్నాడు చౌదరి.

"మంగళా, ఆకారు చూసేవా? దాన్ని ఇంపాలా అంటారు. అది విదేశీ కారు."

కొంపలంటుకున్నట్టో మూల హడలి చస్తూంటే ఆ 'ఇంపాలా' ఏమిటో మంగళ తలకెక్కటం లేదు. అయినా వసుమతింకా చెప్పుకుపోతూనే వుంది.

"ఈ మధ్య జగదీశ్ ఇలాంటి కారే కొన్నాడు. అం బాగా ఉన్నవాళ్ళేలే నాన్న ఏ విషయంలోనూ అడ్డుపెట్టే అవకాశం లేదు."

వసుమతి మాటల్తో మరింత తలపో టొస్తూంది మంగళకి.

జమీందారు, అతని బృందమంతా వచ్చి ముందు హాల్లో కూచున్నారు. సూటూ, బూటూతో దర్జాగా కాకుండా, నైట్ డ్రెస్‌తో వీధి తోవంట గోవిందు వాళ్ళముందు నుంచే వచ్చేస్తాడేమోనని. పెరటిగుమ్మం దగ్గరే కేశవులు రాతని కాపుంచింది వసుమతి. నిముషాలమీద నిముషాలు దొర్లిపోతున్నాయి!

తెల్లారి లేచి పక్కమీద కృష్ణవేణి కనపడక, ఇల్లూ-వాకిలీ కలయదిరుగుతూ, వెర్రెత్తిపోతూన్న మాణిక్యానికి కిర్రెత్తించి అప్పుడే వస్తూ రాజుకి ఎదురు పడ్డాడు రంగనాథం. తన కొడుక్కి పిల్ల నివ్వమన్న చౌదరికీ, జమీందారికి కూడా ఎలాంటి అవమానం జరిగినా చూడాలనే ఎప్పట్నుంచో ఉబలాటంగా ఉందతనికి.

"నువ్వొచ్చే తోవలో గోవిందెక్కడన్నా కనిపించాడా బాబాయ్?" రాజే అడిగాడతన్ని.

"ఏమిటోనురా బాబూ! నాకదే అర్థమయి చావకుండా వుందీ! అయినా, నాకు నమ్మబుద్ధి కావటం లేదనుకో." చూచాయగా వదిలాడు.

"ఏమిటీ? ఏమయిందీ?" ఆత్రంగా అడిగాడు రాజు.

"ఎవరో అర్థరాత్రి వేళ చూసే మంటారు. మన గోవిందు, ఆమాణిక్యం కూతురు-అదే ఆ'సానిపిల్ల' కృ లేదూ? దాన్ని రాత్రి ఆ అమ్మవారి పెళ్ళి చేసుకున్నట్టు. మన మంగళే పెద్దరికం వహించిందట. రాత్రికి వాళ్ళిద్దరూ స్టేషనుకే వెళ్ళిపోయారట. ఎక్కడేనా జరుగుతుందంటావా? ఓ ఏదో వ్యామోహంలో గోవిందు పని చేయబోయాడే అనుకో! మ తెలిసికూడా చౌదరికి చెప్పకు ఉంటుందా? అహఁ—మాటొచ్చింది నని చెప్తున్నాను. కూమ్మిదపడిన ర్నుంచీ అతని దయాదాక్షిణ్యాల పెరిగిన పిల్లకదా! అసలందుకే నేన్న లేకపోతున్నాను సుమా! అదంత 'క ష్నురాలు' అనుకోలేకపోతున్నా పాపం, వాస్త తొందరపాటు, వగై బుంటే ఉండొచ్చు కానీ. ఏమంటావ్ అంటూ అతిచాకచక్యంగా మంగ ముద్దాయిగా రాజు మనసులో నిలబెట్టే తప్పుకున్నాడు రంగనాథం.

సందట్లో సందడిగా మంగళకికూ 'తగినశాస్తి' అనుకున్నాడు.

దిగ్భ్రమ చెందిపోయాడు రాజ అంటే? తన దగ్గర అమాయకం తలూపుతూనే, మంగళ తన హెచ్చరి లేమీ ఖాతరు చెయ్యడం లేదన్నమాట అతని రక్తం ఉడికిపోతూంది

* * *

అదే సమయంలో గంపగంగారమ్మ జుట్టు విరబోసుకుని శోకాలు పెడుతూ చౌదరి ఇంటి ఆవరణలో ప్రవేశించిం మాణిక్యం. మంగళ పైప్రాణాలు పైనే పోయాయి. ఆ దృశ్యం చూడగానే.



"నా కొంప కూలి పోయింది బాబూ! అన్నే యమై పోయాను. మీ అబ్బాయిగారు మా పిల్లని లేవదీసుకు పోయాడు చౌదరిబాబూ! మీ వంటో లికి ఇది న్యాయమేనా?" అని గోల ప్రారంభిం

దరికి ఏమీ అర్థం కాలేదు.

ఏయ్ మానిక్యం! నీకేటి పిచ్చా? ? అవతల పెద్దమనుషులు వున్నారు, ఏవేటి మద్దిలం ఎలిపో — ఎలిపో దిక్కడ్నుంచి" అని పాపయ్య యుతున్నాడు,

మాణిక్యం కేకలతోపాటు సన్నని ఏకూడా ప్రారంభించింది,

వీధి వాకిట్లో జరుగుతూన్న ఈ గడ కి, వెనకవేపు నుంచి వసుమతి, వులు ఇంట్లో పనివాళ్ళు అంతా పరు గొస్తే, ఏంటో చోద్యం చూద్దామని మీద నుంచి మరికొందరు ఇంట్లో వేశించారు.

మాణిక్యం పెళ్ళివారికేసి తిరిగి చెప్ప ప్రారంభించింది. "చూడండి బాబూ! బ్బనోళ్ళెన్ని చేసినా సెల్లుబాటవుతుంది. ు తగు మనుషులు మీరు సెప్పండి. ప్పా చెయ్యకుండా, గుళ్ళో పెళ్ళిచేసు ి, నా పిల్లని లేవదీసుకు పోడానికీరికేట కారం?"

"ఛట్! నోర్మూసుకు వెళ్ళవతలకి — రిగురించి మాట్లాడుతున్నావో తెలుసా?" ంటూ వచ్చి ప్రతిఘటించింది వసుమతి.

"మీ అన్న గురించే తల్లీ! నా మాట బద్దమయితే కోవిల పంతులుగార్ని పిలి పించండమ్మాయిగారూ! అంత వరకెం దుకు? మంగమ్మిక్కడే ఉండాల పిలం డిటు" రెచ్చిపోతూంది మాణిక్యం.

లోవసారాలో మంగళ గోడకతుక్కు పోయింది. కత్తివేటుకి నెత్తురు చుక్క లేదు ముఖంలో. రాజు కూడా అప్పుడే వీధులోనుండి వస్తూ మంగళకేసి తినేసే టట్టుగా చూసాడు.


జమీందారుకి, అతని అనుచరులకి సంగతంతా పూర్తిగా అర్థమైంది.

"ఛీ—ఛీ—ఎంత అమర్యాద! ఎంత అమర్యాద!" ఛీత్కరించుకుంటూ లేచాడు పొన్నవలస జమీందారు.

"నేను ముందే చెప్తే విన్నావా? బావా! అందుకే వంశమర్యాదలు తెలుసుకుంటే గాని ఇలాంటి విషయాల్లో దిగకూడ దంటారు. అసలీపాలెం వాళ్ళ చరిత్రలన్నీ ఇలాంటిలా ఉన్నాయని, మునసబు కొడుకు సంగతి తెలియగానే నేచెప్ప లేదూ. అయినా నిన్నింకా ఏదో భ్రమ వదల్లేదప్పటికి - ఇప్పటికైనా నిజం బైట పడింది. అందుకు సంతోషించు. పద పోదాం" అని బావగారిని తీసుకుని విస విసా కారు దగ్గరికి నడిచాడతని బావ మరది.

చౌదరి స్థాణువులా నిల్చునే ఉన్నాడు. అతని నోట ఒక్కమాట కూడా రాలేదు. మాణిక్యం మంగళ పేరెప్పుడయితే చెప్పిందో, వసుమతికీ, చౌదరికీ కూడా అప్పుడే నిలువుగుడ్లు పడ్డాయి.

"ఏమే మంగళా! అసలేం జరిగింది?




అది చెప్తూన్నదంతా నిజమేనా?" లోపలి కొచ్చి భయంగా, కొంచెం గుట్టుగా అడిగింది వసుమతి.

మంగళ ఏమీ మాట్లాడలేదు.

చౌదరి కుర్చీలో జారిపోయి, కళ్ళు మూసుకుని. తలపట్టుకు కూర్చున్నాడు.

వసుమతి భయపడింది. బయట నుండి వచ్చిన వాళ్ళకి సమాధానాలు చెప్పలేక కేశవులు సతమతమవుతున్నాడు.

వసుమతి మాణిక్యాన్ని వారగా పిల్చింది. "చూడు మాణిక్యం. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు గొడవ పడి ప్రయోజనం లేదు" అందో లేదో సర్రున లేచింది మాణిక్యం "ఎందుకు లేదు? ఏలంత పిల్ల నింతదాన్ని చేసి దాని చేతుల్లోనే బతకాలనుకుంటే, ఇలా చేసినందుకు గొడవ పెడతానా' పెట్టి తీరుతానా!"

"అదంతా తర్వాత ఆలోచిద్దా
ముందు నాన్నగారి పరిస్థితేమీ బాగాలే
దయచేసి నువ్వింటికెళ్ళు" బ్రతిమా
తూనే వెనక తోవంటబయటకు నెట్టిం
మాణిక్యాన్ని వసుమతి.

చౌదరి మెల్లిగా కళ్ళు విప్పేడు. ఎ
రుగా వసారాలో మంగళ గోడకానుకుని
నిలబడి బిక్కు బిక్కుమని చూస్తుంది.
కోపోద్రేకంతో అతని పళ్ళు పటప
లాడేయి. ఈ జరిగిన రహస్య చర్యలో
మంగళ చెయ్యి కూడా ఉంది తనకే ఎప్
తెలియలేదు. తెలిసి కూడా మంగ
చెప్పింది కాదు ఏ మాత్రం చూచాయగ
ఈ విషయం తెలిసి ఉన్నా ముందే మేలు
కునే వాడు. కనీసం పొన్నవలస జమీం
దారు, అతని పరివారంచేత, ఇందిర
ముందు అంత హీనమైన మాటలనిపించు



కునే పరిస్థితి వచ్చేదికాదు. చౌదరికి అన్నిటికంటే వాళ్ళ చేత మర్యాదలేని వంశం అనిపించుకున్నం దుకే పొడుచుకు చావా లనుంది.

"దయ్యమా! పోవే నా కళ్ళముందు నుంచి పో దు!" పిచ్చివాడిలా గట్టిగా అరిచాడు. గళ ఆర్చిప్పల్లాంటి కళ్లెత్తి బెదురుగా ి, అలాగే నిలబడింది.

"నాన్నా!" భయంగా వెనుకనుండి ్ర భుజంమీద చేయివేసింది వసు

"వదులు నన్ను! దీని ఆగడాలకు తూ పొంతూ లేకుండా పోతూంది. కపై దీని ముఖం చూడదలచుకోలేదు. మ్మను ముందుదాన్ని.ఎదురుగా ఉండొ ) చెప్పు!" రెచ్చిపోతున్నాడు చౌదరి

మంగళ కదలలేదు

"ఏమిటామిడిగుడ్లు! ఆయన చెప్పిన ాట వినిపించిందా లేదా?" ఖంగుమంది జు కంఠం తుర్రున తూనీగలా బయ కు పరుగుతీసింది మంగళ.

"అయిపోయింది రాజూ! నా పరువు ా ర్తిగా గంగలో కలిసిపోయింది. ాడిలా చేస్తాడని, ఎప్పట్నుంచో దీనికొక ్రాను కూడా వేసుకున్నారని నేను గ్రహించనైనాలేదు. విన్నావుకదా? ఆ ఃమీందారన్నమాట సువ్వూ. చెవులారా ఎన్నావుకదా! నన్నేం చెయ్యమన్నావో చెప్పింక!" అంటూ ఉన్మత్తుడిలా ఊగి పోతున్నాడు.

'నా అంచనా తప్పు కాకపోతే వస్తున్న సుడు కూడా ఒక దొరస్సాన్ని వెంట బెట్టుకు రాకపోతే చూడు వాడు!' అని అప్పుడేదో నోటి కొచ్చిన మాటాడేసిన వసుమతి కూడా, గోవిందు ఇచ్చిన ఈ 'షాక్' నుండి ఎంతకీ తేరుకోలేక పోతూంది. ఆ రోజు మంగళకు తన మధ్య జరిగిన సంభాషణ, మంగళ కన్నీళ్ళ పర్యంతం అవటం. అన్నీ జ్ఞాపకాని కొస్తున్నాయి.

"వాడేదో వ్యామోహంలో పడి ఇష్ట మొచ్చినట్టు వ్యవహరించాడనుకో! తెలు సుండి కూడా 'ఇది' నాతో ఎందుకు చెప్పకపోవాలి రాజూ?అయినా నా రోజులు బాగులేనప్పుడెవరి ననుకుని ఏం లాభంలే? ఇలాంటి దౌర్భాగ్యం పడుతుందని ముందే తెలిసికాబోలు, 'ఆమెగారు' ముందుగానే తన త్రోవ చూసుకుంది.'' అంటూ పసి వాడిలా కన్నీళ్ళొత్తుకున్నాడు చౌదరి.

మేడమెట్ల మీద ఓ వారగా చింతా క్రాంతురాలై కూచుంది వసుమతి.

"బాబూ'' పాపయ్య మెల్లగా పిల్చాడు. చౌదరి వినిపించుకోలేదు. మళ్ళీ పిల్చాడు "రెండు జాములవుతంది" అన్నాడో లేదో తాడెత్తున లేచాడు. "అయితే ఏం చెయ్యమంటావురా గాడిదా! నా ప్రాణానికి గ్రహాల్లా దాపురించా రందరూ!" అని అనువుగా దొరికిన పాపయ్యను కసురుకుంటూన్న వేళకి గుమ్మంలో టాక్సీ ఆగింది. వచ్చినది గోవిందు కృష్ణవేణి.

"రాజూ! ఆ మహానుభావుడొచ్చి నట్టు న్నాడు. ఈ ఇంటితో ఋణం తీరి పోయింది. దిక్కున్న చోటికి పొమ్మన్నా నని చెప్పెయ్!" అనేసి చకచక తన గది లోకిపోయి తలుపు మూసుకున్నాడు చౌదరి.

(సశేషం)

మి ని క థ

# ముష్టి సిరి

జనరల్‌గా మానవ జీవితం కొత్తదనాన్ని ఆశిస్తూంది. ఆ తనానికి అత్యుత్తమ విలువలను ఆపాదిస్తూ, తనను తానే తెగ పొగుడుకుంటూ, ధైర్యం చెప్పుకొంటూ, అభినందించుకొంటూ సాగిపోతూంది జడత్వనుంచి, స్తబ్ధతనుంచి, నిర్లిప్తత నుంచి, బయటపడే ప్రయత్నమే—మను గడకు మరో అర్థం!

కాని-ఇవాళ బిచ్చగాడు రేపు బిక్ష ఎత్త కూడదని, కనీసం ఏనాటికైనా ఆ పని మానాలని అనుకోవడంలేదు. వంశపారం పర్యంగా వృత్తి విద్యగా ప్రభుత్వ సదు పాయాలకూ, చట్టాలకూ అతీతంగా బిక్ష టన మన దేశంలో వేళ్ళు పాతుకొని నానా టికీ ఎందుకు ముమ్మరమౌతుందో ఒకతని ద్వారా తెలుసుకొన్నాను.

అతని పేరు ఊదెయ్య. ఊరు మా వూరే. నివాసం బస్‌స్టాండ్‌లో. బస్ స్టాండ్‌లో ఎవరేది మర్చిపోయినా, ఎవరికే అవసరం వచ్చినా, ఆదుకునే ఊదెయ్యంటే నాకు సానుభూతి. తను చేసిన అవసరా నికి ఖరీదు కడితే యమబాధ పడిపోతూ, "మీరు సాకుతున్న కుక్కని బాబూ, కూలీ నాకెందుకు" అంటూ అడుక్కోడానికే వెళ్తాడు. అతణ్ని కూలీగా మార్చాలని నేను ప్రయత్నించడం గమనించి "మీకు తెలీదు బాబూ, బిచ్చగాడు కూలికెగబడితే కూలోడిగతేంగాను? కూలోడు షావుకారు కాలేడుగదా? నాలా మానం సంపుకొనీ అడుక్కోలేడు. నన్నిట్టా బతకనియ్ బాబూ" అన్న ఊదెయ్యలోని వ తత్వం నాకు ముందుగా అర్థంకాలేద

ఎండల్లో, వానల్లో, చలిలో ఎప్పుడేనీ ఊదెయ్య వంటిమీద గోచిత వేరేదీ ఉంచుకోడు.

చలి ముమ్మరమైపోతుంటే, ఊదెం గుర్తొచ్చి, నేను తొడగడానికి యిష్టప ఓ షర్టూ పాంటూ యిచ్చేను.

ఊదెయ్య ముందు తీసుకోలేదు బలవంతంమీద తీసుకొన్నాడు. ఫ లేదు. రాత్రులందు కాస్త వెచ్చగా-నగ్నం వుండేకంటే మేలేగదా? మరునాడు నా గయిదు రోజులు ఏదో ప్రయాణం ఊదెయ్యను చూశ్ళేదు తిరిగొచ్చేసరి ఊదెయ్య-నగ్నంగా కనబడేసరికి-వా రెండిచ్చుకోవాలనిపించింది

ఊదెయ్య నా కోపాన్ని పసిగ "నాకూ తెల్సుబాబూ. ఇయ్యాళా, రేపు బిచ్చగాళ్ళు, బిచ్చగాళ్ళగానే ఉండా ఒడాయిలాగూ, సొక్కా, లేస్కొంటే మారాజుల కడుపు తరుక్కుపోయేదెట్టా దానం చేసేదెట్టా అంగ్గని, అద్గో, కుంటోడి కిచ్చిన," అని చిర్నవ్వుతో చెప్పేడు.

చటుక్కున నాకో భావం స్ఫురించింది ఆదేమిటో చెప్తున్న ఏ ప్రియపాఠకు కైనా నే నిచ్చే బహుమతి బ్రతుకో బంగారు పంట.

—జాతశ్రీ

# ఆత్మసౌందర్యం

## చందుసోంబాబు

ళ్ళిద్దరూ బయటకెళ్ళటానికి రెడీ అవుతున్నారు. నాకు చెడ్డచిరాకేసింది.

ఆవిడ అపురూపంగా వుంటుంది బరాతి బొమ్మలా నాజుగ్గానూ, మలంగానూ వుంటుంది. ఓసారి ఆమె చూస్తే చూపు తిప్పుకోవడం ఎంత మో నాకు బాగా తెలుసు నిజం హ్పాలంటే ఆవిడ అంద చందాలని సి తట్టుకోలేక చిత్రవధకి గురైతున్న అభాగ్యుడిని నేను.

అతను నల్లగా వుంటాడు చూడగానే రణం లేకుండా జుగుప్స కలిగేలా ంటాడు. జుగుప్సనే పదం గురించి హ్నానే కానీ నాకతన్ని చూసేక అదెలా ంటుందో ఆలోచించకుండానే తెలిసింది.

పెళ్ళిళ్లు దైవనిర్ణయాలు అన్న సూక్తి జమనిపిస్తుంది. లేకపోతే వాళ్ళిద్దరూ ర్యాభర్తలు కావడానికి నేను ససేమిరా ప్పుకోను. ఏ రాజభవనంలోనే అవు ాపంగా వుండదగ్గ లావణ్యవతి ఆవిడ.

ఆమె పేరు చంద్ర. అతను బసవ 'జు.

చంద్రని చూసినప్పుడల్లా నామనసు ాలితో నిండిపోతుంది. హృదయం ృందిస్తుంది. చంద్ర ఈ బసవరాజుగాడి ాలిట పడిపోయిందే అన్న దిగులు నాకు ోజు రోజుకీ ఎక్కువైపోతోంది.

అందమైన ఆడది అందమైన మగాడినే కోరుకోవాలి. అది రూలు. వాళ్ళమధ్య సంసార జీవితం ఎలా సాగుతుందో చూడాలన్న ఉబలాటం నాకీ మధ్య ఎక్కువైపోతోంది.

ఒంటిపై నించి జారిపోతోన్న షిఫాన్ చీర పవిటని అందంగా సర్దుకొని మోటర్ సైకిలెక్కి కూర్చుంది చంద్ర.

వాళ్ళుంటున్న ఇంట్లోనే నేనూ ఒక గదిలో అద్దెకుండి చదువుకుంటున్నాను. పరీక్షలు దగ్గర పడుతున్నా చంద్రని గురించిన ఆలోచనలు నన్ను తింటున్నాయి. అయాం గిల్టీ. చంద్ర నా మనస్సులో నిండిపోయింది.

నేను అందగాడ్ని, రచయితని కాలేజీలో చాలామంది అమ్మాయిలు నన్ను లైక్ చేస్తారు.

నాక్లాస్‌మేట్ సుమిత్ర నేనంటే పడిఛస్తుంది. లవ్వుత్తరాలు ధంచి రాస్తుంది

కానీ సుమిత్ర మనస్తత్వం గురించి నాకు బాగా తెలుసు. నాకంటే మెరుగ్గా వున్న వాడు కనపడితే వాడివెంట పడుతుంది. హైస్కూలు చదివేటప్పుడే సుమిత్ర ప్రేమాయణం ప్రారంభించిందని విన్నాను. ఎం. ఎల్. ఏ గారబ్బాయి సూరిగాడిని ప్రేమించానని చెప్పి వాడ్ని ఇంటి చుట్టుతా తిప్పుకొంది. ఆఖరికి నువ్వు



పొట్టిగా వుంటావు. సారీ అందిట. కనక రేపటి రోజున మరో పోట గాడు కంటికి నదరుగా కనబడితే 'సారీ రాంబాబుగారూ, మీరు మ పొడుగ్గా వుంటారు, అని నా చేతిలోనూ చిడతలు' పెట్టగల దీ సుమిత్ర. అందుకే నేను సుమిత్రని పట్టించుకోలేదు.

చంద్రతో నాకీమధ్యనే మాటలు కలిసినయి.

నన్ను మొదటిసారి పిలవడమే ఏకవచనంతో పిలిచింది. అదీ ఒకందుక మంచిదే అనుకున్నాను.

చంద్రకి మొగుడంటే చాలా ఇష్టం ట్టు మాట్లాడేది. అతనింటి కొచ్చేవేళ రవుతోన్న కొద్దీ ఆత్రుత ఎక్కువై పో న్న దానిలా కనబడుతుంది. చంద్ర నటి ుదని నా అనుమానం.

ఓ రోజున చంద్ర అంది.

"వారొచ్చే టైం అయింది. నువ్వు డా రా, కాఫీ ఇస్తాను" అని.

నాకు ఐరావతం ఎక్కినంత సంబరం గి వెంటనే వెళ్ళాను.

ఈజీ చైర్లో కూర్చున్నానే కానీ నా సనంతా అదోలా అల్లకల్లోలంగా వుంది. ం అయిదు దాటింది బసవరాజొచ్చే ం దగ్గర పడుతోంది. అతను రాకుండా ంటే బాగుండని వుంది నాకు.

"ఏమిటాలోచన?" అంటూ కాఫీకప్పు ందించింది చంద్ర.

"ఏంలేదు" అంటూనే కప్పు అందు న్నాను.

నా ఎదురుగా కూర్చుంది చంద్ర.

నా కనిపించింది 'చంద్ర దురదృష్ట ంతురాలు, నాలాంటి వాడికి భార్యగా ుండవలసిన ఈ మనిషి ఎలుగ్గొడ్డుగాడి రమైంది. ఐపిటీ యూ చంద్ర' అని.

"పగలంతా తెగ బోరుకొట్టేస్తోంది. ువ్వు రాసిన కథలుంటే ఇవ్వు. చదివి ్తాను." అంది చంద్ర. "అలాగే," ున్నాను.

అంతలో ఫోన్ రింగయింది. చంద్ర ిత్రంగా రిసీవర్ అందుకుంది. ఏం మాట్లాడిందో ఎవరితో మాట్లాడిందోగాని మొహం అదోలా అయిపోయింది. చంద్ర నిరుత్సాహంగా అంది.

"ఈ మనిషెప్పుడూ ఇంతే! ఏదన్నా ప్రోగ్రాం పెట్టుకున్నప్పుడే ఇలాచేస్తారు."

"ఏమైంది?"

"ఏదో మిషనరీ చెడిందట. రావడానికి ఆలస్యం అవుతుందని ఫోన్ చేశారు"

బసవరాజు ఏదో ప్రైవేటు కంపెనీలో ఇంజనీరుగా చేస్తున్నాడు. ఆ రాత్రి చంద్ర కోపమొచ్చి అతనిపైన విరుచుకు పడుతుందని, మాటామాటా పెరిగి దెబ్బలాడుకుంటారనీ చాలా ఆనందపడ్డాను.

బసవరాజు తొమ్మిది దాటుతుండగా వొచ్చాడు. కానీ నేనాశించినట్టేమీ జరక్కపోవడంతో నాకు వళ్ళు మండిపోయింది. వాళ్ళిద్దరిమధ్య ఏదో పెటకం పెట్టేసి ఇద్దర్నీ విడదీసేయాలన్నంత కోరిక పెరిగిపోతోంది.

"అలసిపోయొచ్చారు.ముందు స్నానం చెయ్యండి," అంటోంది చంద్ర. వీడి శార్థం అనుకున్నాను. మరోగంట తర్వాత ఇద్దరూ డాబాపైకి వెళ్ళడం చూశాను.


నాకు పిచ్చిపట్టేలా వుంది. ఆకాశంలో చంద్రుడు వెన్నెల్ని భూమ్మీద పరిచేసి నాలాంటి అభాగ్యుల్ని చావకొడుతున్నాడు. డాబామీద వాళ్ళేంచేస్తున్నారో చూడాలన్న కోరికతో మెల్లగా మెట్లెక్కాను. నాకు వళ్ళు వేడెక్కిపోయింది.

మెత్తటి పరుపు, దానిపైన మల్లెపువ్వులాంటి తెల్లటి దుప్పటీ, దానిమీద వాళ్ళిద్దరూ

అంతటి మనోహరమైన దృశ్యం చూసేక నాకా సమయంలో కళ్ళెందుకని పేలిపోలేదో అర్థంకాలేదు.

నాకీ రాత్రి నిద్రపట్టదు.

భూలోకంలో యమలోకం!




గదిలో చంద్రని నాతో వూహించు కుంటూ కళ్ళు మూసుకున్నాను

—మర్నాడు ఉదయం ఆలస్యంగా లేవడంచేత కాలేజీ డుమ్మా కొట్టేశాను.

మధ్యాహ్నం పన్నెండవుతుండగా తలుపు తట్టిన చప్పుడై తీశాను.

ఎదురుగా చంద్ర.

నా కళ్ళన్నేను నమ్మలేకపోయాను. చేతిలో స్టీల్ ప్లేటుంది ఆ ప్లేటులో ద్రాక్ష పళ్ళున్నాయి. లోపలికొచ్చి ప్లేటుని మోడా పైనపెట్టింది తను మంచంపైన కూర్చుంటూ—

"గదికి తాళం లేకపోయే సరికి అనుకున్నాను కాలేజీకిడుమ్మా కొట్టావని," అంది. నేను నవ్వేను. ఈజీచైర్లో కూలబడ్డాను.

"పళ్ళు తీసుకో," అంటూ దిండు పక్కగావున్న పత్రికని చేతిలోకి తీసుకు

"ఇందులో నీ కథేమన్నా వుందా" అడిగింది.

"అవును. అన్నాను" అందుబాటులో వున్న ద్రాక్షని చేతివేళ్ళమధ్య పట్టుకుంటూ.

చంద్ర నా ఉనికి మర్చిపోయింది దిండుని సరిచేసి మంచంపైన పడుకుని పత్రికని చదువుతోంది

నాకు మతిపోతోంది. ఇంకొన్ని రోజులు పోతే నన్ను ఎర్రగడ్డ పంపాల్సిందే. (ఎర్రగడ్డలో పిచ్చి ఆస్పత్రి వుంది.)

రాత్రి నేను చూసిన సుందర స్వప్నం నా కళ్ళముందు సజీవంగా కదులుతోంది. మనసు ధైర్యం చెయ్యమని ప్రోత్సహిస్తున్నా అచేతనంగా వుండిపోయాను.

చంద్ర నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ.

"ఛీ కథేం బాగోలేదు!" అంది.

నిజమే ఆడవాళ్ళకి ఆ కథ నచ్చదు. ...కారణంగా నేను రాసే కథలు ప్రేమకి బంధించినవే. అయినా కాస్త రాష్‌గా ...టాయి ఈ కథలో శృంగారం ...ంచి ఎక్కువగా రాశాను.

"రేపు వారు క్యాంపు వెళుతున్నారు!" ...ంది.

"క్యాంపా?"

"కలకత్తాకి కంపెనీ పనిమీద వెళుతు...రు. ప్లేన్లో టిక్కెట్టు రిజర్వు చేశారు!" ...ంది.

ఆ విమానం కూలిపోయి బసవరాజు ...చ్చిపోతే బాగుండును! అన్న భయంకర ...న వూహ కలిగింది.

"నీకు పేకాట వచ్చా?" అడిగింది.

"ఆ!"

"ఆడదామా?"

'ఆడుకోవటానికి పేకాట తప్ప మరే ...టా లేదా' అనుకొంటూ నే___

"ఉ," అన్నాను

"స్టేకెంత?"

"ఎంతైనా ఫర్లేదు. కానీ ప్రస్తుతం నా ...గ్గర డబ్బుల్లేవు. నేను ఓడిపోతే గాత్రం ...డేస్తాను. మీరు ఓడిపోతే మాత్రం నాకు ...బ్బివ్వాలి!" అన్నాను.

చంద్ర కళ్ళు పెద్దవిచేసి చూసింది. ...టు తర్వాత సున్నితంగా పెదవులు ...ంకర్లు తిరిగి పోయేలా నవ్వింది.

"గడుసువాడివే."

మరో పావుగంట తర్వాత చంద్ర వెళ్ళిపోయింది.

ఆడదాని మనసుని చదవడం కష్టమంటారు కానీ నాకు పెద్దగా కష్టపడనవసరం లేదనిపించింది. చంద్రకి నేనంటే ఇష్టం, అని గ్రహించాను

బసవరాజు గాడు వూరెళ్ళిపోతే చంద్రని చేరుకోడానికి పెద్దగా శ్రమ కూడా పడనవసరంలేదు.

అనుకున్నట్టుగానే బసవరాజు విమానంలో కలకత్తా చెక్కేశాడు.

ఆ సాయంత్రం చంద్ర చాలా చిరాకుగా వుంది.

"అలా వున్నారే."

"వార్లేకపోతే నాకు పొత్తిగా తోచి చావదు!" అంది 'అది నిజమైన సమాధానం కాదు. మనసులో వున్న కోరికని నా ముందు చెప్పుకోడానికి సిగ్గుపడి ఇలా డొంక తిరుగుడుగా వుంది కేసు' అనుకున్నాను.

"నీకేమన్నా పనుందా?" అడిగింది చంద్ర.

"ఏం చెయ్యాలో తోచక చచ్చిపోతున్నాను. మీరేం చెప్పినా చెయ్యడానికి రెడీగా వున్నాను," అన్నాను.

"థాంక్స్ ఏదన్నా సినిమాకెళదాం వస్తావా?" అంది.

"ఓ కే"

"నీకు మోటర్ సైకిలొచ్చా?"

"ఆహా!" నాక్కలగబోయే అదృష్టానికి దేవుడికి నిజంగా ఋణపడిపోతాను.

చంద్రని జావాపైన ఎక్కించుకుని థియేటర్‌కి వెళ్ళాను టిక్కెట్లు తనే తీసుకుంది. ఓ మూలగా కూర్చున్నాం.

చంద్రని ఇంత తేలిగ్గా ఇంతవరకూ

భూలోకంలో యమలోకం!




తీసుకు రాగలనని కలలో కూడా అనుకో
లేదు బసవరాజుకి తెలిస్తే కుళ్ళి కుళ్ళి
ఏడుస్తాడు, ముష్పుగాడు. వాడి మోటార్
సైకిల్ నా ఆధీనంలో వుంది రోజూ
వాడు డ్రైవ్ చేస్తుంటే వెనకెక్కి
కూర్చునే చంద్ర ఈ రోజు నా పక్కన
వుంది. నా చూపు తెఱపైకి పోడంలేదు.
చీకటిగా వున్న సినిమాహాల్లో చంద్రని
సొంతం చేసుకోవాలనుంది

చంద్ర నా చెవిలో ఏదో చెప్పి నవ్వు
తోంది.

మధ్య మధ్య చంద్ర ఒళ్ళు నాకు
తగులుతోంది.

సినిమా చాలా త్వరగా అయిపోయింది.

చంద్ర నా చేతిపైన తన చేత్తో
కొడుతూ అంది.

"ఈ పూట హోటల్‌కేం వెళతావు
కానీ ఇంటికొచ్చేయ్."

ఇల్లుచేరాం. ఆ రాత్రి చంద్ర ఇంట్లో
భోజనం చేశాను సిగరెట్ వెలిగిం
కిటికీలోంచి చూస్తున్నాను.

చంద్ర డాబా పైకి వెళుతోంది.

ఆహ్వానం వస్తుందేమోనని చా
సేపు చూశాను అలాంటిదేమీ జరక్క
పోవడంలో నాకు కోపం వచ్చింది

అంతలోనే అనుకున్నాను 'ఆడ
అంత తేలిగ్గా బయటపడుతుందా' అయిన
ఇంతకంటే విపులంగా ఎలా చెప్పగలదు
భర్త వూర్లో లేడని తెలిపి కూడా, నేన
చూస్తుండగా, వెన్నెల కుంభవృష్టిగ
కురిసే రాత్రివేళ డాబా ఎక్కిందంటే
అంతకంటే అర్థం ఏం కావాలి?

గది తలుపులు మూసి మెల్లగా డాబ
మెట్లెక్కాను.

చంద్ర పరుపు పైన పడుకునుంది.

చప్పుడు కాకుండా నడిచేను. కళ్ళు
మూసుకుని వుంది. ఊపిరి బరువుగా

ప్పండడంచేత ఆమె గుండెలు కదులు
న్నాయి. చంద్ర తలలోని సన్నజాజులు
ాసుని మత్తెక్కిస్తున్నాయి. మెల్లగా
'కాళ్ళపైన వంగి చంద్ర పెదవులపైన
ద్దుపెట్టుకున్నాను.

చంద్ర ఉలికిపడి లేచింది

"ఏమిటిది?" అన్నది.

"నేను చేసిందేమిటో తెలిసే ఏమిటని
సిగితే ఎలా చెప్పేది?"

"ఋణశేషం వుండకూడదట చంద్ర.
నసులో పెరిగిపోతున్న కోరికను తీర్చు
లేకపోతే ఋణ విముక్తులం కాలేం
నమధ్య ఈ ఋణాన్ని అట్టే కాలం
ెగిలిపోడం అంత మంచిదికాదు" అంటూ
ంద్ర భుజాలు గట్టిగా పట్టుకున్నాను
ంద్ర విసురుగా నన్ను తోసేసింది.

చంద్ర పద్ధతి నాకు బొత్తిగానచ్చలేదు.

"నీకేమన్నా మతిగానీ పోయిందా,
ఎవ్వి లాంటి మనిషివనుకోలేదు," అంది.

తేలిగ్గా లొంగిపోతే థ్రిల్ వుండదని
ెలా బిహేవ్ చేస్తోంది.

"నన్నెలాంటి మనిషిగా భావిస్తున్నావో
ాకు తెలుసు చంద్ర-నేను అందగాడ్ని.
ుచయితని. కుర్రాడ్ని. అందవిహీనుడైన
ర్తతో నువ్వు సంసార సుఖాల్ని పొంద
ేక అనుక్షణం. బాధపడుతున్నావనికూడా
తెలుసు. చెప్పు. నీ కిష్టమైతే మనం ఈ
వూరునుంచి వెళ్ళిపోదాం." అన్నాను.

"స్టాపిట్!" చంద్ర అరిచింది.

నేనా గొంతులోని తీవ్రతకి కంగారు
పడ్డాను.

"మిష్టర్ రాంబాబు, నువ్వింత కుసం
స్కారి వనుకోలేదు. అయినా నేను
సుఖంగా లేనని నీతో చెప్పానా? నిన్ను
నా తమ్ముడి లాంటి వాడివని స్నేహం
చేశాను. అంతేకాని నీ అందచందాలని
చూసికాదు. నీకు తెలీదేమో రాంబాబూ,
మాది ప్రేమ పెళ్ళి. ఎవరొద్దన్నా, భయ
పడకుండా ఎదురించి చేసుకున్నారు. మగా
డికి కావల్సింది అందం కాదు. మనసు.
ఆత్మసౌందర్యం వుండాలి ఆ మనసు
ఆయనకుంది. హోదావుంది. డబ్బుంది.
నీలాంటి పదిమంది నొక్కసారే నేల
కరిపించి నన్ను కాపాడుకోగల కండ
బలం వుంది."

"చంద్ర." అన్నాను.

"మాట్లాడకు నాకు ఆవేశం ముంచు
కొస్తోంది. నీ మనసెంత పాపిష్టిదో తెలి
సిందా? పెళ్ళయిన ఆడదాన్ని కోరడం
కంటే ఈ ప్రపంచంలో మరో పాపం
వుందా? కథలు రాస్తావ్ ఎందుకు? ఏడవ
డానికి-వెళ్ళు. ఇంకెప్పుడూ నాక్కనిపిం
చకు. ఈ విషయం ఆయనకి తెలుస్తే
నిన్నా మామిడిచెట్టుకి ఎరువుగా తవ్వి
పాతేస్తారు." అంది.

నాకు తల కొట్టేసినట్టయింది.

"సిగ్గుపడుతున్నాను,క్షమించు చంద్ర"
అన్నాను.

చంద్ర నాకేసి అసహ్యంగా చూసింది.

"సిగ్గుపడ్డం కాదు. భయపడ్డం నేర్చుకో"
అంటూ విసవిస నడుస్తూ మెట్లుదిగి వెళ్ళి
పోయింది చంద్ర.

నాకు మెట్లు దిగాలంటే భయంవేసింది.
అక్కడేవున్న పరుపుమీద చతికిల బడి
పోయాను.

పరుపుపైన పడివున్న చంద్ర తాలూక
సన్న జాజులు నన్ను పరిహసిస్తున్నట్టుగా
ఫీలయ్యాను.

జో౯

# రెండో చివర

'రుక్మిణి

పూరీ ప్యాసింజర్లో ఖమ్మం నుండి వస్తున్నాను. క్రిస్టమస్ పోయి రొండ్రోజులే అయిందేమో చలి విపరీతంగా ఉంది! మఫ్లరు తలకి చుట్టుకున్నా, చెవుల్లోనికి మంచు సూదులు గుచ్చినట్లు ఒళ్ళంతా మొద్దుబారిపోతున్నట్లు ఒకటే చలి!

రైలు కదిలింది. మనుషుల మధ్య నిలబడి ఉంటే ఓమేరకు చలి తగ్గినట్లనిపించింది. ఓ ముసలాయన ఓమూలన జేరి చుట్టపీలుస్తూ చలిని తరిమేయాలనుకుంటున్నాడు.

కూర్చోడానికెక్కడా జాగాలేదు.

కంపార్టుమెంటు అటుచివర ఏవో డబ్బాలు పేర్చివున్నాయి. వాటి ప్రక్క కాస్త ఖాళీవుంది. అక్కడయితే రెండు కాళ్ళూ ఆన్చి "సరిగ్గా" అయినా నిలబడవచ్చు.

నెమ్మదిగా జనాన్ని విరగదోసుకుంటూ అటు కదిలాను. నా కాలికేదో మెత్తగా తగిలింది. తగిలిన 'పదార్థం' కుయోఁమని గొణిగింది. తలక్రిందికి దింపిచూశాను వణుకుతున్న ఓ ముసిల్దాన్ని ప్రక్కనే నాలుగేండ్ల పిల్ల. ఒంటిమీద ఏమీ లేక పోవడంవల్ల దాన్ని గురించి వర్ణించి చెప్పడానికి నాకు బాగనిపించడంలేదు. చలికి అది పళ్ళు ఈలగరిచి పట్టుకుంది. "కుయ్యో"మని మళ్ళీ పళ్లు బిగబట్టి ఊఁకుంది.

జాలిపడడానికి నాకు ఓపిక లేదు. వాళ మీద జాలిపడడంకన్న వీళ్ళను గురించి ఆలోచించడానికి నాకు సరదాగా కుతూహలంగా ఉంటుంది. నేను ఓమాదిరి పేరున్న కథా రచయితను కాబట్టి, ఇట్లాంటి వాళ్లు దొరికినప్పుడల్లా వాళ్ళ గురించి ఏదో ప్లాటు ఆలోచించి, కథ అల్లేసి పత్రికలకు పంపుతుంటాను.

నేను సగందూరం వచ్చేసరికి ఎరిగున్న ఒకాయన నన్ను చూసి పలకరింపుగా నవ్వి, తానింకాస్త ముడుచుకుని నేను కూర్చోవడానికింత జాగా చూపించాడు.

"థాంక్స్!"

ఆయన మొహం మతాబాలా వెలిగింది. ఆయనిది మాఊరే! పోయినసారి 'టర్మ్‌లో' యం. యల్. ఏ జేశాడు. తర్వాత టికెట్టు దొరక్క ఈసారికి ఊరుకున్నాడు! ఓ అయిదేండ్లు ఎడాపెడా రాజకీయాల్లో తిరిగి అనుభవం సంపాదించాడేమో వ్యవసాయం చేసుకుంటూ ఇంటిపట్టున కూర్చోలేడు. ఏ కొద్ది సమయం దొరికినా ఖమ్మానికి తయారు. అక్కడ వాళ్ళతో వీళ్ళతో పిచ్చాపాటీ మాట్లాడి మళ్ళీ ఏదో ఒక బండికి ఇంటికి

కీరుకుంటాడు. ఆయన కదో వ్యసనం!!

"ఏం సినిమా చూశారేం?"

"అబ్బబ్బే మిత్రులేదో నాటకం ఉందంటే రిహార్సల్సు చూడ్డానికి వచ్చా నంతే''

ఆయన నవ్వాడు' ఆయనకు నవ్వు ఓ ప్రత్యేకత! ఆయనట్లా నవ్వినపుడు మన కెంతసేపయినా చూడ బుద్ధవుతుంది. దాంతోబాటు ఆయన చెప్పే మాటలూ వినబుద్ధవుతాయి.

రైలు వేగాన్ని పుంజుకుంటూ, చలిని లెక్కచేయకుండా పోతుంది.

సరిగ్గా అపుడు టికెటు కలెక్టరు వచ్చాడు. "టికెట్ టికెట్ "అంటూ అందర్నీ "చెక్ చేస్తున్నాడు.

"లే లే దొంగముండ టికెట్''

ముసిద్ది జాలిగా చూసింది. దాని ప్రక్కనున్న 'కుయ్యో'మన్న పిల్ల భయంగా చూసింది.

"టికెట్ లేదా నాకు తెలుసు తెలుసే తియ్ పైసలు తియ్!''

"దోర్నకల్ పోవాల్నండి వచ్చే తలికి ఆలస్యమయింది ఇదిగోనండి టికెట్ పైసలు''

దాని నిజాయితీకి నా కాశ్చర్యం వేసింది. ఎందుకంటే అది టి. సి, కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమిలాడి తప్పించు



జ్యోతి

ఖంటుందనుకున్నాను?

"నో .నో పెనాల్టీ కట్టాల్సిందే! లేకపోతే పాపటపల్లిలో దింపివేస్తాను, శాస్కేల్ తియ్!"

ముసిల్ది పైసల్లేవనిగోల ఎవరూ దానిగోల పట్టించుకునేవాళ్లు లేరు.

టి. సి. దాన్ని ఓ మూలకు నెట్టి, మాదగ్గరకు వచ్చాడు. నేను టికెట్ చూపించాను మామాజీ యం. యల్. ఏ గారు నవ్వారు, టి. సి. కూడా సమ్మోహనంగా నవ్వి ఊరుకున్నాడు.

"అరరె. .మైసీజన్ టికెట్ నేనను కుంటూనే ఉన్నాను ఇదో మతిమరుపు అలవాటయింది మరి' అటు వరంగల్ వరకూ ఇటు ఖమ్మం వరకూ ఎపుడూ పనులమీద తిరుగుతానా ఊరికే టికెటు కొనడమెందుకని సీజన్ టికట్లు తీసి వుంచుతా? చిత్రమేవిటంటే . వాటిని వెంట పట్టుకురావడం మరిచిపోతుంటాను

టి సి నవ్వి ఊరుకున్నాడు. తాను అనంతపురంలో పేదలకు భూము లివ్వాలని ఎట్లా గొడవచేసి ఖరారు చేసిందీ ఈయన చెబుతుంటే టి. సి.తో పాటు అందరం వింటూ కూర్చున్నాం.

పాపటపల్లిలో రైలాగింది.

టి సి. మాకు థాంక్స్ చెప్పి, ముసిల్దాన్నీ దాని వెంటవున్న పిల్లనూ బయట ఎముకలను కొరికి పిండిచేసే చలి లోనికి నిర్దయగా గెంటడానికి ఉద్యుక్తుడయ్యాడు. వాళ్లు టి.సి. వంక జాలిగా చలి వంక భయంగా చూస్తూ ఒరిగి పుంచున్నారు.

* * *

సార్!

ఇట్లాంటి ముగింపులతో వ్రాసిన కథ పత్రికలా . పాఠకులా అభిమానాని పొంది ఉన్నాయి. కానీ నా కెందుకో ఈసారి ఇట్లాంటి ముగింపు చేయడాని మనసొప్పడంలేదు. కారణాల్లో ఒక ముసిల్దానిమీది జాలికన్నా బయట ఉధృతంగా ఉన్న చలంటే భయంవల్లకావచ్చు

* * *

"అలాగా ఇదుగో ముసిల్దానా ఇంకోసారి టికెటు ముందే కొనుక్కు బండెక్కు! ఇదుగో రసీదు ఈసారి పెనాల్టీ లేకుండా వదిలిపెడుతున్నా."

ముసిల్ది గొణిగి మూలకు ఒదిగి కూర్చుంది!

"అరరె మైసీజన్ టికెట్ మః మరుపు ఫర్గాటెన్ !

"దట్సాల్ రైట్' ఇవ్వాల్టికి పధ్నాలుగు రూపాయల యాభై పైసలు కట్టండి నో నో ఆర్గ్యుమెంటు ప్లీజ్ ! మీరు సీజన్ టికెట్టు ఇంట్లో మరిచిపోయినందుక్కాదీ పెనాల్టీ టికట్టు కొననందుకు' సారీ నేనేం వినదలుచుకోలేదు!''

మాజీ యం. యల్. ఏ. గారు మొహం కందగడ్డలా చేసుకుని పర్సు తీస్తున్నాడు.


నా కెందుకో అంత చలిలోనూ ఉక్కపోసినట్లనిపించి. కిటికీ అద్దం పైకి లేపాను! చలిగాలి రివ్వున లోపలికి దూసుకు వచ్చింది. ★

# తెలుగు భాషలో చమత్ 'కారాలు

(తె)లుగు భాష వెలుగు నిచ్చేది అంటారు విశిష్టులు. తెలుగు భాష చమత్కార రితం అంటారు కొందరు రసజ్ఞులు. ంధ్ర భాష అంధేరాభాష అంటారు ొందరు ఉర్దూసోదరులు. తెలుగుకు తెగులు ట్టింది అంటారు కొందరు తిరోగమన ాదులు. భాషలో చమత్కారాలు, చైతన్యం గహించలేక కారాలు మిరియాలు నూరు ంనే వుంటారు మరికొందరు పొరుగింటి ుల్లకూర పుల్లయ్యలు' మన భాషలోని ాధుర్యాన్ని గ్రహిస్తే మన భాషను ేమిస్తాం; పూజిస్తాం. మన భాషలోని ఁమత్కారాలు నెరజాణ సరసపుపలుకులు, ున్నిటి చిలకరింపులు ఎన్నో, ఎన్నెన్నో; ొన్ని చూద్దాం.

తెలుగు క్రియాపదాల్లో ఎన్నో ప్రాంతీయ భేదాలు చమత్కారాన్ని, హాస్యాన్నిస్తుంటాయి. ఫలానా వారిల్లె క్కడా అంటే అటు వెళ్ళి విచారించండి అంటాడొక పెద్దమనిషి. దానికి నిరుత్తరుడై నన్ను విచారించమంటాడేమిట్రా నాకేం ఖర్మ పట్టింది అనుకొంటాడొక పెద్దమనిషి కంగారుతో. విచారించండి అంటే కనుక్కోండి అని ఆ ప్రాంతంలో అర్థం. అట్లాగే వచ్చిన పెద్ద మనిషిని మందలించవేమిట్రా అంటాడొక తెలంగాణీయుడు. యేం తప్పు చేశాడని మందలించాలి అనుకొంటాడొక దిగాలుపడ్డ వ్యక్తి. మందలించడం అంటే పలుకరించడం అని తెలంగాణపు పలుకుబడి. పలుకుబడి అంటే ఇన్ఫ్లూయన్సే గుర్తుకు వస్తుంది. కాని నుడికారం గుర్తురాదు మనకు అదో. చమత్కారం. ప్రశ్నా పత్రంలో గుణదోషాలను పరామర్శించండి అని వుంటే ఎక్కడ అశుభంజరిగిందండీ పరామర్శించడానికి అని కొంటెకోణంగి విద్యార్థి ప్రశ్నకు మీబోటి విద్యార్థులకా పెద్దమనిషి ప్రశ్నా పత్రం ఈయడమే పరామర్శకు కారణం నాయనా అని మరో చమత్కారి విసురు. పాత్రపోషణను గూర్చి ఉపన్యసించండి అని వుంటే సోదర సోదరీమణులారా! అని ఉపన్యాసం ప్రారంభించిన విద్యార్థికి ఉపన్యసించడం అంటే సొగసుగా జవాబును ప్రశ్నాపత్రంపై వుంచటం నాయనా! అని ఇన్విజిలేటరు ఆవిద్యార్థి వాక్ప్రవాహానికానకట్టవేశాడట

మన భాషలో నామవాచకాల్లో చమత్కారాలు. మనిషికి నామాలు పెట్టడం యెక్కువ. అమ్మాయ్! ఈ కార్యాన్ని నీవు నిర్వహించు అంటే ఫరవాలేదు. ఈ కార్యం నీది లేదా నీ కార్యం యెంత వరకు వచ్చింది. అని వుపాధ్యాయుడంటే తరగతిలో అతనిగతి యేమిటో? ఆయన సన్యాసి అంటే లేని దురర్థం ఆయన సన్నాసి అంటే వస్తుంది. పవిత్రమైన దేవదాసీ వృత్తిని పొందిన 'గుడిచేటి'ని చిన్న మార్పుతో 'గుడిసేటి' అని అశ్లీలంగా మార్చారు. పాశ్చాత్యులందర్నీ అప్రాచ్యులు అని పనికిమాలిన వాళ్ళుగ జేశారు మనవాళ్ళు. పంచదార అంటే ఒక అర్థం. పంచదార అంటే బహు పతివ్రత ద్రౌపది గుర్తుకు రావాలి. పండిత




పుత్రుణ్ణి గౌరవించాల్సింది పోయి పండిత పుత్రుడురా అని అగౌరవించారు. కంపు అన్న వాసనను తెలిపే మామూలు పదాన్ని చెడు అన్న దానిలోకి లాగి భాషలో కంపులు తెచ్చారు. అందరూ వాడుకునే 'చీర'ను ఆడవాళ్ళకు యిచ్చి మగవాళ్ళను చీరలుకట్టుకోకుండ కాపాడారు మనవాళ్ళు. నా చిన్నతనంలో మా తెలుగు మేష్టరు బంగారు వికారమైన మేడలు అంటుంటే నాకు వికారం వచ్చేది. వికారం అంటే మంచి అర్ధమేనట.

ఇక మరి కొన్ని పదాలు వున్నాయి. వాటికి ప్రత్యయాలు ముందు చేరిస్తే మన భాషలో విశేషార్ధం రాదు. వాడు అతి తెలివిగలవాడు అంటే నిజంగా పొగడటానికన్నా చిన్నబుచ్చుకొంటాడు. ఆయన మహా బ్రాహ్మణుడు అంటే నాన్-బ్రాహ్మణుడు. పండితమ్మన్యుడు అంటే పంతులు గారికి కోపం వస్తుంది. మరికొన్ని ఉపసర్గలున్నాయి. వీటికి నీతి, జాతి లేదు. కొన్నిచోట్ల ఒక అర్ధం. మరికొన్నిచో అవే యింకొక అర్ధం యిస్తాయి. జం నికి 'వి' చేరిస్తే విశేషార్ధం. ముఖత్వా .'వి' చేరిస్తే వ్యతిరేకార్ధం.

ఇక వ్యాకరణంలోకి పోతే యిలాం ఉపకరణాలు కోకొల్లలు. 'నీవే కాకి అని సంధి కలిపితే నీవేకాకివి ఎదురుదెబ్బ తీస్తాడొక చమత్కారి. తద్ది బున అని గ్రాంధిక భాషలో చెబితే ఏ దని ప్రశ్న. సర్వంబు వచ్చునని విసంధి వుంటే సంధించరేమండీ అని అ సంధిస్తాడొక సర్వంబొచ్చునను చమత్కా రుడు ఇంతకంటే లోతుకుపోతే వ్యాక ణంలో తేలటం కష్టం.

ఇట్లా చెప్పుకుపోతే ఎన్నో చమత్కా రాలు మధురమైన మన భాషలో చె డానికి నాకు తీరిక వుంది. వినడానికి మీ ఓపిక వుంది. సంపాదక మహాశయు అవకాశం యివ్వాలి. లేకుంటే ఆకాశ (శూన్యం). —సుచం

# కళ్ళలో సూర్య చంద్రులు

—రామా చంద్రమౌళి

వెనుదిరిగి చూచుకుంటే
నా నీడ ప్రకృతి వీపుమీద చీకటి వాతలా,
భూదేవి ముఖంమీద రాసిన నలుపు రాతలా,
...ఏమిటిది ఎన్నడూ చెరగని గీత...వికృతంగా
యిదివరకెప్పుడో,
సూర్య చంద్రులను నా కన్నుల్లో దాచుకుని
సృష్టిని నా వ్రేళ్ళలో మీటిన నాడు
రాగ జలధిలో . రసధారలలో రమ్యానాదాలలో
స్పందించి—ఏవో ముద్రలను విడిచిపోయినట్టు గుర్తు
కాని—యిప్పుడు . ,
ఈ రాతినేలపై పడుకుని దొర్లుతూ,
ఆలోచనల నిప్పుల పడకపై పొర్లుతూ,
చటుక్కున లేచి చూచుకుంటే,
ఏమిటిది—నా కుడిచేయి లేదు.
తెగిపోయి,
చేయికి చేయే వేయిముక్కలై ఎక్కడో రాలిపోయి
ఒట్టి మొండెంగా మిగిలి,
ఒట్టి మొండిగోడలా మిగిలి,
ఈ అనుభూతి పగిలిన అద్దంముక్కల్లా గుండెల్లో గుచ్చుకుంటోంది.
నేను ఈ చేతితో ఎన్ని చేయాలను కున్నాననీ,
హృదయాలను చెక్కాలనీ,
ఉదయాలను సృష్టించాలనీ,
రాకసులను స్పర్శించి మనుషులను చేయాలనీ,
.ఎన్నెన్నో కోరికలు .ఎన్నెన్నో కాంతి చారికలు మనసులో—
కాని యిప్పుడా ఆశలన్నీ
చచ్చిపోయిన పావురాళ్ళలా...స్తబ్దతలో నవ్వుతున్నాయి
చటుక్కున కళ్ళు నులుముకుని చూచుకుంటె
యిదంతా ఒట్టి కల కలలో
ఒక్క చేయి పోయినందుకే యింత బాధయితే
అసలు మానవత్వమే పోతేనో—
నాలోని... నీలోని మనిషి తత్వం పోయిననాడు
మిగిలేది ఒట్టి బొగ్గుబొమ్మ—

# ఇంతేసంగతులు!

— జి. ఎన్. సూ

చిరంజీవి సూర్యానికి చి॥సౌ పద్మావతి నిచ్చి

ఇంటిదగ్గర్నుంచి వచ్చిన శుభలేఖని పదే పదే చూసుకున్నాడు సూర్యం అతని స్నేహితులకూ — తోటి ఉద్యోగస్థులకు ఇచ్చేందుకు కొన్ని శుభలేఖలు పంపాడు అతని తండ్రి

సూర్యానికి ఆ శుభలేఖవైపు చూస్తున్న కొద్దీ ఏదో ఆనంద లోకాల్లో విహరిస్తున్నట్లుగా అనిపించసాగింది. పెళ్ళి'— లోకంలో ఏ ఇతర మాటల్లో లేనంత తీయదనం వుంది దానిలో. పెళ్ళితో ప్రతీవాళ్ళకి జీవితం—సరికొత్త జీవితం మొదలవుతుంది. అసలు జీవితం అనేదానికి అర్థం అర్థమైన బ్రతుకులూ కాదంటాడు సూర్యం.

ప్రతి ఒకరివి జీవితాలు కావు-కాలేవు!


కాని - అలా అనుకునేందుకు మన సొప్పక తామనుభవిస్తున్న ఏదో ఒ బ్రతుక్కి జీవితం అని పేరు పెట్టేసుకుంటారు చాలామంది. సూర్యాని వన్నీ వే అభిప్రాయాలు.

బ్రతుకులో కష్టాలూ - బాధలూ భయాలూ అతి సామాన్యమే అయినా— వాటిని మరిచిపోయేటంతటి మధురమైన సుఖాలు పొందాలి-పొందగలగాలి. అదీ జీవితం అంటాడు అదే'—అప్పుడే అది జీవితం అవుతుందంటాడు.

అలాంటి మధురమైన జీవితాన్ని ఇచ్చేది పెళ్ళి — ఇవ్వగలిగేది భార్య'! తనలో భాగం కోరుతూ—

తనకి లభించే ప్రతీ విషయంలోనూ భాగం పంచుకుంటూ—

మలయమారుతంలా — చిరుజల్లులా చల్లని వెన్నెల్లా వెచ్చటి ఊహల్లా బ్రతుకులోకి మగవాడికి తోడుగా అడుగు పెడ్తుంది—



రమ్య!

కాదు—జీవితం!

చి॥సౌ పద్మావతి నిచ్చి

శుభలేఖలోకి చూశాడు సూర్యం!

తను అసలైన జీవితం గడపాలి—

గడిపి తీరాలి!

గడుపుతాడు తనకి తెల్సు—పెళ్ళి చూపుల్లో పద్మని చూసిన ప్రథమ క్షణం లోనే తనకా అదృష్టం వుందని తెల్సు కున్నాడు. నిర్ణయించుకున్నాడు. అలా జీవితాన్ని తీర్చిదిద్దగల సామర్థ్యం ఆమెలో వుంది .. చక్కటి రూపు పద్మది!

చక్కటి—కమ్మని మనసు పద్మది!

తీయనైన-సరళమైన మాటతీరు పద్మది!

పద్మ తన భావి జీవిత భాగస్వామిని అవుతుంది! పెళ్ళితో తనదిగా-తన సొత్తుగా —తనామె స్వంతంగా—

పద్మ పద్మ ...పద్మ

సూర్యంలో ఊహాల సౌధం అంత స్థులు వేస్తోంది .

* * *

"ఏమండీ!" పద్మ.

"ఊఁ ఏమిటి పద్మా?" సూర్యం.

"మరి "

"మ్ మరి?"

"నేనంటే మీకెందుకింత అభిమానం?"

"పిచ్చిపద్మా! జీవితంమీద మమకారం ఎవరికుండదూ? నువ్వు నా జీవితానివి పద్మా! పద్మకళ్ళలో మెరుపు. ఆ మెరు స్తున్న కళ్ళల్లోంచి రెండు ముత్యాలు రాలి పడ్డాయి ఆనందంతో!

"అయితే—మీరు నా జీవితం అన్న మాట!"

సూర్యానికి ఆనందం పట్ట కుంది. పద్మని గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు.

మూరో మాటూ—

డాబామీద, తెల్లని చల్లని పాలవెన్నెల్లో పద్మని చూస్తూ — అప్సరసలా అందంగా మెరిసిపోతున్న ఆమెని...కాదు- ఆమె పెదాలని అతి సున్నితంగా

"ఊఁ...చాల్లెండి!" అదోలానవ్వుతూ పైటతో పెదాలను వత్తుకుంటూ దూరంగా జరిగి కూర్చుంది పద్మ.

"ఇంత అమృతం దాగుందేమిటీ చిన్నటి మరీ వల్చటి పెదాల్లో?" సూర్యం మళ్ళీ పద్మకుదగ్గరగా జరుగుతూ అన్నాడు.

"మ్ మ్ " సుతారంగా సిగ్గు పడుతూ నవ్వింది పద్మ ఆడతనం ఉట్టి పడేలా! సూర్యం మురిసిపోయాడా నవ్వు చూసి—

ఒకరోజు ప్రొద్దున్నే—

వంట చేసుకుంటూంటే దువ్వెనపుచ్చు కుని వెళ్ళాడు తల దువ్వమంటూ—

"బావుంది! మరీ చిన్నపిల్లాడైపోతున్నా రేమిటి బాబూ రోజురోజుకీ" చీరచెంగుతో చేతులు తుడుచుకుని — దువ్వెన అందు కుంటూ అంది.


"ఏం? నేను నీకు చిన్న పిల్లాణ్ణేకదా?" చిలిపిగా అన్నాడు.

"మరే పాపం! బుజ్జిపాపాయి కదూ?"

అందంగా తల అదోలా ఊపుతూ అంది.

"ఏం, ఎందుక్కానూ? - కానన్నావ్ కనుక పైనేస్తున్నాను." సూర్యం తల

భూలోకంలో యమలోకం!




ముసురుకుంటున్నాయి అతన్ని

కాసేపు అలా వీధిలోకి వెళ్ళివస్తే ఇవన్నీ మర్చిపోవచ్చు ననుకున్నాడు. లేచి బట్టలు వేసుకుని - కొన్ని శుభలేఖలు చేత్తో పుచ్చుకున్నాడు దగ్గర్లో వున్న కొందరు స్నేహితు లెవరికైనా యివ్వచ్చు నని. రూముకి తాళం వేసి బయల్దేరాడు.

రోడ్డునపడి నడుస్తూంటే కొంచెం మనసు తేలికపడినట్లనిపించింది సూర్యా నికి నాలుగు దాటుతుంది టైము' ఎంత పోయి వాతావరణం చల్లబడింది. పిల్లలూ పెద్దలూ - జంటలూ యిళ్ళల్లోంచి బయట పడ్డారు. పార్కులకీ, సినిమాలకీ, షికార్లకీ, అందమైన జంటల్ని చూస్తూంటే సూర్యంలో ఊహలు కదిలాయి. పద్మని తనప్రక్కన ఊహించుకుని నడవసాగాడు ఒకళ్ళ చేతులు ఒకళ్ళు పట్టుకుని నడు స్తూంటే వంటరి వాళ్ళకి జెలసీతో క కుట్టి పోవాలి. చల్లటి సాయంకాలాలు చల్లగా హాయిగా గడిచిపోవాలి'

తాను అదృష్టవంతుడు కావాలి పద్మని అదృష్టవంతురాల్ని అనుకు టంతగా సుఖపెట్టాలి. లోకానికి పద్మా సూర్యంల దాంపత్యం ఒక ఉదాహర కావాలి' అంతలా ఉండాలి'' అ ఆలోచిస్తూనే నడుస్తున్నాడు సూర్య అలా నడుస్తూనే స్నేహితుడింటిముం కొచ్చి ఆగాను.

లోపల ఎక్కడో ఉన్నాడేవె రామం! మెట్లెక్కుతూ మూసిన త పుల్ని చూసి అనుకున్నాడు.

" మీకేం మీరు హాయిగా రోజ్ల ఆఫీసులో కూర్చుంటారు. వెధవ కొంప

ఏదాయించలేక మధ్య నా ప్రాణం
తోంది ఛీ పాడు బతుకూ—"

రామం భార్యలాగుంది సాధిస్తున్నట్లు
ట్లాడుతోంది. మధ్య మధ్య వెక్కిళ్ళు-
ప న సన్నగా ఏడుస్తున్న శబ్దం!

"ఒసేవ్‌' నోర్మూస్తావా లేదా?
ంటే ఏమిటి నీకొచ్చిన కష్టం? అక్క-
నే నొక్కణ్ణీ కష్టపడిపోతున్నట్లు వెధ
ుపూ నుప్పునూ, ఎంతసేపూ బియ్యం,
లూ, పాలడబ్బాలూ—నాశార్థం!!ఛీ
నరకం చూపిస్తున్నారు కదే
వ్వూనూ—ఆ పాడు పిల్లలూ. ఇంత
న్నా ఉరేసుకు చస్తే నయం!!"
మం అరుస్తున్నాడు.

అతని కంఠంలో బాధ, కోపం,
తుకుమీద అసహ్యం ఇంకా ఏమేమో
శితమై ఉన్నాయ్!!

"అవును మరి — కట్టుకున్నప్పుడు
మలా ఉంది ఈ ఆలోచన. కట్టుకున్న
న్నీ కన్న పిల్లల్నీ పోషించలేనివాళ్ళు
పెళ్ళెందుకు చేసుకోవాలి? పిల్లల్నెందుకు
నాలి? మీరొక్కరే చావటం దేనికి?
నాకూ—ఈ పిల్లలకీ కూడా గుక్కెడు
విషం యిచ్చి మీరేమైన కండి శని
విరగడౌతుంది" రామం భార్య ఏడుపు
స్వరం హెచ్చిస్తూ అంది క్షణంసేపు
నిశ్శబ్దం!

తర్వాత రామం భార్యని కొడుతున్న
చప్పుడు. దాంతో రామం భార్య గొల్లు
మంది. అంతవరకూ తల్లీ - తండ్రీ
పోట్లాట చూస్తున్నారేమో—దాని పర్యవ
సానం కళ్ళారా చూసి పిల్లలు కూడా ఏడ
వటం మొదలుపెట్టారు.

సూర్యం మెట్లు దిగాడు. ఇక్కడ
కూడా ఇంతే సంగతులా?


మనసులోనే వాపోయాడు. అతనికి
ఇంక ఎక్కడికీ వెళ్ళ బుద్ధవ్వలేదు.
రూముకి తిరిగి వచ్చేశాడు.

సూర్యం బుర్ర పన్చేయ్యటం లేదు.
టైము చూసుకున్నాడు ఐదున్నర దాటింది.
రూములో ఇలా ఒంటరిగా కూర్చుంటే
పిచ్చెక్కిపోవటం ఖాయం!

ఏదైనా పిక్చర్‌కి వెళితే—సూర్యం
అనుకున్నాడు. అలా అనుకున్న వెంటనే
మళ్ళీ రూముకి తాళంవేసి బయలుదేరాడు.

రిక్షా ఎక్కి గుర్తొచ్చిన థియేటరు పేరు
చెప్పి పోనివ్వమన్నాడు. సినిమా మొదట్లో
బాగానే వుంది. కాని—చివర మరీ వొళ్ళు
జలదరించేలా వుంది. హీరోయిన్ ఒక
పేదవాణ్ణి పెళ్ళాడుతుంది పెళ్ళి చేసుకున్న
కొన్నాళ్ళకి అతను చచ్చిపోతాడు, అర
డజను పిల్లల్ని భార్యకి మిగిల్చి. అక్క-
ణ్ణుంచి వాళ్ళని సాకేందుకు అష్టకష్టాలు
పడుతుందామె. కూలి పని చేస్తుంది
అన్ని రకాలుగాను శ్రమపడుతుంది పిల్లల
కోసం!!

అయినా ఆమె సమస్యలు—పిల్లలకి
అన్నం దొరకని సమస్యలు అడుగడుగునా
భయపెడ్తుంటాయి వేధించి వేపుకు
తింటూనే వుంటాయ్. ఏడుస్తుందామె—
చూసేవాళ్ళ గుండెలు చెరువయ్యేలా' తన
లోని కన్నీళ్ళు అన్నీ ఇంకిపోయేలా.
కాని. అవేమీ ఆమెకి ఓదార్పునివ్వవ్!
ఆమె సమస్యలకు పరిష్కారం ఇవ్వవ్.
చివరకు చిటికెడు విషం — దొరికిన
నాలుగు మెతుకుల్లో కలిపి పిల్లలకు పెట్టి




తాను తింటుంది. అంతా అతి దారుణంగా చచ్చిపోతారు.

సూర్యానికి బ్రతుకంటే మొదటిసారిగా చెప్పలేనంత విరక్తి కలిగింది. మనసుకి శాంతి కలుగుతుందని సినిమాకి వచ్చాడు. అక్కడ ఇంతే సంగతులు! ఇవే సంగతులు!!

అక్కయ్య—! రామం కుటుంబం!!— సినిమాలో!!! అన్ని చోట్లా ఇంతే సంగతులు, ఇలాంటి సంగతులు దేశంలో చాలా చోట్ల వినిపిస్తాయన్నమాట తిరిగితే. అయితే తాను అనుకున్న జీవితం పొందలేడా? ఎక్కడా దొరకదా??

శుభలేక కళ్ళముందు నిలిచింది.

చిరంజీవి సూర్యానికి—చి॥ సౌ॥ పద్మావతి నిచ్చి—

పెళ్ళి!—పద్మావతితో తనకి! — తనకి తోడుగా పద్మ! పద్మతోబాటు మరి కొందరు తమకి తోడుగా!!

అందరితో — అందర్నీ, అక్కయ్య లాగో లేకుంటే రామంలాగో అదీ కాకపోతే సినిమాలోలా—

సూర్యం కళ్ళు తెరచే భయంకరమైన పీడకలని కంటున్నాడు—

వణుకు పుట్టించే ఊహ అది—

* * *

పద్మ దీనంగా నుంచుని వుంది చేతులో పిల్లాడు—చెంగు పట్టుకుని చిన్నపిల్ల. ఉయ్యాల్లో పాలకోసం గుక్కపెడుతున్న మరో నెలల గుడ్డు! గదిలో ఓ మూల ఒదిగి ఒదిగి చిరుగుల వోణిని-వోణిలోని యవ్వనాన్ని దాచుకునేందుకు వృధా యత్నం చేస్తూ సిగ్గుతో చితికిపోతూ పెద్దమ్మాయి నుంచుని వుంది. సూర్యానికి ఏం చేయటానికీ తోచటంలేదు. అతని మెదడులో సమస్యలు — మనసంతా



'రాము రాజ్యంలో రక్తపాశం'లో
కృష్ణ, జానకి.

ప్రశ్నలు. పద్మవైపు చూశాడు. నిశ్శబ్దంగా గుడ్లనీరు కక్కుతోంది. ఏవీ?—ఏమైపోయాయి తన ఊహాలూ—కలలూ?

ఇంతకు ముందు జీవితంగురించి అల్లుకున్న ఆశల గీతాలూ, కవితలూ, కథలు.. కట్టుకున్న మేడలు-??

ఛీ రామంని చూసయినా బుద్ధితెచ్చుకున్నానా? లేదు.

అక్కయ్యని చూసి—లేదు, లేనేలేదు.

ఇప్పుడనుకుంటే లాభం ఏముందీ? తన సంగతీ అంతే అయ్యింది—

అబ్బ—తనదీ బ్రతుకేనా? కనీసం సగటు బ్రతుకేనా కాదే!

ఎలా—ఇలాగేనా—ఇంతేనా?

* * *

ఊహ కరిగిపోయింది .... కాని ఆ ఊహాలో భయం మిగిలిపోయింది .... ఆ భయంతో మనసులోనే అనుకున్నాడు.

ఊహూ....ఇలా మాత్రం కాకూడదు. ఇలా అయితే—ఇదే మాదిరిగా జరిగితే- తను బ్రతకలేడు - ఆ బ్రతుకును తను సహించనూలేడు. ఊహకే భయంకరంగా ఉందే! అనుభవంలో నరకం నయం అనిపిస్తుందేమో.

అక్కయ్య వ్రాసిన ఇంతే సంగతులు తన కెదురవ్వకూడదు—, రామం ఇంట్లో విన్న వింగతులు తన జీవితంలో తారసపడకూడదు. తన బ్రతుకు సినిమాలోలా దారుణంగా ముగియకూడదు.

ఈ సంగతులు మారాలి. మరో సంగతులకి స్వాగతం చెప్పాలి. రోజుల్నిబట్టి—కాలాన్నిబట్టి. కాని అదెలా?

రోడ్డంతా రంగు రంగుల దీపాలతో వెలిగిపోతోంది. సూర్యం చుట్టూచూశాడు. ఎదురుగా నాలుగు రోడ్ల కూడలిలో—ఓ మూలగా పెద్దబోర్డు—దానిమీద మూడు సరళరేఖలు కలిసిన ఆకారం!

సూర్యానికి సమాధానం దొరికింది. సంగతులు మారేందుకు-మార్చేందుకు.

ఆ బోర్డుని చూస్తూ మెల్లగా నవ్వుకున్నాడు.

ఆ నవ్వు హాయిగా వుంది!

ఆ మూడు సరళరేఖలు కల్సిన ఆకారం ఎర్రగా వుంది!'

★

# మిస్టర్ సంపత్ ఎం.ఏ.

మాదిరెడ్డి సులోచన

## రిగిన కథ

ఆదర్శాలకూ, అవసరాలకూ జరుగుతున్న పోరాటంలో అవసరాలదే పైచేయి ని భావించక తప్పని పరిస్థితులలో చిక్కుకున్నాడు సంపత్ కుమార్. ప్రేమించిన నీతి అపార్థం చేసుకుంది. సునీతి తండ్రి శివరాజు గారి బాకీ వెంటనే కట్టవలసి చ్చింది. తల్లి అనారోగ్యం ఆందోళన కలిగిస్తూంది. న్యాయమార్గాన సంపాదన సం ప్రయత్నించి పరాజితుడవుతున్నాడు సంపత్. శివరాజుగారు పక్షవాతంతో మంచాన పడ్డారు. ఆయన కుటుంబం హఠాత్తుగా సంక్షోభానికి లోనైంది. అవస రాలకు లొంగాడు సంపత్. 'మేల్ ప్రాస్టిట్యూట్'గా తయారయేందుకూడా సిద్ధమై అస్తానా దగ్గర ఉద్యోగానికి చేరాడు. ఒకరోజు చాలామంది హైసొసైటీ యువతుల కోర్కె తీర్చేందుకు వారిముందు నగ్నంగా నిలబడేందుకు సిద్ధమయ్యాడు. ఆ దుస్థితినుండి సీత కాపాడింది. సంపత్ తల్లి మరణించింది. సీత అండగా నిలిచిం దతనికి. సునీతికీ సంపత్‌కూ మధ్య దూరం పెరిగిపోతోంది. తన మాట కాదన్నం దుకు అస్తానా సంపత్‌ను బెదిరించాడు. సీత సహకారంతో పెద్ద బిజినెస్‌మాన్ అయ్యాడు సంపత్. సీత భర్త గుప్తాకు కంటగింపుగా వుంది సంపత్‌ను చూస్తేనే సునీతి కుటుంబం ఆర్థికంగా అస్వస్థమైన స్థితిలో పడింది. సంపత్ తెలివితేటలతో వ్యాపారాన్ని అమిత వేగంగా వృద్ధిపరచాడు. గుప్తా స్వంత ప్రయోజనాలకోసం తమ వ్యాపారసంస్థను అప్రతిష్టపాలు చెయ్యడం సహించలేక అతన్ని వ్యాపార బాధ్యతల నుంచి తొలగించాడు సంపత్. గుప్త సీత దగ్గర మండిపడ్డాడు. తప్పని పరిస్థితిలో సునీతి ఇల్లు వేలం వెయ్యబడింది. సంపత్ ఆ ఇంటిని వేలంలో పాడి శివరాజుగారి పేర రాయించాడు. సునీతితో సఖ్యంగా మాట్లాడుదామని అతను చేసిన ప్రయత్నం విఫలమయింది. ఎలాగైనా సంపత్‌ను వివాహానికి ఒప్పించాలని సీత చేసిన ప్రయత్నాలు ఫలించడంలేదు. శర్మ అనే వ్యాపారస్థుడి బిస్కట్ల కంపెనీ సంపత్‌నే తీసుకోమని రికమండ్ చేయడానికి వెళ్ళిన సీత, ఆ బిస్కట్లలో కల్తీవల్ల ఎందరో పిల్లలు అనారోగ్యవంతులయిన విషయం తెలుసుకొని అప్‌సెట్ అయింది.

## 31

ఆరోజే మద్రాసునుండి వచ్చాడు సంపత్

దారసలామ్ నుండి వచ్చిన ఓడలో బంగారము రవాణా అవుతుందన్న అనుమానముతో. ప్రతి అంగుళం గాలించారు ఏమీ దొరకలేదు కాని సంపత్ మనసులో అనుమాన బీజం నాటుకుంది. నిప్పులేనిదే పొగరాజదంటారు. ఎక్కడో లూజ్ పోల్ ఉంది యెన్ని పనులని తను స్వయంగా చూడగలడు'

ఆ రోజు పదకొండు గంటలకు ఆఫీసులో టైపిస్ట్ కమ్ పర్సనల్ సెక్రటరీ పోస్ట్ ఫిల్ అప్ చేయాలని కాండిడేట్లను పిలిచారు అక్కడికి వెళ్లాలి బద్ధకంగా మత్తుగా, నిదుర వచ్చినట్టుగా ఉంది. స్నానము చేసి, బాత్ రోబ్‌తోనే ఈజీ చైర్లో కూర్చున్నాడు

"లైటుగా టీ పట్రా'" పని వాడిని కేక వేశాడు. ఇంతలో ఫోన్ మ్రోగింది. వాడు ఫోన్ తెచ్చి ఇచ్చాడు

"హల్లో సంపత్ హియర్' గుడ్ మార్నింగ్ సర్ ఫైన్ మా ప్రకటన చూచారా' ఆఁ పని యెక్కువయిందని. మీ క్యాండిడేట్ ఉన్నారా' మంచిది సంపత్ యెప్పుడూ అన్యాయంగా ప్రవర్తించడని హామీ ఇస్తున్నాను ఎస్ . ష్యూర్! ష్యూర్' మా దగ్గర అర్హతలు యోగ్యతలు కవుంట్ అవుతాయని చెప్ప నక్కరలేదు కదా మంచిది మంత్రిగా ఉండి కూడా ఇలాంటి చిన్న, చిన్న విషయాలు గుర్తు పెట్టుకున్నారంటే సంతోషింప తగిన విషయమే. అఫ్‌కోర్స్ అదీ నిజమే బై " ఫోన్ పెట్టేసి టీమగ్గు తీసుకున్నాడు మెల్లగా లేచి వచ్చి బాల్కనీలో కూర్చుని, క్రింద విరగబూసిన పూలను చూస్తున్నాడు.

"అయ్యగారూ! అస్తానాగారట నౌకర్ కుర్రాడు వచ్చాడు

"రమ్మను," లేవకనే చెప్పాడు రెండు నిమిషాల తరువాత అస్తానా వచ్చాడు

"నమస్తే భాయ్ " చేతులు జోడించాడు.

"హల్లో!" సంపత్ చేయి ముందుకు చాపాడు. అస్తానా పెద్దగా నవ్వేస్తూ చేతిలో చేయి కలిపాడు. అతను యెదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు

"బావున్నారా? బొంబాయి నుండి యెప్పుడు వచ్చారు?"

"బొంబాయిలో మనలాంటి వారుండలేరు భయి. వెళ్ళిన వారము రోజుల్లో తిరిగి వచ్చాను నువ్వు నాకు సహాయపడలేదని కోపం లేదు భయి ఒక్కచిన్న పని చేసి పెట్టు." అన్నాడు.

"చెప్పండి ఏమిటో?"

"నా మిసెస్‌కు మీ కంపనీలో టైపిస్ట్ పోస్ట్ ఇవ్వండి "

"మీ మీ మిసెసా!" ఈసారి పెద్దగా నవ్వటం సంపత్ వంతయింది.

"ఏమంత పెద్ద జోకని అంతలా నవ్వుతావు? నా భార్య కాదు, నా దగ్గరున్న అమ్మాయే అనుకో "

"ఐసీ! అంత అవసరమా?"

"అవసరమే ఏదో ఇప్పించి పంపి వేయాలి ఎల్లకాలం ఏలుతాననుకుంటుంది పిచ్చి మొహం "

"చూద్దాం ''

''థాంక్స్' చాలా థాంక్స్‌భయి "

"ఆఁ అప్పుడే ఖర్చు చేయకండీ ఇంకా యెన్నో చేయాలి మీకు " అన్నాడు

"నిజంగానా' నాపై కోపం ఉందని అనుమానంగా ఉంది ఈ నాటితో సరి "

"కాఫీ టీ ?"

"ఇంకా కాఫీ, టీల దగ్గరే ఉన్నావా సంపత్?"

"నా కింతవరకు ఏ మత్తు పదార్థము తియ్యగా కనిపించలేదు మత్తుకోసం త్రాగుదామంటే నా మనసు పాడయి పోలేదు " అన్నాడు అస్తానా మరోసారి హెచ్చరించి, నౌకర్ తెచ్చిన కాఫీ త్రాగి వెళ్ళిపోయాడు

సంపత్ లేవబోయాడు జ్వరం వచ్చి పట్టుంది లేచి బాబుకు ఫోన్ చేశాడు

"అప్లికేషన్స్ సార్ట్‌వుట్ చేశావా? నువ్వు యెన్నిక చేసి ఇంటర్వ్యూ పంపిన వారంతా రికమండేషన్ లెటర్స్ జత చేశారా మూడు మాత్రం ప్లేన్‌గా ఉన్నాయా అందులో రాజగోపాల్, శిలాల అప్లికేషన్స్ ఉన్నాయా అవి మినిష్టర్, అస్తానా రికమండెడ్ కేసులులే. రికమండేషన్ లేనివారిని టిక్ చేసుకో. నీకు నచ్చిన వారిని ఎంపిక చేసుకో . గుడ్ గుడ్ నాకు బాగా లేదు బాబూ. డాక్టరు అక్కరలేదు రెండు గంటలు నిదుర చాలు థాంక్యూ "ఫోన్ పెట్టేసి- వెళ్ళి పడుకున్నాడు

"అయ్యగారూ' డాక్టరుగార్కి ఫోన్ చేయనా?"

"నాకేమయింది రా'" గుమ్మముతో నిల్చున్న పనివాడిని అడిగాడు


"మీరు ఈ సమయములో ఇంట్లో ఉన్నారంటే "

"నీ తెలివితేటలు మీరి పోతున్నాయి గాని వెళ్ళు నాల్గు గంటల వరకు యెవ రొచ్చినా లేపకు అర్థం అయిందా?"

"అదేవిటండీ, భోజనము చేయరా'" ఆదుర్దాగా చూచాడు అక్కరలేదని చెప్పాడు వాడు కిటికీ తెరలు దింపి, కూలర్ స్విచ్చి ఆన్ చేసి వెళ్ళిపోయాడు.

సాయంత్రము లేచి స్నానం చేశాక చాలా ఫ్రెష్‌గా అనిపించింది ఆకలిగా ఉంది పనివాడికి వంట చేయమని చెప్పాడు వాడిచ్చిన కాఫీ త్రాగి సీతను చూద్దామని వచ్చాడు సీతలేదు ఇంట్లో నాయుడు, అస్తానా, శర్మ, గుప్త, కూర్చుని పెద్దగా నవ్వుకుంటున్నారు యెందుకో అర్థం కాలేదు పిల్లలు అంకుల్ అంకుల్ అని యెదురుగా రాకపోతే, వాళ్ళకు కనిపించకుండానే వచ్చేద్దాం అనుకున్నాడు పిల్లల గోలకు ఇటు తిరిగారు ఇద్దరి భుజాలపై చేతులు వేసి తీసుకు వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు తప్పు దన్నట్టు అందరికీ విష్ చేశాడు

"మమ్మీ లేదా డాలీ?"



"నీ పుణ్యమా అని సీత మందిరాలు, మఠాలు పట్టిందయ్యా."

గుప్తా వెటకారంగా అన్నాడు.

"మమ్మీ రామకృష్ణ మఠానికి వెళ్ళింది అంకుల్. చిన్మయానందగారి ఉపన్యాస ముందట." డాలీ చెప్పింది. అతను కళ్ళు పెద్దవి చేసి చూచాడు. డాలీ యెదిగిపోయింది. మంచి, చెడు తెలుస్తున్నాయి. టిల్లూ ఇంకా పసివాడే.

"అంకుల్ టి వి. కనిపెట్టిం దెవరు? గ్రహం బెల్ కదూ!" టిల్లూ అడిగాడు.

"కాదు కాదు. ఇప్పటికి లక్షసార్లు చెప్పాను. మరో లక్షసార్లు చెబుతాను, బెయిర్డ్ కదా?" సంపత్ వంక చూచింది డాలి.

"అవును. బెయిర్డ్, టి వి కనిపెట్టాడు, గ్రహమ్‌బెల్ టెలిఫోన్ కనిపెట్టాడు" నెమ్మదిగా చెప్పాడు

"నేను చెప్పలే" డాలీ గంతులు వేసింది.

"డాలీ టిల్లు నీకంటే చిన్నవాడు. తప్పులు చెప్పవచ్చు. అతన్ని హేళన చేయ్యవద్దు డియర్."

"పెద్ద పోజు పెడతాడు అంకుల్" ఫిర్యాదు చేసింది

"అమ్మకంటే రెండాకులు యెక్కువ చదివేలా ఉంది" అన్నాడు అనగానే మిగిలినవారు గొల్లున నవ్వారు. సంపత్ వైపు చూచి, అతడి వాడిచూపులు భరించలేక తలలు తిప్పుకున్నారు.

"డాలీ! బీబితో చెప్పి, మంచి టీ చేయించుకురా" డాలీని పంపి, వాళ్ళ దగ్గరగా వెళ్లాడు.

"పిల్లలముందు ఇలాంటి ప్రస్తావన తెస్తే జాగ్రత్త!" హెచ్చరిస్తున్నట్లుగా అన్నాడు.

"నా ఇంటికి వచ్చి నన్నే అవమాన పరుస్తావా? నీ అంతు చూస్తాను" గుప్త లేచాడు.

"నువ్వు మునిగిపోకుండా చూచుకో. తరువాత నా అంతు చూద్దువుగాని" వెటకారం చేసి వెనక్కు వచ్చాడు. టిల్లు కళ్ళింత చేసుకుని చూచాడు.

బీబి ఇచ్చిన టీ త్రాగి అతను బయటికి వచ్చాడు. అతని వెంట డాలి బయటికి వచ్చింది. కారు ఎక్కాడు.

"అంకుల్ " సందేహిస్తూ నిలబడింది.

"చెప్పమ్మా" ఆప్యాయంగా అడిగాడు. డాలికి అతనంటే విపరీతమయిన

అభిమానము. అంత ఆప్యాయంగా తమకు కానుకలు తెచ్చేవారెవరు! తల్లి అయినా విసుక్కుంటుందిగాని, అతను విసుక్కోడు.

"మమ్మీ బయటికి వెళ్ళగానే, డాడీ ఫోన్ చేస్తే వీళ్ళు వస్తారు. ఎప్పుడూ మీమీద ఏదో మాట్లాడుతారు. మొన్న మీ కారు నంబర్ ప్లేటు దొంగలించుకు వచ్చారు అంకుల్" అన్నది అమాయకంగా.

"నా కారు నంబర్ ప్లేటు నా దగ్గరే ఉందమ్మా."

ఆ అమ్మాయి నమ్మనట్టు చుట్టూ చూచింది. విస్మయంగా అతని వంక చూచింది.

"నిజమే మరి మళ్ళీ పెట్టారేమో."

"అయి ఉంటుంది. నువ్వు నిశ్చింతగా ఉండు. ఇలాంటివి ఏం ఆలోచించవద్దు. నీకెప్పుడయినా మమ్మీ లేనప్పుడు భయమయితే నాకు ఫోన్ చెయ్యమ్మా" అని ఆమె చేతిపై ముద్దు పెట్టుకొని వదిలేశాడు కారు సాగినట్టే అతని ఆలోచనలు సాగిపోతున్నాయి. ఎంత ఆలోచించినా డాలీ చెప్పిన నంబర్ ప్లేట్ల విషయము అతనికి తోచలేదు. ఇంటికి వెళ్ళి ఆకలి కూడా మరిచిపోయి ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"అయ్యో! అన్నం చల్లారిపోయింది" అన్నాడు నౌకరు. లేచి వెళ్ళి భోజనము చేశాడు. అతని మనసు పరి, పరివిధాలుగా ఆలోచిస్తుంది. వ్యాపారం అభివృద్ధి చెందినవారు, డబ్బు సంపాదిస్తూ వ్యసనాలకు బానిస లెందుకవుతారో అర్థం అయింది అతనికి. దారసలామ్‌నుండి వచ్చిన షిప్పు, దాన్ని సోదా చేయటం గుర్తుకు వచ్చింది. మధ్యాహ్నము నిదుర, అస్తవ్యస్తంగా ఉన్న ఆలోచనలు అతడిని నిదురకు దూరం చేశాయి. ఇక లాభం లేదని రెండు కామ్‌పోజ్ మాత్రలు వేసుకుని పడుకున్నాడు.

మర్నాడు ఆఫీసులో అడుగుపెట్టి బెలీ నొక్కాడు. అప్పుడు గుర్తుకు వచ్చింది కొత్త అమ్మాయి సెక్రటరిగా వచ్చిందని. బాబు వచ్చాడు ఆ అమ్మాయికి టైప్ షార్ట్‌హాండ్ వచ్చని చెప్పాడు.

"స్టెనోకి వివరాలు చెప్పి, నువ్వు విశాఖపట్నం వెళ్ళిరా" అన్నాడు.

"అలాగే సర్. " బాబు వెళ్ళిపోయాడు. ఆఫీసులో సంపత్‌ను సర్ అంటూనే సంబోధిస్తాడు బాబు.


సంపత్ తల యెత్తి తన ముందర నోటుబుక్కు, పెన్సిల్ పట్టుకున్న యువతిని చూచి తెల్లబోయాడు. అతని నోటి నుండి ఎంత ప్రయత్నించినా ఒక్కమాట పైకి రాలేదు.

"గుడ్‌మార్నింగ్ సర్!" ఆమె అభివాదం చేసింది. అది వ్యంగ్యమో గౌరవమో అర్థంకాలేదు, చిలిపి సునీతి కాదు, గంభీరమయిన స్త్రీమూర్తి

"మార్నింగ్" అన్నాడు అస్పష్టంగా.

ఆమె రూపమే మారిపోయింది. పొడుగాటి వాలుజడకు బదులు నెత్తిన చిన్న పాటి ద్రాక్ష బుట్టంత కొప్పు, చెవులకు ఒకొక్క డ్రాపింగ్ పర్ల్‌తో ఉన్నలోలకు, పట్టు చీరలో హుందాగా వుంది.

"నన్ను వెళ్ళమంటారా సర్!"



కోసం సెక్రటరీ అమ్మగారు వచ్చారు."

"ఇక్కడికి రమ్మను" అన్నాడు వాడు టీ కలిపిచ్చి వెళ్ళిపోయాడు.

అస్తానా అరెస్ట్‌వార్త సీతకు ఫోన్ చేయాలని డయల్ చేశాడు ఎంగేజెడ్ శబ్దం వచ్చింది. ఫోన్ పెట్టేసి టీ తాగుతుండగా సునీతి వచ్చింది ఆమె ఈ ఇంటికి రావటం ఇదే మొదటిసారి. ఆమె కళ్ళు యెప్పటిలా రోషంతో తళ తళ మెరవటంలేదు దీనంగా, విషాదం గూడుకట్టుకున్నట్టున్నాయి

"కూర్చోండి" ఎదుటి సీటు చూపాడు

"థాంక్స్." కూర్చుంది. అతను టీ ఆఫర్ చేస్తే తీసుకుందామనే ఉంది. అతను అలాంటి ప్రయత్నం ఏం చేయక ఫైలు తీసుకుని చూస్తూ సంతకాలు పెట్టాడు.

"గుడ్‌మార్నింగ్ సంపత్ భయి " సుశీల్ దేశాయి వచ్చాడు. అతడు ద్రాక్ష తోటల యజమాని. అతనితో మాట్లాడుతుండగానే ఇంకెవరో వచ్చారు. అలా గంటలు గడిచాయి.

సునీతి ఇబ్బందిగా కూర్చుంది. అక్కడే వారి ఫలహారాలు, మరోసారి కాఫీలు అయ్యాయి ఆకలి బాధ, యత ఆమెను కృంగదీశాయి. కూర్చుంది.

"ఎక్స్‌క్యూజ్ మి డియర్ ఫ్రె మళ్ళీ కలుద్దాం ఒకసారి డి ఎస్.పి కలసి రావాలి." లేచాడు సంపత్. అ సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. అ లేచి గదిలోకి పోబోతూ ఆగాడు. చుకు కూర్చుంది సునీతి

"ఏమయినామాట్లాడాలా మిస్ సు అతను చాలా మృదువుగా అడిగాడు


"ఆఁ.."ముఖం కిటికీ దిక్కు తిప్పి "నాకు కొంత డబ్బు అడ్వాన్స్ కా మొన్న అవసరముండదనుకున్నాను ఆపైన చెప్పలేక పోయింది గొంతు అడ్డం పడినట్టు అయింది.

"యెంత కావాలి?"

"ఒక నెల జీతం అడ్వాన్స్‌గా నెల. నెల కొంత కట్ చేసుకోం అన్నది.

"ఆల్‌రైట్ " అతను పడక లోకి పోయాడు. అతని చెవులకు మాటలు వినిపిస్తున్నాయి

"హలో, డాక్టరుగారూ కొంత న్నాను. మా అక్క ఉత్తరం, చె



యి. మధ్యలో ఆపకండి ప్లీజ్
తెలుసు మందుల ఖర్చయినా కావాలి.
న కోలుకుంటున్నారు. ఇప్పుడు
ష్ట చేయొద్దని తెలుసు పరిస్థితులు.
తో మీ ఋణం తీర్చుకోలేనిది
హ్యా డాక్టర్ థాంక్యూ తప్పక
ుతుంది అక్కయ్యా."
ఆమె పరిస్థితి అర్థం అయింది అతనికి.
) తెచ్చి ఇచ్చాడు. ఒణికే చేతులతో
) తీసుకుంది.
'థాంక్యూ " తలెత్తి చూచింది.
ను తననే చూడటం గ్రహించింది—
ాపుల్లోనే ఆప్యాయత, జాలి, ఆత్మీ
ఆమెను ఒక్కక్షణం విచలితురాలిని
యి.
"సంపత్!" ఆమె హృదయం చీల్చు
వచ్చిందా పిలుపు.
అతను అపనమ్మకంగా రెప్పలు
ంచి ఏమో అడగబోయాడు.
"ఇంత పెద్ద గండం గడిస్తే, ఫోన్
యనా చేశావా, ఇప్పుడు నేను పరాయి
్ప అయిపోయానులే." నిష్ఠూర
డుతూ వచ్చింది సీత. ఆమెని చూస్తూనే
ుతి ముఖంలోని రంగులు మారి

పోయాయి.


"థాంక్యూ వెరిమచ్ సార్. గుడ్ మార్నింగ్ మేడమ్ " ఆమె చకచక బయటికి వెళ్ళి కళ్ళు తుడుచుకోవటం గమనించాడు సంపత్.

"అలా రాయిలా నిలబడ్డావేం? నేనంటూ బ్రతికి ఉన్నానని గుర్తుందా అసలు?" సీత కంఠం ఖంగున వినిపించింది

"నేను బ్రతికినన్నాళ్ళు ఆ మాట మరిచిపోలేను. ఫోన్ చేస్తే ఎంగేజ్డుగా ఉంది రా. రా " అతను ఆహ్వానించాడు మొదటిసారిగా ఆమెపై కోపం వచ్చిందతనికి. అతను సునీతి కళ్ళల్లో అనురాగపూరితమైన మెరుపు చూచాడు. చాలా రోజులు, అంటే కొన్ని సంవత్సరాల తరువాత ఆప్యాయంగా పిలిచింది. సీత రాకపోతే మనసు విప్పి ఏమయినా చెప్పేదేమో! సీతను చూడగానే ఆమె కళ్ళు పుట్టెడు అసహ్యాన్ని కురిపించటము చూడకపోలేదు.

అతనొక నిట్టూర్పు వదిలాడు.

"అస్తానాలాంటి దుర్మార్గుడిని పోలీసులకు పట్టించావు. సంతోషించక దేవదాసులా ముఖం పెట్టావేం?"



ఇదే."

"అంతే కాదు దొంగ వ్యాపారాలు చేస్తున్నారేమో, దానికి అనువయిన సమయమూ ఇదే."

అస్తానా ఉలిక్కిపడ్డట్టు చూచాడు. సంపత్ అదేం గమనించనట్టు కుర్చీ చూపాడు

"నేను పంపిన కాండిడేట్‌కు ఉద్యోగం యెందుకు ఇవ్వలేదు "

"దొంగలుపడిన ఆరునెలలకు కుక్కలు మొరిగాయన్నట్టుంది, నీ పరిస్థితి."

"కుక్కలు మొరిగిన సంవత్సరానికి కూడా దొంగలు పట్టుబడిన కేసులున్నాయి."

"అనుభవంతో మీరు చెబుతుంటే కాదంటానా"

"సంపత్!"

"ఎస్ మిస్టర్ అస్తానా!"

"నీ పాత జీవితం, పరిస్థితులు మరచిపోయావా?"

"గతం మరిచిపోతే వర్తమానంలోనే ఉండిపోతాం భవిష్యత్తు అనేదే ఉండదు."

"కోరి నాతో విరోధం పెట్టుకుంటున్నావు."

"అదే నేను అడుగుతున్నాను కోరి నాతో స్నేహం చేయాలని తా
మెందుకని! ఇది నా కంపెనీ, న
వచ్చిన వారికి ఉద్యోగం ఇస్తాను.'
తంగా చెప్పాడు.

"ఊహు!" సిగరెట్టు దూరం
రాడు అస్తానా, కోపంగా.

"అంతకంటే బలంగా నేనూ
గలను అస్తానా!" అతని జేబులో
తీసి దూరంగా విసిరాడు.

"నీ బ్రతుకంతా నా అరచేతిలో

"నిజమా! ఏది నీ చెయ్యి!" అ
చేతిని ముందుకు లాగి చూచి
సంపత్.

"ఇక్కడ కెమరాలు, నగ్న
యువకులు, అయినింటి ఆడవా
క్రీడలే తప్ప నా బ్రతుకేం కనిపి
లేదు."

"అతి తెలివి పరుడనని మురి
నటనతో షిప్పుకోసం జైన్ వాళ్
మోసం చెయ్యటం నాకు తెలుసు
బయటబడ్డనాడు "

"నాకు బ్రతుకే లేదంటావు
బయట పెట్టు. అద్దాలమేడలో ని
వాడు ఇతరులపై రాళ్లు రువ్వరు
అస్తానా! అండర్‌స్టాండ్."

హుం! అదీ చూస్తాను." వెను తిరి

స తెలియని వివరాలు నా గురించి
ేసే నా పర్సనల్ సెక్రటరీ నడుగు
ంది" అన్నాడు. అస్తానా వెళ్ళి
మాలిని సెకెండ్‌షో సినిమాకు
ం. నౌకర్లను లేపి చెప్పాడు.
టి శబ్దమయినా తను పిలిచేవరకు
వేయకూడదని. గూర్ఖా రెండు
గా రావటం లేదు. గేటుకు తనే
సి వచ్చాడు. అతను లైట్లన్నీఆర్పి
గదిలో గ్రీన్ లైటు వేసుకుని
న్నాడు. మాటి మాటికి తన చేతికి
ేడియం గడియారము చూచు
ం. కిటికీ దగ్గరగా వెళ్ళి ఒకసారి
పళ్ళీ వచ్చి మంచముపై వెలికిలా
న్నాడు. అతని కళ్ళముందు అర
తెల్ల గులాబిలా కనిపించింది
ఉదయం ఆమె తెల్లటి దుస్తుల్లో
ముచ్చటగా ఉంది. దగ్గరగా తీసు
ఆమె చెక్కిళ్ళు నిమరాలని యెంత
అనిపించింది. కాని ఆమె చూపులు
ుగు ముందుకు వేయనీయలేదు.
ంతకాలు పెట్టవలసిన కాగితాలు
పెట్టి అవి అర్జంటుగా వెళ్ళాలని
ె. తనను తాను నిగ్రహించు
ు.
ను తీయటి ఊహలలో కన్ను
ు. బయట ఈలలు, బూట్లచప్పుడు
ె. ఉలిక్కిపడ్డట్టు లేచాడు. కాలింగ్
ోగింది. అతను నైటుగౌను వేసు
న్చాడు. నౌకర్లు యజమాని ఆజ్ఞ
మెట్ల దగర నిల్చున్నారు.

"లైటువేసి తలుపు తియ్యండి."

వాళ్ళు లైటు వేసి తలుపు తీశారు. సబిన్‌స్పెక్టర్, జవాన్లు, చేతులకు బేడీలు తగిలించిన అస్తానా అనుచరులు వచ్చారు.

"సారీ మిస్టర్ సంపత్." సి.ఐ.బి ఏజెంటు సంపత్‌తో కరచాలనం చేశాడు.

"మీ మీద నిఘా ఉంచాము. ఏమి అనుకోరుగా."


"మీరు నిర్మోహమాటంగా విషయం ఇది అని చెప్పటం మంచిదయింది. నేను ఆలోచించాను. లేకపోతే అసలు విషయం బయటికి వచ్చేదికాదు" వారిని అభినందించాడు. అస్తానా తల వంచు కున్నాడు.

"మనిషిలా యెలా బ్రతుకుదాం అనే తపనకంటే, ఒకేరోజు యెలా లక్షాధి కార్లు కావాలి అనే ఆలోచన యెక్కువయింది ప్రజల్లో. ఐయామ్ సారీ మిస్టర్ అస్తానా! మీరు మారుతారని ఆశించే మీ పనులను ఆరా తీయలేదు" అన్నాడు జాలిగా.

అస్తానా ఏం మాట్లాడలేదు. నేరం చేస్తూ పట్టుబడినవాడు ఏమంటాడు? అందరూ వెళ్ళిపోయారు. స్టేట్‌మెంటు ఇవ్వటం తదితర ఫార్మాలిటీస్ ముగిసే సరికి తెల్లవారింది. ఒక అరగంట పడుకుని లేచి స్నానముచేసి వచ్చాడు. అప్పుడే యెలా తెలిసిందో అభినందనల వర్షం కురిసినట్టు ఫోన్‌లో అందరికీ జవాబులు చెబుతూ కూర్చున్నాడు. టీ సరంజామాతో నౌకర్ వచ్చాడు.

"పేపర్ రాలేదా?"

"ఇంకా రాలేదయ్యా. సంతకాల



"ఏం లేదు. రాత్రంతా నిదురలేదు. నువ్వు కూర్చో ఒక్క ఫోన్ కాల్ చేసి వస్తాను."

అతను డాక్టర్ రెడ్డికి డయల్ చేసి అతనికోసం నిల్చున్నాడు. సీత లోపలికి వెళ్ళిపోయింది.

## 33

"నాన్నా!" సునీతి ఆనందంగా తండ్రిని చూచింది. కర్ర పట్టుకుని నడుస్తున్నాడు. పడిపోయిన చేతికి, కాలుకు మెటాలిక్ సపోర్ట్ పెట్టారు. అది కాస్త బరువు అయినా నడువగలుగుతున్నాడు.

"అమ్మా!" అతని పిలుపులో అనురాగం, ఆప్యాయత పోటీ పడుతున్నాయి.

"నాన్నా! మీరు ఈమాత్రం తిరుగుతున్నారంటే నాకెంతో ఆనందంగా ఉంది." ఆప్యాయంగా అతని చేతులు నిమిరింది. అతని మూతి ఒంకరపోయింది. కన్నుకూడా కాస్త ఒక పక్కకు చూస్తున్నట్టు అనిపిస్తుంది.

"అక్కయ్య ఉత్తరం వచ్చిందా సునీతీ?"

"వచ్చింది నాన్నా" అన్నది. అతడిని ముందుకు నడిపిస్తూ.

"ఊఁ డబ్బు ఏమిటో ఆడపిల్ల నుండి ఆశించటము తప్పుగానే కనిపిస్తుంది అంతా ఖర్మ" అన్నాడు

"నాన్నా! నువ్విలా లోలోన బాధపడుతూ రోగాన్ని పెంచుకుంటున్నావ నేను పడిన శ్రమంతా బూడిదలో పోసి పన్నీరవుతుంది. మీరిలా ఆడపిల్ల ఈ పిల్ల అన్నారంటే అసలు మీతో మాట్లదను. అక్కయ్య డబ్బు పంపినా తేర పంపదు. వాళ్ళ పాపను చూచుకోటాని అమ్మ వెళ్ళింది" అన్నది.

"చివరికి మీ అమ్మచేత కూడా పని చేయించాను "

సునీతి చురుకుగా చూచి అతడిని మంచంమీద కూర్చోబెట్టి బయటికి వెళ్ళిపోయింది. రెండురోజులు తండ్రిని చూడటానికే రాలేదు. మూడోరోజు వచ్చిన ముభావంగా మాట్లాడించి వెళ్ళిపోయింది అతనికి అర్థం అయింది. ఆమె అలక సాగిస్తుందని. నిజమే తను రోజు రోజుకు ద్రిగ్గుళ్ళిపోతే వాళ్ళను యాతన పట్టినవాడే అవుతాడు. తప్ప లాభం ఉండదు. అతను మనసు గట్టి చేసుకున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చి తృప్తిగా కళ్ళు మూసుకున్నాడు.

(సశేషం)

# సాహసంతో దేశం తిరిగి ముందడుగు

# 1975-76

# ఉత్పత్తి - కార్యనిర్వహణలలో మెరుగు

* ఆర్థిక రంగం 5.5 శాతం పెరుగుదల రేటు సాధించింది. 1974-75లో ఇది 0.2 శాతం ఉండేది.

* 1974-75లో పారిశ్రామికోత్పత్తి 2.5 శాతం ఉంటే ఇప్పుడు 4.5 శాతానికి పెరిగింది.

* ఆహార ధాన్యాల ఉత్పత్తి 114 మిలియన్ టన్నులను చేరుకుంటుందని అంచనా.

* పబ్లిక్ రంగసంస్థల మొత్తం ఉత్పత్తి రమారమి 36 శాతం పెరిగింది.

* రైల్వేలు, తంతి-తపాలశాఖలు, సమయపాలన, పనులపట్ల శ్రద్ధ, మర్యాదలతో ప్రజాసేవలో మెచ్చుకోదగినంత అభివృద్ధి.

DAVP 76/93

# అమ్మడూ కళ్ళజోడూ

"ప్రియబాంధవి"

అమ్మడు ఇంటరు పాసయి విశాఖపట్నం వచ్చింది కాలేజీలో చేరటానికి. ఐతే మిగతా ఊళ్ళలో కాలేజీలు లేవా అనేరు! అయినా విశాఖలో చదవటం అదో మోజు! అదీకాక వాళ్ళ బాబాయీ పిన్నీ వుండటం ఒక విశేషం. కాలేజీలో చేరటానికి బాబాయిని తీసుకుని కాలేజీకి వచ్చింది అమ్మడు.

కాలేజీలో జాయినయే తతంగం పూర్తి చేసుకుని బయటపడేసరికి వరండాలో రకరకాల సీతాకోక చిలుకలు ఉండటం చూసి ఆశ్చర్యపోలేదు కాని వాళ్ళలో చాలమందికున్న కళ్ళజోళ్లు మహా ఆకర్షించాయి! అయితే అమ్మడికి మాత్రం ఒక సందేహం కల్గింది. ఇంత మందికీ కళ్ళ జబ్బు లేనా అని! లేకపోతే ఎందుకు వేసటారు? అని ప్రశ్నించుకుంది అమ్మ

"పద అమ్మడూ!" అన్న బా పిలుపుతో ప్రస్తుతానికి వచ్చింది. మీదకు చేరి బస్సు అని పిలవబడే 'పార్శిల్ ఎండ్ లగేజ్ వేన్' లా వాహనంలో ఇద్దరూ రూలబడ్డారు హూనమయినా ఇల్లు చేరారు!

ఈ బస్సు ప్రయాణంలో రెండ్రో పాటు అమ్మడు అదోలా ఫీలయే ఒళ్ళంతా చచ్చినట్లయేది అలా ముడ కుని నిలబడేది. ఆ కండక్టరు కూడ వాళ్ళవద్దే తచ్చాడి టిక్కెట్లు చింపుతా ఆ త్రాష్టం వెనక్కి పోడేం అనుకు అమ్మడు అమాయికంగా! అ డికేం తెలుసూ అసలు రహస్య నాలుగు రోజులు కాలేజీకి వె



శరీరానికి 'పరస్పర్శ' అలవాటయి యింది. మరో మార్గం లేక!

ఇలా రోజూ కాలేజీకి వెళ్తోంది కాని కళ్ళన్నీ అమ్మాయిల కళ్ళజోళ్ళ పే! అబ్బ! అంతలేపి కన్నులున్న నాక్షి'కి కూడ ఎంతపెద్ద కళ్ళజోడో! దులోనూ ఆ స్కైబ్లూ లెన్సెస్'ఎంత చ్చటగా ఉన్నాయి? అనుకుంది మ్మడు.

ఆ రోజు మధ్యాహ్నం 'లీజర్ వర్'లో లైబ్రరీలోకి వెళ్ళింది.ఇలా ఏదో ళ్ళజోడు గూర్చే ఆలోచిస్తోంది. ఆలో నలనుంచి తేరుకుని పుస్తకం విప్పింది. దుకో పేజీలన్నీ అలికేసినట్లున్నాయి. హెడ్డింగు' తప్ప మిగతా అక్షరాలన్నీ 'జిబిజిగా' చీకటిగా కన్పించేయి. కళ్ళు లుముకుని చూపింది. ఏవో రంగు— ంగుల సున్నాలు తిరుగుతున్నట్లున్నాయి. వి రోదసిలోని గోళాల్లాగున్నాయి.

"ఇదేం చెప్మా?" అనుకుంది అమ్మడు ాష్‌బేసిన్ దగ్గిర ముఖం కడుక్కుని ుమాలుతో కళ్లు తుడుచుకుంది. ైబ్రరీలో ఉండబుద్ధి కాలేదు. దగ్గర్లోనే న్న 'పాకవిలాస్'లో స్ట్రాంగ్ కాఫీ తాగితే బుర్ర చురుకందుకొంది.

ఆ తర్వాత క్లాస్‌లో కూడ బోర్డుమీద ఎకనామిక్స్ లెక్చరర్‌గారి 'గ్రాఫ్' అంతు పట్టలేదు. గీతలు రెండేసిగా ఉన్నాయ్! ఎలాగో ఆ గంట గడిపి ఇల్లు చేరింది అమ్మడు.

సాయంత్రం ఎక్కడికీ వెళ్ళక వీధి అరుగు మీదే ఒంటరిగా కూర్చుని సన్న జాజి పందిరివైపు పరధ్యాన్నంగా చూస్తోంది.

"ఏం పరధ్యానంలో పడ్డావ్ అమ్మడూ?" అన్న బాబాయి పలకరింపుతో ఉలిక్కిపడింది. తమాయించుకుని తన లైబ్రరీ గోళాల అనుభవం ఎకనామిక్స్ గ్రాఫూ—ఏ కరువుపెట్టింది. ఆ బాబాయి మాత్రం ఏమంత అనుభవశాలి కనుక? ఈ మధ్యనే ఇరవై దాటని పిన్నిని పెళ్ళి చేసుకున్నాడు. బాబాయికి ఇంకా థర్టీస్‌లో పడందే: బహుశా ఈ దసరాల్లో తండ్రి కావచ్చు!

బాబాయికే సరిగా అంతుపట్టలేదు. సరే నని డాక్టర్ 'నేత్రావధానం' దగ్గరకు తీసు కెళ్ళేడు. అతని మెల్లకన్ను చూట్టంతో అమ్మడుకి నవ్వొచ్చింది. అయినా కళ్ళ డాక్టరు కదా' ప్రక్కనున్న గదిలోకి తీసు కెళ్ళి దూరంగానూ దగ్గిరగానూ అక్షరాలు చదవమన్నాడు. చాలవరకూ బాగానే చదివినా చివరి అక్షరాలు తడబడిపోయింది.

"హుం!" అంటూ మూలిగి డాక్టరు అమ్మడ్ని స్టూలు మీద కూర్చోమన్నాడు. గదిలో లైటు ఆర్పేసాడు! . అమ్మడికి ముచ్చెమటలూపోసేయి. గదిలో అంధ కారం బాబాయి కన్పించలేదు. ఇంతలో ఏదో చిన్న వెలుగు ఒక బల్బుతోనున్న మెషిన్ తెచ్చి—చిన్న మిర్రర్‌తో తన కంట్లోకి లైట్‌ఫోకస్ చేసేడు. కళ్ళు జిగేల్‌మంటే కళ్ళు మూసుకుంది అమ్మడు. "నా కళ్ళలోకి చూడాలమ్మాయ్" అంటూ ఆ మిర్రర్‌తో ఇటూ అటూ చూసేడు.

ఏమిటీతని సాహసం? మరీ దగ్గరగా ముఖంపెట్టి కళ్ళలో కళ్ళుపెట్టి చూస్తాడేం? అదీకాక—ఇంకా తన కళ్ళలోకి చూడమంటున్నాడు — అనుకుంది అమ్మడు.




అదీ ఆర్పేసి - చిన్న పెన్ టార్చీతో అలా మరీ మరీ - మీద పడ్డాడేం? అతడి ఊపిరికూడ ముక్కులో కొస్తున్నంత దగ్గరగా ముఖంలో ముఖంపెట్టి చూడటంతో కళ్ళు మూసేసింది అమ్మడు. మరీ చిరాకేసింది అతగాడూరు కుంటేనా? జబ్బ పట్టుకుని—రెండు రెప్పలూ బలవంతంగా విడదీసేడు! శరీరం జలదరించింది సర్వనాశనం అయేటట్లుంది ఈ చీకట్లో - అనుకుంది అమ్మడు. అయినా భరించక తప్పదు!

ఆ తర్వాత - ఈ లెన్సూ - ఆ లెన్సూ మార్చి మార్చి ... అటుచూడు - ఇటు చూడు - అంటూ నానా హైరానా పెట్టి, ఏదో రాసి చీటి అమ్మడి కిచ్చేడు. ఆ చీటీ చూసేసరికి ఆల్జీబ్రా-జ్యామెట్రీ కలగా పులగం చేసినట్లుంది. ఏవో ప్లస్‌లూ, మైనస్‌లూ...డిగ్రీలూ డివైడెడ్‌బైలూ చూసేసరికి ఈ డాక్టరుకి మెల్లతోపాటు పైత్యం కూడ ఉందేమో నన్పించింది అమ్మడుకు!

ఎలాగైతేనేం బాబాయితో కలిసి బయటపడింది. మెయిన్ రోడ్‌లో 'ఆర్టీ షాప్'కి వెళ్ళారిద్దరూ కళ్ళద్దాల కోసం. ఆ షాపు చూసేసరికి—ఆ అద్దాల్లో—కళ్ళద్దాల ఫ్రేములు చూస్తూంటే - కళ్ళు చెదిరిపోయాయి అమ్మడికి. రెండు మూడు రోజుల్లో రమ్మన్నారు షాపువాళ్ళు. అప్పటికిసిద్ధం చేస్తామన్నారు.

ఆ మర్నాటినుంచీఅమ్మడుకు హుషారు ఎక్కువైంది. తను కళ్ళజోడులో మహదర్జాగా ఉండొచ్చునని మురిసిపోయింది. ఆ మీనాక్షీ, సరళా, లతా ఇలా అందర్నీ చూసి తను మూర్ఛపోనక్కరలేదనుకుంది అమ్మడు. నిజంవే! అమ్మడుకు మాత్రం ఏం తక్కువా? సుమారు పొడుగ్గానే ఉంది


ష్మడు. పచ్చని మేనిఛాయ—సళాను
ంటి శరీరం-సంపంగి లాంటి ముద్దొచ్చే
ుక్కు — తిమ్మనార్యుడే ఉంటే—
మ్మడు ముక్కుమీద పద్యమేం కర్మ?
బంధమే వ్రాయకపోయేవాడా? అమ్మ
ని కాటుక కళ్ళు—కాటుక పెట్టుకున్నట్లే
మింపజేస్తాయి. మీ నాల్గా—సోగ దేరి
ంటాయి—పోతనామాత్యుడే ఉంటే—
రస్వతిమీద—'కాటుక కంటి నీరు '
నకుండా—అమ్మడి కాటుక కళ్ళమీద—
ంటు తేనియల కవిత్వం—ధారావాహి
ంగా వ్రాయడే? అలాంటి అమ్మడికి
క్కటి కళ్ళజోడు మీద మనసు పోయిం
ంటే అబ్బుర మేముంది?

ఆ రోజు సాయంత్రం ఆప్టీషియన్స్
దకు వెళ్ళి తనకు నూటయే లేత నేరేడు
రంగు పల్చని ఫ్రేమ్‌లో-పెద్ద లెన్స్‌తో -
కళ్ళద్దాలు అమర్చి ఉండేసరికి—ఎవరూ
చూడకుండా ముద్దుపెట్టుకుని — నిలువు
టద్దంలో చూసుకుంటూ — కళ్ళజోడు
అమర్చుకుంటే-అప్సరలను తలదన్నేలా
ఉంది.

ఆనందం-వయసులాగే ఉప్పొంగింది.
లేత చిరునవ్వు గులాబీ పెదాలను ముద్దా
డింది.

అందమయిన కేస్‌లో పెట్టుకుని బాబా
యితో కలిసి ఇల్లు చేరింది అమ్మడు. ఆ
రాత్రంతా అమ్మడి మనసులో తెలుగులో
ఈస్ట్‌మన్ కలర్ సినిమా డ్రీమ్ సీన్ తిరగ
సాగింది. ఎప్పుడు తెల్లవారుతుందా—
ఎప్పుడు కాలేజీకి వెళ్తానా—అనుకుంటూ
ఉవ్విళ్ళూరుతూ గడిపిందా రాత్రి అమ్మడు!

మర్నాడు-టిప్-టాప్‌గా తయారయి—




మేచింగ్ డ్రస్సప్‌తో-కళ్ళజోడును ముద్దా
డుతూ అద్దంలో పదేపదే తన ప్రతిబింబం
చూసుకుని మురిసిపోతూ - ఎలాగైతేనేం
బయటపడింది బస్సుకోసం.

చూస్తూండగానే ఒకటి రెండు బస్సులు
దాటిపోయాయి. ఒక బస్సు వచ్చి ఆగింది.
ఇంకా దగ్గరగా రానీ అనుకుంది అమ్మడు.
ఇంతట్లో బస్సు కదిలిపోయింది మరో
బస్సు వచ్చింది. మరి దగ్గరగా రాదు కాబో
లనుకుని దాన్ని అందుకుందుకి పరుగు
గెత్తబోతే — ఆ కండక్టరు "చావాలని
ఉందా?" అంటూ చీవాట్లు వేసాడు.
అమ్మడు మూతి ముడుచుకుని - అలిగి-ఆ
బస్సు ఎక్కలేదు. ఒక అరగంట గడిచే
సరికి—కిట కిటలాడుతూ మరో బస్సు
వచ్చింది. అది ఆగటంతోనే ఫుట్‌బోర్డు
ఎక్కబోతే—రెండుసార్లు తన స్లిప్పర్లు

## "భ్రాంతి"

సచిత్ర మాసపత్రిక

ముఖ్య ప్రకటన!

ఇన్నేళ్ళ భ్రాంతి ఏం సాధించింది - సమీక్షల పోటీ నిర్వహిస్తున్నాము.

ఉత్తమ సమీక్షలకు బహుమతులున్నాయి.

1. సమీక్షలు ప్రధానంగా భ్రాంతిని పొగడ్తలతో నింపేసి వుండాలి. భ్రాంతిపై విమర్శ తలపెట్టిన భాగాలున్న సమీక్షలు పోటీకి అర్హములు కావు.
2. అవకాశమున్న మేరకు ఇతర పత్రికలపై విరుచుకుపడాలి. ఇతర పత్రికలపై విమర్శలున్న సమీక్షలకు ప్రత్యేక ప్రాధాన్యత వుంటుంది.

త్వరపడండి! పొగడ్తల మాల లందించండి! బహుమతు లందుకోండి!

—ఎడిటర్, భ్రాంతి

తా క భ్రాంతి బలహీనతలు కప్పిపుచ్చి వాటినే భ్రాంతియొక్క గొప్పలుగా చిత్రీకరించేందుకు వలపిన (ఉచిత) చిట్కాలకోసం సంపాదకుడిని సంప్రదించండి.

---

స్లిప్ అయాయి. ఫుట్‌బోర్డు పాదాలకి తగలందే! అమ్మడు ఇలా "సప్త పాదాలు' త్రొక్కుతూండగానే ఆ బస్సు కదిలిపోయింది.. ఎలాగైతేనేం తడుముకుంటూ మరో బస్సులో జొరబడింది.

'ద్వారకా ఎంపోరియం' హాల్టులో ఎవరో పలకరిస్తే వెనుతిరిగి చూసింది. "ఇటు చూడవోయ్! నేనూ మీనాక్షిని" అంటూ తన భుజాల్ని ప్రక్కనుంచీ తట్టితే కళ్ళజోడు తీసి చూసింది మీనాక్షిని. మీనాక్షి ఫకాల్న నవ్వింది.

ఎలాగైతేనేం కాలేజీ చేరుకుని మేడ మెట్లు ఎక్కబోతూంటే ఎత్తెత్తి కాళ్ళు రెండేసి మెట్లపై వెయ్యసాగింది. మీనాక్షి నవ్వు ఆపుకోలేక పోయింది.

"ఏమిటోయ్ మెట్లన్నీ మరీ ఎత్తుగా వచ్చేస్తున్నాయ్?" అంది అమ్మడు అయోమయంగా.

"ఓహో క్రొత్త కళ్ళజోడా? ఎంపవరుందోయ్?" అని ప్రశ్నించింది మీనాక్షి.

ఏదో జవాబు చెప్పి క్లాస్‌రూంలో అడుగుపెట్టబోతూండగా ద్వారం తగి (గుమ్మం) ముందుకు తూలబోయింది ఎలాగో సర్దుకుని క్లాసులో కూర్చుంది బొటనవ్రేలు తెగబాధ పెట్టూంది. కళ్ళంట నీళ్ళు చిమ్మాయి. క్లాసురూంలో అంత కలగాపులగంగా నీళ్ళలో ఈదులాడ తున్నట్లు కన్పించసాగేరు. ఎకనామిక్స్ లెక్చరర్ తాటకిలా కన్పించింది! బోర్డు మీద వ్రాసినదంతా రంగుల రాళ్ళలోంచి చూస్తూన్నట్లూ అక్షరాల అంచుల్లో పంచ రంగులూ కన్పించసాగేయి. మధ్యలో లెక్చరర్ ఆవలిస్తే ఆ నోరూ, పళ్ళూ

నాగమ్మ సినిమాలో— మాయలపకీరు
క గృహంలా రంగుల్లో భయం
ంగా కన్పించింది.

నోట్సు వ్రాద్దామని పెన్ తీస్తే మూత
క్రిందపడింది. క్రిందకు వంగి తీయ
తూ ప్రక్కనున్న నీరజ చెప్పులు తడవ
ంది. నీరజకు గిలిగింతలు కాగా
దకు చూసి అమ్మడు అవస్థకి
క్కన నవ్వింది. టేబిలు క్రింద నుంచి
త తీసేసి అమ్మడికి అందించింది.
జ నవ్వుతో అమ్మడికి తల తీసేసి
యింది. నీరజను చూస్తుంటే శూర్పణ
గా కన్పించింది. ఎలాగో కోపం
ట్రోల్ చేసుకుని క్లాసు అవగానే బయట
కింది హడావుడిగా. ఈ హడావుడిలో
రండాలో ఎవర్నో గుద్దేసరికి - ఆమె
లిటిక్స్ లెక్చరర్! ఆమె చుర చుర
గాపింది అమ్మడివైపు. "సారీ! మేడమ్"
ంటూ చరచరా వరండా దాటి ఆవరణ
కి వచ్చింది అమ్మడు.

ఏ(విటీ సొద? తను కళ్ళజోడు పెట్టు
ని దర్జాగా ఉండక ఇలా ఒదిగి ఒదిగి
ంగలా రావటం ఎందుకూ? అని రోషం
ట్టుకొచ్చింది.

కళ్ళజోడు బాగా సర్దుకుని—చేతిలో
పుస్తకం అదిమి పట్టుకుని—తల నిటా
రుగా ఎగరవేసి-దర్జాగా ఆవరణ దాటింది.

ఇంతలో 'క్రీం .. క్రీం' అంటూ ప్రక్కనుంచే కారు హారన్ మ్రోగటంతో త్రుళ్ళిపడి ప్రక్కకుచూస్తే-ఇంకేముంది!

కారు విండో లోంచి ప్రిన్సిపాల్— పులిలా తనవైపు చూస్తూ... "బి-ఎలర్ట్.. డోంట్ బి స్లీపీ " అని నాలుగు చీవాట్లు వేసి కారు నడుపుకుపోయింది ఆ మహం కాళి!

ఛీ! అంటూ కోపంగా కళ్ళజోడు తీసి తన వేనిటీ బేగ్‌లో పడేసి ఇల్లు చేరింది అమ్మడు.

"ఏం అమ్మడూ? కళ్ళజోడేదీ?" అని వీధిలోంచే ప్రశ్నించిన పిన్నికి సమాధానమైనా చెప్పకుండా మూతి ముడుచుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది అమ్మడు.

నాటి నుంచీ అమ్మడ్ని కళ్ళజోడుతో ఎవరూ చూడలేదు.

ఇంతకీ ఈ రోజు అమ్మడు లైబ్రరీలో కూర్చుని ఉండగా కరెంటు పోయిందని కానీ—ఎకనామిక్స్ లెక్చరర్ గారి సుద్ద ముక్క కొన చీలి ఉండి రెండేసి గీతల్లా కనిపించే గ్రాపు గీసిందని కాని—మీకు తెలిసినా చెప్పకండేం?

అసలే అమ్మడు ఉడుకుమోతు! ★



# నా పేరేమిటో చెప్పండి

నాకు 20 చేతులున్నాయి
మనిషిని కాదు
మనిషిని బాగుచేయడానికి
నా పేరేమిటో చెప్పండి . .
నాకు 20 కొమ్మలున్నాయి
చెట్టునుకాదు
నా నీడలో చేరిన వారికి చల్లని జీవితం ప్రసాదిస్తాను
నా పేరేమిటే చెప్పండి. . .
నాలో ఇరవై రంగులున్నాయి
ఇంద్ర ధనుస్సును కాదు
నిరుపేదల జీవిత ఫలకాల మీద రంగులు వేస్తాను
నా పేరేమిటో చెప్పండి
నేను యిరవై అమ్ముల గాండీవాన్ని
సమాజంలోని ప్రజాశత్రువులందరినీ గురిచూసి కొడతాను
ఆధునిక కురుక్షేత్ర యుద్ధరంగంలో
అధర్మాన్ని వెంటాడి తరిమి తరిమి కొడతాను!

సమాచార పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.




'రాజు వెడలె'లో శోభన్ బాబు



'స్వర్గానికి నిచ్చెనలు'లో జయచిత్ర

★



తాను సమర్పించు 'మనిషి రోడ్డునపడ్డాడు' చిత్రం ద్వారా పరిచయం
గావించబడుతున్న నూతన తారలతో రాజ్ బాబు



'సీతమ్మ సంతానం'లో చలం. జయసుధ

రవిశంకర్ పిక్చర్స్ వారి రెండవ చిత్రంలో శ్రీదేవి.



# 20 రూపాయల బహుమతి పొందండి!



అల్లు రామలింగయ్య జయమాలిని గిరిబాబుఉన్న పై ఫొటో 'మహాత్ముడు చిత్రంలోనిది పై ఫోటో చిత్రమైన వ్యక్తుల కలయికగా కన్పిస్తోంది కదూ! ఆ ఫోటోకు హాస్య యుతమైన వ్యాఖ్యానం రాసి పంపండి వ్యాఖ్య సంభాషణారూపకంగా ఉండొచ్చు చిన్నకథగానూ (ఒక పేజీలోపు) ఉండొచ్చు ఉత్తమంగా భావించిన వ్యాఖ్యానానికి రు 20/- బహుమతితోపాటు, ఆ వ్యాఖ్యానం ప్రచురించబడిన జ్యోతి ఉచితంగా పంపబడుతుంది మీ వ్యాఖ్యానం ఆగస్టు 5 తేదీలోపు మాకు చేరేలా పంపండి

—ఎడిటర్

---

'పొగరుబోతు'లో ఒక దృశ్యం.



# తెలుగు తెరకు



## దేవదాస్

శరత్ 'దేవదాసు' అక్కినేని నాగేశ్వరరావుచే తెరపై ప్రాణం పోయబడి అమర ప్రేమికుడు'గా తెలుగు దేశాన చిరస్థాయిగా నిలిచాడు. ఇప్పుడు తెలుగు చిత్రాలలో నటిస్తున్న నటుడు దేవదాస్ 'పరమదుర్మార్గుడు'గా వర్ణించదగ్గ పాత్రలకు ప్రాణంపోస్తూ పేరుపొందుతున్నాడు. చిన్నచిన్న పాత్రలలో నాలుగైదు సినిమాలలో కన్పించినా 'ఓ సీతకథ' చిత్రంలో దేవదాస్ నటుడిగా తనకో గుర్తింపు పొందాడు. 'విలనీ'కి ఓ కొత్తరకం నటన నందించిన యీ నటుడు యిటీవలి 'మాంగల్యానికి మరో ముడి'లో కీలకమైన ఒక పాత్ర నిర్వహించాడు. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో డిప్లొమా పొందిన దేవదాసు సాంగ్ అండ్ డ్రామా డివిజన్‌లో నటుడిగా ఉద్యోగం నిర్వహించాడు. అక్కడే సహనటిగావున్న లక్ష్మి ఈ దంపతు లిద్దరూ తర్వాత, మద్రాసులో ఫిలిం ఛాంబర్ నిర్వహించే ఇన్‌స్టిట్యూట్‌లో ఆధ్యాపక వృత్తిని చేపట్టారు. ఇప్పుడు దేవదాసు పూర్తిగా 'సినీనటన'నే వృత్తిగా ఎంచుకొన్నాడు. అయితే దేవదాసు ప్రధానాశయం గొప్ప నటుడి నవుదామన్న దానికంటే గొప్ప దర్శకుడి నవుదామని. సినిమా గురించి తనకున్న కొన్ని నిర్దుష్టమయిన అభిప్రాయాలూ, సినిమా రంగంలో తాను పెంచుకొన్న అనుభవమూ, కలిసి అవకాశమిచ్చిన రోజు దేవదాసును దర్శకుడిగా తయారు చెయ్యొచ్చు. దేవదాసు మీ విలేఖరికి తన "సినిమా"ను సుదీర్ఘంగా వివరించారు. ఆ వివరణ ప్రకారం దేవదాసు దర్శకత్వం వహించే సినిమా తెలుగు సినిమాకో నూతనత్వం సంతరింపజేస్తుంది అలా కానప్పుడు పరిస్థితులలో రాజీ పడిపోయిన మరో దర్శకుడవుతాడు దేవదాసు జరుగుతున్న కథ, అదృష్టవంతురాలు, సిరి సిరి మువ్వ, పెళ్ళాడేబొమ్మ మొదలయిన చిత్రాలలో ఇప్పుడు నటిస్తున్నాడీ నటుడు

# నూతనతరం



## హేమా చౌదరి

నటి హేమా చౌదరికి సినిమా పరిశ్రమ కొత్తకాదు. ఆమె తల్లి బృందావనచౌదరి పినీనటి. చిన్నప్పటినుండీ సినిమాలలో నటించాలన్న కోరిక బలంగా పెంచుకొన్న హేమాచౌదరి ఆ విషయం తల్లిదండ్రులతో చెప్పటానికి భయపడిందట. నాట్యాచార్యులు వెంపటి చిన సత్యం శిష్యరికంలో నాట్యం నేర్చుకున్న యీ నటి, ఫిలిం చాంబర్ (మద్రాసు) నిర్వహిస్తున్న ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో శిక్షణపొంది డిప్లొమా తీసుకొంది. "నటనలో డిప్లొమా నటీనటుల్ని తయారుచేయలేకపోవచ్చు కాని, సినిమా నటనకు అవసరమయిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి కెమెరా ముందు ధైర్యంగా నిలబడగలిగే శక్తి నిస్తుంది" అంటుందీ నటి. "పెళ్ళిగాని పెళ్ళి" చిత్రంలో మొదటి అవకాశం లభించినా, ప్రేక్షకులముందుకు "ఈకాలం దంపతులు" ద్వారా వెళ్ళిందీ తార. జరుగుతున్న కథ, బంగారు మనిషి, మంచిని పెంచాలి. ప్రేమాయణం మొదలైన చిత్రాలలో నటిస్తున్న హేమాచౌదరికి అత్యంత అభిమాన నటి మీనాకుమారి. గాయనిగా, నటిగా, దర్శకురాలుగా, సంగీత దర్శకురాలిగా రచయిత్రిగా పేరుపొందిన పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ అంటే ఎనలేని గౌరవం హేమాచౌదరికి. మళయాళంలోనూ, కన్నడంలోనూ, తమిళంలోనూ కూడా చిత్రాలలో నటించింది హేమా చౌదరి. వచ్చే అగస్టులో తన తొలి నాట్య ప్రదర్శనగా 'అరంగేట్రం' ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నది. "నా భవిష్యత్తుకు ప్రోత్సాహాన్నందిస్తున్నవారు ప్రేక్షకులు, నిర్మాతలు, పత్రికా ప్రతినిధులు. వీ రందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు మీ పత్రిక ద్వారా అందజేసుకొంటున్నాను" అందీనటి ఇంటర్వ్యూ చివరలో.

—యస్వీనారాయణ

# బంగారుబాలుడు-బోర్గ్

ప్రతి పర్వతారోహకుని గమ్యం ఎవరెస్ట్ శిఖరారోహణమే! అలాగే ప్రతి టెన్నిస్ ఆటగాడు వింబుల్డన్‌లో విజయాన్నే తన గమ్యంగా భావిస్తాడు. ఆల్ ఇంగ్లాండ్ టెన్నిస్ పోటీయే వింబుల్డన్ పోటీ అనబడుతున్నది. అనధికార ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీయే వింబుల్డన్!

ఇప్పటివరకు 90 సార్లు యీ పోటీలు జరిగాయి మగ, ఆడ, జూనియర్ మగ, ఆడ, వెటరన్స్ యీ పోటీలలో పాల్గొన వచ్చును. గత కొన్ని సం॥నుంచి ప్రొఫెషనల్స్‌ను గూడా యీ పోటీలలో పాల్గొననిస్తున్నారు.

ఈ సంవత్సరం మగవాళ్ళ సింగిల్స్ పోటీలో స్వీడన్ దేశానికి చెందిన 20 సంవత్సరాల ఆటగాడు, బోన్ బోర్గ్ [Bjorn Borg] వింబుల్డన్ విజేత అయ్యాడు. గత 45 సం॥లలో యింత చిన్న వయస్కుడు ఎవరూ యీ పోటీలో గెలవలేదు. 1931లో మాత్రం 19 సం॥ అమెరికన్ సిడ్నిఉడ్ [ప్రత్యర్థి ఫైనల్స్‌లో అనారోగ్య కారణంగా పాల్గొనందువల్ల] యీ ఛాంపియన్ షిప్‌ను డీఫాల్ట్‌పై గెలుచుకొన్నాడు.

ఐస్‌హాకీ, టెన్నిస్ రెండూ ఉత్తర దక్షిణ ధృవాలు. ఐస్‌హాకీలోని థ్రిల్స్‌ను, తన తొమ్మిదవ ఏటనే ఊహించుకొనే సందర్భంలో, అతని తండ్రి బోర్గ్‌కి టెన్నిస్ రాకెట్ నొకదాన్ని బహూకరించాడు. అప్పటినుంచే ప్రారంభమైంది 'బంగారు బాలుడు'గా [అతని జుత్తు బంగారు రంగులో వుంటుంది] పిలవబడే బోర్గ్ విజయ పరంపర. తన 16వ ఏటనే డేవిస్ కప్ పోటీలో తన దేశం తరపున న్యూజిలాండ్‌తో ఆడి, ప్రసిద్ధ న్యూజిలాండ్ ఆటగాడు ఓని పరూన్‌ని ఓడించాడు. 1973లో **ATP** [ఎసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్లయిర్స్]లో 6వ వాడుగా గుర్తింప బడ్డాడు. డల్లాస్‌లో జరిగిన మాస్టర్స్ టోర్నమెంటులో విజయం, చెకస్లోవేకియాపై స్వీడన్ సాధించిన డేవిస్‌కప్ విజయంలో బోర్గ్ వహించిన ప్రముఖ పాత్ర, బోర్గ్ టెన్నిస్ విజయాలలో అతి ముఖ్యమైనవిగా పేర్కొన వచ్చును.

"ఆటలో ఎంత అట్టడుగున వున్నా, నేను ఆటను వదలుకోను, చివరి బంతిదాకా పోరాడుతాను" అంటాడు బోర్గ్. మళ్ళీ "ఒకే లక్ష్యం, ఆశయంవున్నవాడికి ఇతర విషయాలపై [ముఖ్యంగా girl friends] ఆసక్తి వుండదు - టెన్నిస్ ఆటగాడుగా విజయం సాధించాలంటే" అంటాడు యివే తన విజయాలకు కారణాలుగా.

—శ్రీధర్

# రైతన్నకు జేజేలు

అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ నిజంగా దక్షిణాదికే ధాన్యాగారం. మేలురకం వంగడాల వాడకం మొట్టమొదట ప్రారంభించిన రాష్ట్రం యిదే. రైతు సోదరులు జయజయధ్వానాలు పలికిన "జయ" కళ్ళల్లో బంగారం కురిపించిన "సోనా" లోగిళ్ళలో రత్నాల రాసులు పోసినట్టు ఐశ్వర్యం కుమ్మరించిన "రత్న" జగన్నాథ రథచక్రాలు వేగంతో ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరిస్తున్న "జగన్నాథ్" ఇవన్నీ యిక్కడి రైతు పాలిటి వరప్రసాదాలు.

1975 జూన్‌లో ముగిసే గత వ్యవసాయ సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 90 లక్షల టన్నుల వరకు వుంది.

కేంద్రం నిల్వలకు 5.2 లక్షల టన్నుల్ని గలిగాం.

ఇది మన కృషీవలుని కృషికి ఒక ఘన విజయం.

**అందుకే మన రైతన్నకు జేజేలు చెప్పుదాం.**

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

సం.2/83/76.

Edited and Published by V. Leelavathy Raghavaiah
40/1, Moosasait Street, Madras-600 017 and Printed
D. Hanumantha Rao, at Kranti Press,
Madras-600 001.


కృష్ణ సమర్పించు పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్
రామరాజ్యంలో రక్తపాతం
ఈస్ట్‌మన్ కలర్